నిజాలు నిర్భయంగా చెప్పే
# చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక


**మంచిమాట**

మంచిమాట దానం లాంటిది, ప్రతిఫలంగా పుణ్యాన్ని అందిస్తుంది. చెడ్డమాట అప్పులాంటిది, ప్రతిగా వడ్డీ చెల్లించాల్సి వస్తుంది.


**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చన్యూస్ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155



తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 03 శనివారం, జనవరి 03, 2026 , పేజీలు - 12 వెల : 2/-


## మూసీ పునరుజ్జీవంతో
# నగరానికి మహర్దశ

- గోదావరి జలాలతో నిరంతరంగా ప్రవాహం
- మూసీ పరివాహకరంలో నైట్ బజార్‌ల అభివృద్ధి
- నిర్వాసితులకు పక్కా ఇళ్లు కట్టించి ఇస్తాం
- మూసీ పొడువునా ఎలివెటెడ్ కారిడార్ల నిర్మాణం
- అంతర్జాతీయ కన్సల్టెంట్లతో ప్రణాళికలు
- డిపిఆర్ సిద్ధం కాగానే ఎమ్మెల్యేలకు వివరణ
- కొందు కావాలనే మూసీ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు
- అసెంబ్లీలో మూసీ అభివృద్ధిపై సిఎం రేవంత్ వివరణ



**హైదరాబాద్,జనవరి 02 :** మూసీ పునరుజ్జీవనంతో హైదారబాద్ ఖ్యాతిని మరింత పెంచడంతో పాటు, మెరుగైన నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. మూసీ పొడువునా గోదావరి నీటిని పారించి సుందరంగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఈ క్రమంలో నిర్వాసితులకు పునరావసం కూడా కల్పిస్తామని అన్నారు. నిజాం ఎంతో ముందుచూపుతో మూసీ పొడవునా మంచి కట్టడాలు కట్టి ఆదర్శంగా నిలిచారని అన్నారు. నిజాంలు నిర్మించిన ప్రాజెక్టులే హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయని అన్నారు. గతంలో జలవనరులను కాపాడుకొనే ప్రయత్నాలు జరగలేదని విమర్శించారు. మిగతా2లో...



## తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదల పరిష్కారం

**ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన కేంద్రం**

**ఇరు రాష్ట్రాల అధికారులకు కమిటీలో చోటు**

**న్యూఢిల్లీ,జనవరి 02 :** తెలుగు రాష్ట్రాల మధ్య దశాబ్ద కాలంగా కొనసాగుతున్న నదీజలాల వివాదాలకు ముగింపు పలికే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల జగడాలను పరిష్కరించేందుకు కేంద్ర జలశక్తి శాఖ ఒక ఉన్నత స్థాయి కమిటీని నోటిఫై చేస్తూ నిర్ణయం మిగతా2లో...

## నేడు కొండగట్టుకు డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

**- టిటిడి నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**



**అమరావతి,జనవరి 02 :** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం తెలంగాణ రాష్ట్రంలోని కొండ గట్టు ఆంజనేయ స్వామి క్షేత్రానికి కళ్యాణ్ వెళ్లనున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సహకారం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయ క్షేత్రానికి తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ నిధులు మంజూరు చేసింది. టీటీడీ నుంచి రూ.35.19 కోట్ల నిధులతో సత్రం, దీక్షా విరమణ మిగతా2లో...

## మాంజా.. పంజా...
# తస్మాత్ జాగ్రత్....

- చైనా మంజా వాడితే కఠిన చర్యలు
- సోదాలు చేపట్టిన సైబరాబాద్ పోలీసులు



**హైదరాబాద్,జనవరి 02 :** నైలాన్ 'చైనీస్' మాంజా, గాజు లేదా లోహంతో కోటింగ్ చేసిన పదునైన దారాల వినియోగం వల్ల రాష్ట్రంలోని ఇటీవల వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆకాశంలో ఎగిరే గాలిపటం ఆనంద హేతువైతే, అదే రోడ్డుపై పడే మాంజా దారం మృత్యవకు కారణం అవుతోంది. ఇది శోఛనీయం. మనుషులు, జంతువులు, పక్షుల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తోంది. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మియాపూర్ ? చందానగర్ ప్రధాన రహదారి, మాదాపూర్, హైటెక్ సిటీ, కూకట్‌పల్లి, గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లో ఇటీవలి కాలం లో ద్విచక్ర వాహనదారుల మెడలకు చైనీస్ మాంజా చిక్కి తీవ్ర గాయాలపాలైన ఘటనలు కలకలం రేపాయి. బాలానగర్ రహదారిపై ట్రాఫిక్ మధ్యలో ద్విచక్ర వాహనదారుడి మెడకు దారం తగలడం వలన మెడకు తీవ్ర గాయమయ్యింది. అపార్ట్ మెంట్లు, మేడలపె మిగతా2లో...

## గూడ్స్ వాహనాలపై 7.5 శాతం లైఫ్ టాక్స్

**ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ స్టేషన్స్ ఏర్పాటు**

**వాహనసారథిలో చేరిన తెలంగాణ రాష్ట్రం: మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**



**హైదరాబాద్,జనవరి 02 :** తెలంగాణ రాష్ట్రంలో మోటారు వాహనాల పన్ను విధానంలో మార్పులు చోటు చేసుకున్నాయి. శుక్రవారం రవాణా శాఖలో తెలంగాణ మోటారు వాహనాల పన్ను సవరణ చట్టంపై శాసన సభలో చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లా డారు. 4 వీలర్ తేలికపాటి గూడ్స్ వాహనాలకు త్రైమాసిక టాక్స్ ఉండేదని ప్రస్తావించారు. మిగతా2లో...




## జలవివాదాల పరిష్కారానికి చొరవ

**- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి**



## మూసీ ప్రణాళికలను స్పష్టం చేయాలి

**పేదలకు అన్యాయం జరగకుండా చూడాలి**

**అసెంబ్లీలో ఎఐఎం సభ్యుడు అక్బరుద్దీన్**

**హైదరాబాద్,02 :** మూసీ ప్రక్షాళనతో నిరుపేదల బతుకులు చితికిపోవద్దని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ అన్నారు. అసలు మూసీ ప్రక్షాళన ఎక్కడి నుంచి ఎక్కడి వరకు చేస్తారని ప్రశ్నించారు. వికారాబాద్ నుంచి గండిపేట వరకు ప్లాన్స్ ఏంటో చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మూసీ ప్రక్షాళనపై జరిగిన చర్చలో అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ.. మూసీ ప్రక్షాళన వికారాబాద్ నుంచి చేస్తారా? మిగతా2లో...

## మూసీ ప్రణాళికపై
# స్పష్టత ఏదీ..?

● వ్యయంపైనా గందరగోళ వ్యాఖ్యలు ● నిర్వాసితులకు అన్యాయం చేస్తే అడ్డుపడతాం ● బుల్‌దోజర్లను అడ్డుకుంటామన్న హరీష్ రావు



**హైదరాబాద్,జనవరి 02 :** మూసీ ప్రక్షాళనకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళనకు డబ్బులు ఎక్కడి నుంచి తెస్తున్నారని అడిగారు. ఒకసారి లక్ష కోట్లు అన్నారని.. మరోసారి లక్షన్నర కోట్లు అన్నారని తెలిపారు. మూసీ సుందరీకరణకు ఒరిజినల్ వ్యయమెంత అని నిలదీశారు.రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ప్రశ్నోత్తరాల సమయంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. మూసీ సుందరీకరణ కోసం ఇప్పటివరకు ఎన్ని ఇండ్లు కూల్చివేశారని ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్టులో భాగంగా నిర్వాసితులందరికీ ఇండ్లు ఇచ్చారా అని అడిగారు. ప్రాజెక్టు కోసం ఎంత ప్రైవేటు భూమిని సేకరిస్తున్నారని ప్రశ్నించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం రూ.14.50 లక్షల చొప్పున నిర్వాసితులకు పరిహారం ఇవ్వాల్సి ఉంటుందని గుర్తుచేశారు. అలాగే 200 గజాల ఇంటి స్థలం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. మరి నిర్వాసితులకు కేసీఆర్ కట్టిన డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసీలోకి నీళ్లు తీసుకొస్తామని మంత్రి చెప్పారని హరీశ్‌రావు తెలిపారు. రెండున్నర టీఎంసీల గోదావరి జలాలను ఎక్కడి నుంచి తీసుకొస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. మల్లన్న సాగర్ నుంచి తీసుకొస్తున్నారా? మిగతా2లో...



## కెసిఆర్ అసెంబ్లీకి
# రావాల్సిందే...

**రేవంత్ భాష తీరు దారుణం**

**కెసిఆర్‌ను ఉరి తీయాలంటారా?**

**అలా అయితే రేవంత్‌ను పదిసార్లు ఉరితీయాలి**

**హరీష్ రావు బబుల్ షూటర్ మాత్రమే**

**మీడియాతో చిట్‌చాట్‌లో కవిత సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్,02 :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాజకీయంగా మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాకపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. అలాగే పాలమూరు - రంగారెడ్డి మిగతా2లో...

నిజాలు నిర్భయంగా చెప్పే
చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక



# మూసీ పునరుజ్జీవంతో నగరానికి మహర్దశ

(మొదటి పేజీ తరువాయి)

మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో జరగిని చర్చలో సీఎం మాట్లాడారు. గతంలో జల వనరులను కలుషితం చేశారు. కబ్జాలతో ఫాంహౌస్‌లు నిర్మించారు. వాటి డ్రైనేజీలను జంట జలాశయాలకు కలిపారు. నిందితులపై ఉక్కుపాదం మోపాం. డ్రైనేజీలను కూలగొట్టాం. కాకతీయుల నుంచి నిజాం వరకు నదీ పరివాహకంలోనే ప్రాజెక్టులు చేపట్టారు. వరద ముంపు నుంచి నగరాన్ని రక్షించేందుకు 1922 నాటికి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ ప్రాజెక్టులు చేపట్టారు. ప్రపంచ దేశాలతో హైదరాబాద్ పోటీపడేలా నగరాన్ని నిజాంలు తీర్చిదిద్దారు. వారు చేసిన అభివృద్ధిని గత పాలకులు కనుమరుగు చేశారు. నదులను కలుషితం చేసి నివాసయోగ్యం కాని ప్రాంతాలుగా మార్చారు. నగరంలోని మురుగు కాల్వలను మూసీకి కలిపారు. ఇలా కలుషితం చేయడంతో నల్గొండ జిల్లాలోని మూసీ పరివాహక ప్రజలు జీవించలేని దుర్భర పరిస్థితి నెలకొంది. ఆ పరిస్థితి నుంచి కాపాడాలని వేలాది మంది విజ్ఞప్తి చేశారని సిఎం తెలిపారు. ఈ నేపథ్యంలో మూసీ సుందరీకరణపై అధ్యయనం చేశాం. ఏడాదంతా నదిలో నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు రూపొందించాం. కొందరు కడుపులో విషం తగ్గించుకుంటే మంచిదని విపక్ష పార్టీలోని పలువురు కీలక నేతలకు సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు. మూసీ కాలుష్యం కంటే కొందరు మనుషుల కడుపులో ఉన్న విషం అత్యంత ప్రమాదకరమన్నారు. తాను వివరాలు చెబుతుంటే ఎందుకు విషం కక్కుతున్నారంటూ విపక్ష సభ్యులను ఆయన సూటిగా నిలదీశారు. ప్రజలకు నిజాలు తెలియవద్దని చర్చ జరగకుండా చూడాలనుకుంటున్నారా? అని వారిని ప్రశ్నించారు. వివరాలు చెబుతుంటే నొప్పి ఎందుకు మీకు అంటూ విపక్ష సభ్యులపై ఆయన మండిపడ్డారు. మూసీకి అడ్డంగా పడుకుంటామంటున్న వారు..మొన్న వర్షాలు వచ్చినప్పుడు ఎక్కడికిపోయారంటూ వారిని సీఎం రేవంత్ రెడ్డి కడిగేశారు. కొంతమంది తనను రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటున్నారని.. రియల్ ఎస్టేట్ సైతం ఒక ఇండస్ట్రీనే అని ఆయన వివరించారు. హైటెక్ సిటీ నిర్మించాలనుకున్నప్పుడు కూడా ఇలాంటి విమర్శలే చేశారని పేర్కొన్నారు.

# తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదల పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుంది. కేంద్ర జలసంఘం చైర్మన్ నేతృత్వంలో పనిచేసే ఈ కమిటీలో ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖకు చెందిన అత్యున్నత స్థాయి అధికారులు సభ్యులుగా ఉండనున్నారు. గత 11 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను సహకార సమాఖ్య స్ఫూర్తితో పరిష్కరించడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యం.ఈ కమిటీ కూర్పును పరిశీలిస్తే, ఇందులో రెండు రాష్ట్రాల నుంచి కీలక ప్రతినిధులకు చోటు కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి జలవనరుల శాఖ సలహాదారు, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ప్రభుత్వ స్పెషల్ సెక్రటరీ మరియు ఇంజనీర్–ఇన్–చీఫ్ సభ్యులుగా వ్యవహరిస్తారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ తరపున జలవనరుల శాఖ స్పెషల్ సెక్రటరీ, శాఖ సలహాదారు, ఇంజనీర్–ఇన్–చీఫ్ (ఇరిగేషన్) మరియు చీఫ్ ఇంజనీర్లు ప్రాతినిధ్యం వహిస్తారు. వీరితో పాటు కృష్ణా నది యాజమాన్య బోర్డు, గోదావరి నది యాజమాన్య బోర్డు చైర్మన్లు, నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ మరియు అచిఅ చీఫ్ ఇంజనీర్లు కూడా ఈ కమిటీలో భాగస్వామ్యులై సాంకేతిక అంశాలను పర్యవేక్షిస్తారు. ఈ కమిటీ ఏర్పాటుకు బీజం జూలై 2025లో ఢిల్లీలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో పడింది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో జరిగిన ఆ సమావేశంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొని తమ అభ్యంతరాలను, వివాదాలను ప్రస్తావించారు. ఆ చర్చల ఫలితంగానే, సమస్యలను సాంకేతికంగా పరిశీలించి పరిష్కార మార్గాలను సూచించేందుకు ఉమ్మడి కమిటీ అవసరమని భావించారు. ఇందుకోసం ఇరు రాష్ట్రాలు తమ ప్రతినిధులను నామినేట్ చేయాలని కోరగా, డిసెంబర్ 2025లో తెలంగాణ ప్రభుత్వం తన నామినేషన్లను పూర్తి చేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వం తాజాగా ఈ కమిటీని అధికారికంగా నోటిఫై చేసింది. కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి గతంలో ఏర్పాటు చేసిన కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్–2 గడువును కూడా కేంద్రం 2026 జూలై వరకు పొడిగించి, వివాదాల పరిష్కారానికి నిరంతర సహకారాన్ని అందిస్తోంది. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్ 84 ప్రకారం ఏర్పడిన అపెక్స్ కౌన్సిల్ నిర్ణయాల మేరకు, ఇప్పుడు ఏర్పాటైన ఈ నూతన కమిటీ క్షేత్రస్థాయిలో ఉన్న జలవివాదాలను లోతుగా అధ్యయనం చేయనుంది. ఈ కమిటీ రాకతో గోదావరి, కృష్ణా నదీ జలాల వినియోగంపై నెలకొన్న సందిగ్ధత తొలగిపోయి, రెండు రాష్ట్రాల రైతులకు మేలు జరుగుతుందని భావిస్తున్నారు. కృష్ణా, గోదావరి నదుల నీటి పంపకాలపై తెలుగు రాష్ట్రాల మధ్య సుదీర్ఘకాలంగా వివాదం కొనసాగుతున్నది. ఈ వివాదం పరిష్కారం కోసం మరో ప్రయత్నంగా కేంద్ర జలసంఘం ఒక కమిటీని నియమించింది. కేంద్ర జలసంఘం చైర్మన్ నేతృత్వంలోని ఈ కమిటీని వేసింది.ఈ కమిటీని నోట్గి÷ చేస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ ఇవాళ ఉత్తర్వులు జారీచేసింది.

# కెసిఆర్ అసెంబ్లీకి రావాల్సిందే...

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్ట్‌ను పక్కన పెట్టిన కేసీఆర్‌ను ఉరి తీయాంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కవిత తీవ్రంగా స్పందించారు. కేసీఆర్ మీద సీఎం భాష సరికాదన్నారు. కేసీఆర్‌ను ఒకసారి ఉరితీయాలంటే రేవంత్ రెడ్డిని పదిసార్లు ఉరి తీయాలంటూ మండిపడ్డారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో కవిత మాట్లాడుతూ.. ఈ సమావేశాలకు కేసీఆర్ వచ్చి సమాధానాలు చెప్పకపోతే బీఆర్ఎస్ పని ఖతం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ తప్పు చేయకపోతే సభకు రావాల్సిందే అని పట్టుబట్టారు. సభకు రాకుండా పిల్ల కాకుల మీద సభా సమయాన్ని వదలొద్దంటూ హితవుపలికారు. ఈ విషయంలో ఒక కూతురుగా తన రక్తం ఉడుకుతోంద న్నారు. ఉద్యమకారుడిని ఉరితీయాలని అంటే రక్తం మరుగుతోందని చెప్పారు. శాసన మండలి వద్ద మీడియాతో ఆమె చిట్‌చాట్ నిర్వహించారు. నా రాజీనామా ఆమోదం కోరేందుకు మండలికి వచ్చాను. కేసీఆర్‌పై రేవంత్ వ్యాఖ్యలు సరికాదు. కృష్ణా జలాలపై అసెంబ్లీలో కేసీఆర్ మాట్లాడి నోరు మూయించాలి. బీఆర్ఎస్ మనుగడ కొనసాగాలంటే ఆయన అసెంబ్లీకి రావాలి. నదీ జలాల అంశాన్ని పిల్లకాకుల మీద వదిలేయవద్దు. బీఆర్ఎస్‌లో బబుల్ షూటర్లకే డిప్యూటీ ఎ÷–లోర్ లీడర్ పదవులు ఇచ్చారని కవిత వ్యాఖ్యానించారు. సొంత జిల్లా మహబూబ్ నగర్‌కు రేవంత్ తెచ్చిన ప్రాజెక్టులు ఎన్ని అని ప్రశ్నించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావును ఉద్దేశించి కవిత మరోసారి తీవ్రమైన ఆరోపణలు చేశారు. హరీష్ రావు ఒక బచ్చా అని అన్నారు.ఆయనకు ప్యాకేజీలు తీసుకోవడం తప్ప ఏం తెలుసు అంటూ హరీష్‌ను టాగంట్ చేస్తూ కవిత చేసిన వ్యాఖ్యలు చర్చ నీయాంశంగా మారింది. కేసీఆర్ సభకు రాకపోతే హరీష్ రావే అన్నీ చూసుకోవడం సరికాదని.. కేసీఆర్ సభకు వచ్చి సమాధానం చెప్పాలని కవిత వ్యాఖ్యలు చేశారు.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

## డీజీపీ శివధర్ రెడ్డి ముందు ముఖ్య నేత బర్సే దేవా.. లొంగుబాటు



**హైదరాబాద్,జనవరి 02 :** మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవల కాలంలో అనేక మంది మావోయిస్టు నేతల పోలీసుల ఎదుట లొంగిపోయిన విషయం తెలిసిందే. పలువురు కీలక నేతలు ఎన్‌కౌంటర్‌లో మరణించడం, పార్టీ బలహీనపడటం, ఆరోగ్య సమస్యలు ఇతరత్రా కారణాలతో గత సంవత్సరం వందల్లో మావోయిస్టులు పోలీసుల ఎదుట సరెండర్ అయ్యారు. ఇది మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బే అని చెప్పుకోవచ్చు. తాజాగా మరోసారి మావోయిస్టు పార్టీకి గట్టి షాక్ తగిలింది. మరో కీలక నేత పోలీసుల ముందు లొంగిపోయారు. మావోయిస్టు ముఖ్య నేత బర్సే దేవా.. డీజీపీ శివధర్ రెడ్డి ముందు లొంగిపోయారు. దేవా మావోయిస్టు పార్టీ గెరిల్లా లిబరేషన్ ఆర్మీ చీఫ్‌గా పనిచేస్తున్నారు. మావో అధినేత హిడ్మా ఎన్‌కౌంటర్ తర్వాత మావోయిస్టు పార్టీ సాయిధ బలగాల వ్యవహారాలను బర్సే దేవా చూస్తున్నారు. హిడ్మా, బర్సే దేవా ఒకే గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. మావోయిస్టు పార్టీకి ఆయుధాల సరఫరాలో దేవా అత్యంత కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు డీజీపీ ముందు దేవా లొంగిపోగా. అతడి నుంచి మౌంటెన్ ఎల్ఎంజీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దేవాతో పాటు మిల్టీ ఆపరేషన్ సభ్యులు కూడా సరెండర్ అయ్యారు. శనివారం బర్సే దేవాను మీడియా ముందుకు తీసుకువచ్చే అవకాశం ఉంది. దేవా లొంగిపోవడం, తదితర వివరాలను డీజీపీ మీడియా సమావశంలో చెప్పనున్నట్లు తెలుస్తోంది.

# మూసీ ప్రణాళికలను స్పష్టం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

మధ్యలో నుంచి చేస్తారా అని ప్రశ్నించారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ క్యాచ్‌మెంట్ ఏరియా ఎంత ఉందని అడిగారు. ప్రపంచంలో కాలుష్యంలో మూసీ 8వ స్థానంలో ఉందని తెలిపారు.మూసీ ? ఈసా నదులు కావు.. అవి ఇప్పుడు సీవరేజ్ ఎలాంట్లు అని అక్బరుద్దీన్ విమర్శించారు. నగరం లోని మురుగు అంతా మూసీ నదిలోకే వెళ్తోందని తెలిపారు. గండిపేట జలాశయంలో కూడా మురు గు నీరు కలుస్తుందని అన్నారు. దశాబ్దాల కింద నిర్మించిన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లో పూడిక తీసి, వాటి సామర్థ్యం పెంచాలని కోరారు. నీటి నిల్వ సామర్థ్యం పెంచితే గోదావరి జలాలను తరలించవచ్చని తెలిపారు. చార్మినార్ వద్ద మూడేళ్ల కిందట మొదలుపెట్టిన పెడస్ట్రేరియన్ ప్రాజెక్టు ఏమైందని ప్రశ్నించారు.

# యూరియల కొరతపై ప్లకార్డులతో బిఆర్ఎస్ ప్రదర్శన

## ప్లకార్డుల ప్రదర్శనను అడ్డుకున్న పోలీసులు

**హైదరాబాద్, 02 :** రాష్ట్రంలో యూరియా సంక్షోభంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళన చేపట్టారు. యూరి యా కొరతకు నిరసనగా ప్లకార్డులు పట్టుకుని శాసనసభలో నిరసన తెలిపారు. షాపుల్లో దొరకని యూరియా యాప్‌ల్లో దొరుకుతుందా?, కాంగ్రెస్ వచ్చింది.. యూరియా కొరత వచ్చిం దని ప్లకార్డులు ప్రదర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేక ంగా నినాదాలు చేశారు.ప్లకార్డులతో శాసన సభకు వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకున్నారు. ప్లకార్డులతో లోనికి వెళ్లవద్దని సూచించారు. పోలీసులతో వాగ్వాదం జరిగిం ది. నేను మాట్లాడిన తర్వాతనే మీకు సరెండర్ లీవ్‌ల డబ్బులు వచ్చాయి.. ఇప్పుడు యూరియా మీద కూడా రైతుల పక్షాన మాట్లాడితేనే యూరియా వస్తుందని ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. యూరియా కొరతపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశారు.పోలీసులతో వాగ్వాదం జరిగింది.

# టూవీలర్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

## - ప్రమాదంలో దంపతుల దుర్మరణం

**హైదరాబాద్,జనవరి 02 :** ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో బైక్‌పై వెళ్తున్న భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని వాహేద్ నగర్‌లో చోటు చేసుకుంది. సూర్యాపేట జిల్లాకు చెందిన తిరుపతిరావు, వెంకటమ్మ దంపతులు ఇటీవల దిల్‌సుఖ్‌నగర్ కొత్తపేటలో నివసిస్తున్న తమ కుమార్తె వద్దకు వచ్చారు. గురువారం సాయంత్రం ట్యాంక్ బండ్ చూసేందుకు వారు బైక్‌పై బయలుదేరారు. మూసారాంబాగ్ హైటెక్స్ మోటర్స్ సమీపంలో.. వెనుక నుంచి వేగంగా వచ్చిన దిల్‌సుఖ్‌నగర్ డిపోకు చెందిన ఆర్టీసీ ఆర్డినెరీ బస్సు.. వీరు ప్రయాణిస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. దంపతులు రోడ్డుపై పడిపోయారు. వారిపై నుంచి బస్సు వెనుక టైర్ వెళ్లడంతో తిరుపతిరావు, వెంకటమ్మ దంపతులు అక్కడికక్కడే మరణించారు.స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి నిలిచిపోయిన ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. అనంతరం మృతదేహాలను స్వాధీనం చేసుకుని.. పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# నేడు కొండగట్టుకు డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

(మొదటి పేజీ తరువాయి)

మండపం నిర్మాణాలు చేయనున్నారు. ఈ క్రమంలోపవన్ కల్యాణ్ కొండగట్టుకు వెళ్లి.. ఈ నిర్మాణాల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. శనివారం ఉదయం 10గం.30ని. నుంచి 11 గం.30ని. మధ్య డిప్యూటీ సీఎం పవన్ కొండగట్టు క్షేత్రంలో పర్యటించనున్నారు. గతంలో ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న పవన్.. ముక్కులు చెల్లించుకున్నారు. ఆ సమయంలో అక్కడ నిర్మాణాలకు సంబంధించిన అంశాలను అర్చకులు పవన్‌కు వివరించారు. కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలపై సీఎం చంద్రబాబుతో పవన్ సమావేశమయ్యారు. టీటీడీ సహకారంతో కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలు చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీఎం చంద్రబాబును కోరారు. చంద్రబాబు ఆదేశాలతో టీటీడీ చైర్మన్ తో పవన్ చర్చించారు. అనంతరం రూ.35.19 కోట్లు మంజూరుకు టీటీడీ బోర్డు అంగీకారం తెలిపింది. నిధులతో కొండగట్టు ఆలయంలో దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణాలు చేపట్టనున్నారు. ఒకేసారి 2 వేల మంది భక్తులు దీక్షలు విరమించేలా మండపాన్ని నిర్మించనున్నారు. శనివారం పవన్ తో కలిసి టీటీడీ ఛైర్మన్ బి ఆర్ నాయుడు, ఎమ్మెల్సీ హరిప్రసాద్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , టీటీడీ బోర్డు మెంబర్లు బి.ఆనందసాయి, ఇతర నేతలు పాల్గొనున్నారు. ఆలయం అభివృద్ధి పనుల శంకుస్థాపన అనంతరం జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు, శ్రేణులతో పవన్ కళ్యాణ్ సమావేశం కానున్నారు. ఆ తర్వాత ఇటీవలి తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో జనసేన మద్దతుతో గెలిచిన వారితో భేటీ అవనున్నారు. ఈ భేటీలు, సమావేశాలు కొడిమ్యాల సమీపంలోని బృందావనం రిసార్టులో జరగనున్నాయి.

# జలవివాదాల పరిష్కారానికి చొరవ

**హైదరాబాద్,జనవరి 02 :** జల వివాదాల పరిష్కారానికి కేందప్రభుత్వం సంపూర్ణ సహకారం అందజేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య జలవి వాదాల పరిష్కారానికి ఓ కమిటీని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఆ కమిటీని కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వశాఖ నోటిఫై చేసిందని తెలిపారు. కేంద్ర జల వనరుల సంఘం చైర్మన్ నేతృత్వ ంలో ఈ కమిటీ పని చేస్తోందని స్పష్టం చేశారు. ఈ కమిటీలో సభ్యులుగా తెలుగురాష్ట్రాల ఇరిగేషన్ అధికారులు ఉన్నారని వివరించారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు కిషన్‌రెడ్డి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నదీజలాల వినియోగంలో నెలకొన్న వివాదాల పరిష్కారానికి సంబంధించిన కమిటీని ఇవాళ కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ నోట్గి÷ చేసిందని అన్నారు. కేంద్రం.. సహకార సమాఖ్య విధానంతో.. గత 11 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొ న్న జలవివాదాల పరిష్కారానికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తోందని చెప్పుకొచ్చారు. ఇందుకోసం ప్రత్యేకమైన వేదికలను ఏర్పాటుచేసి సమన్వయంతో సమస్యల పరిష్కారానికి బాటలు వేస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.ఈ కమిటీకి కేంద్ర జల వనరుల సంఘం చైర్మన్ నేతృత్వం వహించనున్నారు.

# మూసీ ప్రణాళికపై స్పష్టత ఏదీ..?

(మొదటి పేజీ తరువాయి)

లేదా గాలిలో నుంచా అని మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనకు ఎంత ఖర్చు పెట్టాలని ప్రభుత్వం అనుకుంటుందో సమాధానం చెప్పాలన్నారు. మూసీలోకి మురుగునీరు రాకుండా బీఆర్ఎస్ ప్రభుత్వంలో 30కి పైగా ఎస్టీపీలు నిర్మించామని, వికారాబాద్‌లో కూడా ఎస్టీపీలు నిర్మించామని తెలిపారు. కానీ అవి ఇప్పుడు పనిచేయడం లేదన్నారు. ఇటీవల వచ్చిన మూసీ వరదలపైనా హరీశ్‌రావు అనుమానం వ్యక్తం చేశారు. అసలు జంట జలాశయాల్లోకి ఎంత వరద నీరు వస్తుందో తెలుసా అని ప్రశ్నించారు. ఒకేసారి ఉద్దేశపూర్వకంగా జలాశయాల గేట్లు ఎత్తారా అని నిలదీశారు. మూసీ పరివాహక ప్రాంతంలోని ఇండ్లను ముంచడానికే గేట్లు తెరిచారా అని అడిగారు. మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లు కూల్చివేస్తే బీఆర్ఎస్ ఊరుకోదని హెచ్చరించారు. అవసరమైతే బుల్డోజర్ల కింద పడుకుని కూల్చివేతలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు.

# గూడ్స్ వాహనాలపై 7.5 శాతం లైఫ్ టాక్స్

(మొదటి పేజీ తరువాయి)

రవాణా శాఖ నిపుణులతో చర్చించి గూడ్స్‌కి సంబంధించిన వాహనాలపై లైఫ్ టాక్స్ విధిస్తూ 7.5 శాతానికి అమలు చేశామని వివరించారు. ఇది కొత్తగా రిజిస్టకనేషన్ అయ్యే వాహనాలకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టంచేశారు.త్వరలో ఢిల్లీ మాదిరిగా ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ స్టేషన్స్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. డ్రైవింగ్ స్కూల్స్‌పై కూడా ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో వాహన సారథిలో తెలంగాణ చేరలేదని చెప్పుకొచ్చారు. దేశంలో 29 రాష్ట్రాలు వాహన సారథిలో చేరితే తెలంగాణ మాత్రం చేరలేదని.. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని వాహన సారథిలో చేర్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో రోడ్ సేఫ్టీపై సెస్ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ,కర్ణాటక , మహారాష్ట్ర ,గుజరాత్ రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్. ద్విచక్ర వాహనాలకు రూ.2 వేలు, లైట్ మోటార్ వాహనాలకు రూ.5 వేలు , హెవీ వాహనాలకు రూ.10 వేలు రోడ్ సేఫ్టీ సెస్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. కొత్తగా రిజిస్టర్ అయ్యే వాహనాలకు మాత్రమే రోడ్ సేఫ్టీ సెస్ విధించినట్లు వివరించారు. ఆటోలు ,ట్రాక్టర్లకు ఇది వర్తించదని స్పష్టం చేశారు. మరణాలు ఎక్కువగా రోడ్డు ప్రమాదాలతోనే జరుగు తున్నాయని తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఇటీవల ఒక ప్రకటన చేశారని ప్రస్తావించారు. జనవరి 1వ తేదీ నుంచి జనవరి 31వ తేదీ వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తాము రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తామని.. విద్యార్థులు వారి తల్లిదండ్రుల్లో అవగాహన తీసుకురావాలని సూచించారు. ఇందుకోసం విద్యాశాఖ, సంక్షేమ శాఖ, పలు పాఠశాలలు పాల్గొనేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. రోడ్డు భద్రతాపై విద్యార్థులకు, ప్రతి పౌరుడుకి అవగాహన కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. యూనిసెఫ్ సహకారంతో పలు పాఠశాలల్లో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. తెలంగాణను రోడ్డు ప్రమాదాల రహితంగా మార్చడానికి జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్. వెల్లడించారు

# మాంజా.. పంజా... తస్మాత్ జాగ్రత్....

(మొదటి పేజీ తరువాయి)

నుంచి గాలిపటాలు ఎగురవేయడం కారణంగా మాంజా చెట్ల కొమ్మలకు, విద్యుత్ తీగలకు చిక్కి రోడ్డుపై వేలాడటం కారణం గా ప్రమాదాలకు దారి తీస్తోంది. చైనీస్ మాంజా నైలాన్, సింథటిక్ బైర్‌తో తయారవడంతో పాటు గాజుపొడి, లోహచూర్ణం పూత ఉండటంతో అత్యంత పదునుగా, ప్రమాదకరంగా మారుతోంది. ఈ మాంజా ఒక్కసారిగా వేగంగా మెడకు చుట్టుకుంటే తీవ్ర రక్తస్రావం జరిగి ప్రాణాపాయం ఏర్పడే ప్రమాదం ఉంది. మానవులకే కాదు, పక్షులు, ఇతర మూగజీవలకూ ఈ మాంజా వల్ల తీవ్రంగా నష్టపోతున్నాయి. పిచ్చుకలు, కాకులు, గద్దలు, రెక్కలకు దారాలు చిక్కి ఎగరలేక మృతి చెందుతున్న ఘటనలు నమోదవుతున్నాయి. వీధి కుక్కలు, పశువుల కాళ్లకు దారాలు చుట్టుకుని గాయాలవుతున్నాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో ప్రజల భద్రత దృష్ట్యా మాంజా అమ్మినా, వినియోగించినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సైరాబాద్ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. సైబరాబాద్ లో ఈ సంవత్సరం చైనీస్ మాంజా విక్రయదారులపై 53 కేసులు నమోదయ్యాయి. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు తనిఖీలు చేపట్టారు. చైనీస్ మంజా అమ్మకాలపై నిషేదం ఉందని, అమ్మితే కఠినచర్యలు తప్పవవని సైబరాబాద్ పోలీసుల సూచనలు చేశారు. చైనీస్ మాంజా, నైలాన్, గాజు లేదా మెటల్ కోటింగ్ ఉన్న చైనీస్ మాంజాను అమ్మవద్దు, కొనవద్దన్నరు. చైనీస్ మాంజా విక్రయం, నిల్వ, రవాణా చట్టవిరుద్ధమని హెచ్చరించారు. ఇంటి పైకప్పులు, టెర్రస్ ల పై గాలిపటాలు ఎగరవేసేటప్పుడు అదనపు జాగ్రత్తలు తప్పనిసరి. గోడ అంచులు లేని మిదె పై నుంచి కింద పడే ప్రమాదాలు పొంచి ఉన్నాయి. పిల్లలు గాలిపటాలు ఎగరవేసే సమయంలో ప్రమాదాలు జరగకుండా తల్లిదండ్రులు లేదా పెద్దలు తప్పనిసరిగా పర్యవేక్షించాలి. రోడ్లు, ప్రధాన రహదారులు, ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో గాలిపటాలు ఎగరవేయ కూడదు.విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్లు, సెల్ టవర్ల సమీపంలో గాలిపటాలు ఎగరవేయడం ప్రమాదకరం.

నిజాలు నిర్భయంగా చెప్పే
చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక
శనివారం, జనవరి 03, 2026



## ఈత చెట్టు పై నుండి పడి గీత కార్మికునికి గాయాలు..



చర్చ, కమాన్ పూర్: కమాన్ పూర్ మండలం పేరపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు తోడేటి రామయ్య గీత వ ృత్తిలో భాగంగా గురువారం సాయంత్రం ఈత చెట్టు గీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు జారి పడ్డాడు. గమనించిన తోటి గీత కార్మికులు హుటాహుటిన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదంలో గాయపడ్డ గీత కార్మికునికి ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా అందించి కుటుంబాన్ని ఆదుకోవాలని పేరపల్లి గీత కార్మికులు కోరారు.ం

## గురుకులాల్లో ఉమ్మడి ప్రవేశ పరీక్షలకు దరఖాస్తుల ఆహ్వానం



చర్చ,పెద్దపల్లి ప్రతినిధి:గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఈనెల 21 తేది గడువు లోగా దరఖాస్తు చేసుకోవాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనారిటీ, జనరల్ గురుకుల బాలికల బాలుర పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి 6 నుంచి 9వ తరగతులలో ఖాళీ సీట్లలో ప్రవేశం కొరకు (ఇంగ్లీష్ మీడియం) దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు.ఆసక్తి గలవారు జనవరి 21 లోపు కులం, ఆదాయం, ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికెట్ ఫోటోతో దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 22న ఉంటుందని, వివరాలకు %https://tgcet.cgg.gov.in% సంప్రదించాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




చర్చ, భద్రాద్రి కొత్తగూడెం : శుక్రవారం నాడు ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా శుక్రవారం సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తహసీల్దార్, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషనల క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ




చర్చ: పెద్దపల్లి:తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్క్యాలెండర్ మరియు డైరీ లను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, చేతుల మీదుగా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి.వేణు , అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జే.అరుణశ్రీ సమక్షంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డి. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బండి ప్రకాశ్, అసోసియేట్ ప్రెసిడెంట్ పి.సంపత్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ దత్తు ప్రసాద్,రమేష్ ట్రెజరర్ ఆర్.పద్మావతి, తహసీల్దార్లు మరియు %+=ూా% జిల్లా అధ్యక్షులు డా. రాపెల్లి రాముడు, ప్రధాన కార్యదర్శి సి. హెచ్. అనిల్ కుమార్, మహిళా అధ్యక్షురాలు బి.లక్ష్మి, కోశాధికారి నుగూరి విజయ్ ఇతర కార్యవర్గ సభ్యులు మరియు పెద్దసంఖ్యలో రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై అవగాహన మరియు ఉచిత వైద్య శిబిరం






చర్చ , రుద్రంపూర్ చుంచుపల్లి మండలం :టీబీ ముక్త్ భారత్ క్యాంపెయిన్ లో భాగంగా ఈ రోజు జూలూరుపాడు టీబీ యూనిట్ పెనగడప పిహెచ్సి ధన్బాద్ 2, ఎర్రగడ్డ ప్రాంతాలలో డాక్టర్ నేహా అమ్రిన్ గారి అధ్యక్షతన టిబి స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో క్షయ వ్యాధి లక్షణాలు, రెండు వారాల నుంచి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం బరువు తగ్గడం, రాత్రిళ్లు చెమటలు పట్టడం, దగ్గినప్పుడు తెమడ లో రక్తం పడటం వంటివి ఉన్నట్లయితే దగ్గరలోని హాస్పటల్ కు వెళ్లి తెమడ పరీక్ష, ఎక్స్ రే పరీక్ష ద్వారా టీబీ నిర్ధారణ అయితే ఆరు నెలలు క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చునని మరియు క్షయ వ్యాధి గ్రస్తుడు మందులు వాడుతున్న అంత కాలం నెల నెల 1000 పోషణ భత్యం నిమిత్తం నిక్షయ పోషణ యోజన పథకం ద్వారా ఇవ్వడం జరుగుతుంది. క్షయ వ్యాధి అనుమానితుల వద్దనుండి తెమడ శాంపిల్స్ సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ డా మహేందర్ , డా సొల్లు ఝాన్సీరాం , హెచ్ వి చిట్టెమ్మ , ఎన్ టి ఇ పి కి స్టాఫ్ డిపిసి మరియు - రఫెల్ ఎస్టిఎస్, ఎఎన్ఎం లు జ్యోతి రాణి , ఆదిలక్ష్మి , ఆషా , టిబి ఎలెక్ట్ ఇండియా ఎక్స్ రే నిపుణులు , రుద్రంపూర్ సర్పంచ్ బానోత్ కేస్లీ , పంచాయతీ సెక్రెటరీ నరేందర్ పాల్గొన్నారు.

## ఈర్ల కృషవేణికి మార్పు స్వచ్ఛంధ సంస్థ చేయూత



చర్చ:వైరా :మార్పు స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ బజార్ కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మహిళా ఈర్ల క ృష?వేణికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కూలీ పనులు చేసుకుని జీవనం సాగిస్తున్న ఈర్ల క ృష?వేణి భర్త ఈర్ల రమేష్ కిడ్నీ వ్యాదితో బాధపడుతూ ఇటీవల కాలంలో మరణించారు. భర్త అకాల మరణంతో కుటుంబ పోషణకు, ఇద్దరు ఆడపిల్లలను చదివించడానికి ఈర్ల క ృష?వేణి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని సిపిఐ(ఎం) వైరా శాఖ సభ్యులు ద్వారా తెలుసుకున్న మార్పు స్వఛరేధ సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత శు క్రవారం స్వయంగా క ృష?వేణి ఇంటికి వెళ్ళి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందరరేగా మార్పు స్వఛరేద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగిన నేటి సామాజిక పరిస్థితులలో ఒక మహిళ ఒంటరిగా కుటుంబ బాధ్యతలు మోయడం, ఇద్దరి ఆడ పిల్లలను చదివించడం చాలా కష్టమైన విషయం అన్నారు. చిన్న సహాయం కూడా ఆపదలో ఉన్నవారికి చాలా ఉపయోగ పడుతుందని, మానవత్వంతో దాతలు ముందుకు వచ్చి ఈర్ల క ృష?వేణి కుటుంబానికి సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వఛరేద సంస్థ వ్యవస్థాపకులు గుడిమెట్ల మోహనరావు, సిపిఐ(ఎం) వైరా శాఖ కార్యదర్శి ఓర్సు సీతారాములు, శాఖా సభ్యులు వల్లెపు ఏడుకొండలు, దేవళ్ళ క్రిష?, బత్తుల ప్రమీల, దేవళ్ళ మంగ, బండారి మేఘన తదితరులు పాల్గొన్నారు

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

**- చిన్న పిల్లలతో ఎవరైనా వెట్టిచాకిరి చేయిస్తే క్రిమినల్ కేసులు నమోదు.**

**- బాల కార్మికులు కనిపిస్తే 1098,డయల్ 100కు సమాచారం అందించండి.**

**- జిల్లా ఎస్పి రోహిత్ రాజు**







చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :జనవరి 1 నుండి 31వ తారీఖు వరకు వరకు నిర్వహించే ఆపరేషన్ స్మైల్- లో భాగంగా పోలీస్ అధికారులు, చైల్డ్ వెలేరే కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,హెల్త్ డిపార్ట్మెంట్ మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సమావేశమయ్యారు. ఎస్పీ కార్యాలయంలోని కానారేన్స్ హాల్ నందు ఈ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని ఐదు సబ్ డివిజన్లయిన కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం, ఇల్లందు, మణుగూరు లో 05 ప్రత్యేక బ ృందాలను ఏర్పాటు చేసి సమన్వయంతో విధులు నిర్వర్తించి, జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం కోసం క ృషి జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. ఆపరేషన్ -స్మైల్ %శ××% కి సంబందించిన వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశ నిర్వహణతో పాటు, వివిధ విభాగాల అధికారులతో కలిసి ఆపరేషన్ స్మైల్- పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందరరేగా ఎస్పీ మాట్లాడుతూ..అన్ని శాఖల సమన్వయంతో పనిచేసి ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,18సంవత్సరాల లోపు తప్పిపోయిన,కిరాణం షాపులు, మెకానిక్ షాపులలో, హెటళ్లలో, ఫ్యాక్టరీ లలో పనిచేస్తున్న బాల కార్మికులను మరియు వదిలివేయబడిన పిల్లలను, రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి, వారికి అప్పగించడం లేదా చైల్డ్ కేర్ హెూమ్ కు పంపించడం జరుగుతుందన్నారు. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన మరియు వెట్టి చాకిరీ చేయించిన వారిపై నూతన చట్టాలను అనుసరించి క్రిమినల్ కేసులు నమోదు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పి హెచ్చరించారు. బాలల హక్కుల సంరక్షణ ద్వారానే సంపూర మానవ అభివ ృద్ధి సాధ్యమవుతుందని, ఆ దిశగా అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళిక రుపొందించుకోని, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికుల కనిపిస్తే 1098, డయల్ 100కు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చిన్నపిల్లలు వెట్టిచాకిరికి గురికాకుండా వారి ముఖాల్లో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని భాద్యతగా నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,డీసిఆర్బి సీఐ శ్రీనివాస్,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము, స్వరలత లెనినా, సభ్యులు అంబేద్కర్,సాదిక్ పాషా,అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్స్ షరూద్దీన్, డీసీపీవో హరి కుమారి, చైల్డ్ లైన్ కో-ఆర్డినేటర్ సందీప్, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ఎగ్జామ్స్ మాధవ రావు, కో-ఆర్డినేటర్ రాజేష్, కమిటీ మెంబెర్స్ షీ టీం ఎస్సై రమాదేవి, ఎస్సైలు విజయ, రాజేష్, సమి మ్రెడ్డి, రాఘవయ్య, లక్ష్మణ్, జిల్లా పరిధిలో ఏర్పాటు చేయబడిన ఆపరేషన్ స్మైల్- ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం.. ప్రమాదాలను నివారిద్దాం..

- హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి..
- వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్








చర్చ : వైరా :సమాజంలో ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎ. వరప్రసాద్ పేర్కొన్నారు.37వ జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలు రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా వైరా రవాణా శాఖ కార్యాలయంలో వచ్చిన వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందరరేగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ. రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా సీట్ బెల్టు ధరించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనం నడపాలన్నారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. అనంతరం దివ్వ చక్ర వాహనాలపై. కార్లలో వివిధ వాహనాలలో వెళ్తున్న డ్రైవర్లకు అధికారులు క్షేమంగా వెళ్లాలని సూచించారు. ప్రయాణాలు చేసేటప్పుడు కుటుంబ సభ్యులను. బాధ్యతలనుగుర్తుం చుకోవాలని జాగ్రత్తగా నడపాలన్నారు. మానవ తప్పిదాలు వల్లే అధిక ప్రమాదాలుజరుగుతున్నాయని యువత రోడ్డు భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా వాహనదారులకు సీటు బెల్టు పై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేసి, లైసెన్స్ హెూల్డర్స్ కు జాతీయ రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.ఈకార్యక్రమంలో అధికారులు వైరా,వెహికల్ ఇన్స్పెక్టర్ (ఎనోర్స్మెంట్ ఖమ్మం,), ఎల్. రాజశేఖర్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, కె స్పార్టకస్,(ట్రైని )కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, హెూంగార్డు ఆలీ, సీనియర్ అసిస్టెంట్ ఉషారాణి,వీరేందర్, వైరా యూనిట్ కార్యాలయ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## టీజీ టెట్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 అమలు : ఎస్పీ రోహిత్ రాజు




చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :జనవరి 3 నుండి జనవరి 20 వరకు జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాలలో నిర్వహించే టీజీ టెట్ పరీక్షల సందరరేగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 7:30 గంటల నుండి సాయంత్రం 6:00 వరకు సెక్షన్ 163 %దీచీూా% యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శు క్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు.అదేవిధంగా ఎలాంటి సభలు,సమావేశాలు,ర్యాలీలకు,మైకులు, డిజేలతో ఊరేగింపులు,ధర్నాలు లు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్షా సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు,స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్షా సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు,రాజకీయ పార్టీలు,వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తుతో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు ప్రత్యే నిఘాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ప్రతి రైతుకు యూరియా అందేలా పటిష్ట చర్యలు... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- రైతులు అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయవద్దు
- అందుబాటులో 13 వేల 180 మెట్రిక్ టన్నుల స్టాక్, ఆందోళన అవసరం లేదు





చర్చ:వైరా, కొణిజర్ల :లికొణిజెర్ల, గోపవరం సహకార పరపతి సంఘం కార్యాలయం నందు యూరియా కేంద్రంలో కొనుగోలు ప్రక్రియను పోలీస్ కమీషనర్ తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ సాగు చేస్తున్న ప్రతి రైతుకు యూరియా అందేలా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకున్నదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కొణిజెర్ల మండలం కొణిజెర్ల, గోపవరం సహకార పరపతి సంఘం కార్యాలయం నందు ఏర్పాటు చేసిన యూరియా కేంద్రంలో కొనుగోలు ప్రక్రియను ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి పరిశీలించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో యూరియా కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తూ యూరియా గురించి రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు భరోసా అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం మొత్తం 13 వేల 180 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. మార్క్ ఫెడ్ వద్ద 8822 మెట్రిక్ టన్నులు, ప్యాక్స్ వద్ద 917 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్స్ వద్ద 944 మెట్రిక్ టన్నులు, గతంలో మన దగ్గర ఉన్న స్టాక్ 2495 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు.మొక్కజొన్న పండించే ప్రాంతాలలో యూరియా వాడకం అధికంగా ఉంటుంది గనుక అవి అధికంగా సాగు చేసే కొణిజెర్ల, చింతకాని, బోనకల్, ముదిగొండ మండలాల్లో అధికంగా యూరియా సేల్ పాయింట్స్ ఏర్పాటుకు చేశామని, ప్రతి 2000 ఎకరాల సాగు విస్తీరానికి ఒక యూరియా సేల్ పాయింట్ ఉండే విధంగా చర్యలు చేపట్టామని, కొణిజెర్ల మండలంలో ఉన్న 7 సేల్ పాయింట్స్ కు అదనంగా మరో 9 సేల్ పాయింట్ లు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. యూరియా కోసం రైతులు ఏ సమయంలో రావాలో వారికి ముందస్తుగానే సమాచారం అందిస్తూ కూపన్లు కూడా జారీ చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైన మేర యూరియా అందుబాటు లో ఉందని తెలిపారు. రైతులు, అధికారులకు సహకరిస్తూ వారు సూచించిన సమయంలో వచ్చి యూరియా తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఒకే రైతు అతని సాగు విస్తీరా?నికి అవసరమైన దానికంటే అధికంగా యూరియా తీసుకుని వెళ్లకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. రైతులు తమ అవసరాల కోసం మాత్రమే యూరియా తీసుకొని వెళ్లాలని, అధికంగా యూరియా వాడకం వల్ల పంట సైతం దెబ్బ తింటుందని తెలిపారు.భవిష్యత్తులో యూరియా దొరుకుతుందో లేదో అనే అనుమానంతో ప్రస్తుతం అధికంగా కొనుగోలు చేసి స్టోర్ చేసుకుంటే యూరియా యొక్క నాణ్యత దెబ్బ తిని పంట నష్టం వచ్చే అవకాశం ఉందని, రైతులు ఎవరు ప్రస్తుత అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయవద్దని రైతులకు కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ ఎం. అపూర్వ, ఏ డి ఏ కరుణశ్రీ, మండల వ్యవసాయ అధికారి బాలాజీ, కొనిజర్ల మండల తహసీల్దార్ అరుణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడే ఎరువులను ప్రభుత్వం అందించాలి



చర్చ:- హుస్నాబాద్: పట్టణంలో శనివారం రోజున ఐలేని మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు సరి పడే ఎరువులను అందించాలి మరియు ఫర్టిలైజర్ షాప్ లో ఎరువులు బ్లాక్ చేస్తే యాజనుల పై చర్యలు తీసుకోవాలి ఎరువులకు ఎలాంటి లింక్ పెట్టకుండా ఎరువులు రైతులకు అందించే విధంగా చూడాలి ఎరువులను ఎక్కువ ధర లు అమ్ముకుంటే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ రోజున హుస్నాబాద్ బి ఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో హుస్నాబాద్ మండల వ్యవసాయ అధికారి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది

రైతులకు సరి పడే ఎరువులను ప్రభుత్వం అందించాలిప్రభుత్వ నిబంధనలను పాటించని ఎరువుల దుకాణల పై చర్యలు తీసుకోవాలి

బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి

రైతుల ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రైతులకు సరి పడే యూరియాను అందించ లేక పోతుంది గత వర్షకాల సీజన్ లో రైతులకు సరి పడే ఎరువులు దొరుకక అనేక ఇబ్బందులు పడ్డారు రోజుల తరపడి ఫర్టిలైజర్స్ షాప్ ల వెంట తిరిగిన ఒక్క బస్తా కుడా ఇంటి కీ తీసుక పోయిలేదు ప్రభుత్వని కీ ముందు చూపు లేకనే రైతులకు సరి పడే ఎరువుల అందించడం లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి గా విఫలం చెందింది మళ్ళీ తిరిగి ఇప్పుడు అదే పరిస్థితి వచ్చే విధంగా ఉన్నట్టు కనబడుతుంది రైతులు వరి నాట్లు వేసి దాదాపు నెల రోజులు గడుస్తుంది యూరియా బస్తాల కోసం ఫర్టిలైజర్స్ షాప్ చుట్టూ అధికారులు చుట్టూ తిరగాల్సి వస్తుంది ప్రభుత్వం కూపన్ కార్డు ద్వారా రైతులకు ఒక ఎకరానికి రెండున్నర బస్తాల చొప్పున అధికారులు రాస్తున్నారు ఒక ఎకరానికి కనీసం నాలుగు బస్తాల యూరియా వేయాలిసి వస్తుంది అని చెప్పుతున్నారు అధికారులు మాత్రం సరి పడే యూరియా రాయడం లేదు ఒక ఎకరా బస్తా కోసం రైతులు పని వదిలి పెట్టుకొని ఎన్ని సార్లు అధికారుల ఫర్టిలైజర్స్ షాప్ ల చుట్టూ తీరుగాలి అని ప్రశ్నినిస్తున్నాం అధికారులు రైతులకు రాసిచ్చిన కార్డు లో యూరియా బస్తాల కోసం ఏ షాప్ లకు పోవాలో తేలియకుటా ఉన్నారు కనీసం యూరి యా ఎప్పుడు వస్తాదో అని కుడా సమాచారం దొరికే పరిస్థితి లేదు వచ్చిన యూరియా సగం బస్తాలను షాప్ యాజమానులే బ్లాక్ చేసి అమ్ముకుటున్నారు అని ప్రచారం ఉంది గతం లోకూడా ఇదే పరిస్థితి జరిగింది ఫర్టిలైజర్స్ యాజమానులు యూరియాను బ్లాక్ చేసి ఎక్కువ ధర లకు వారి పై చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేస్తున్నాం రైతుల సమస్య లను ప్రభుత్వం పట్టించుకొక పోతే బి ఆర్ యస్ పార్టీ రైతుల పక్షాన

నిలబడి పోరా డుతుందని తెలుపుతున్నాం ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతి నిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు

మల్కి రెడ్డి మోహన్ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

## రేపు గోదావరి నది హారతి : జిల్లా కలెక్టర్




చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :భద్రాచలంలో , తేదీ 03-01-2026 (పూరి?మ, శనివారం) నాడు సాయంత్రం 5:30 గంటల నుండి భద్రాచల క్షేత్రంలో గోదావరి నది హారతి కార్యక్రమం నిర్వహించబడుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, తెలిపారు.మన దేశంలో నదులు ప్రజల జీవనానికి ఆధారంగా నిలిచి, నాగరికత అభివ ృద్ధికి మూలాధారంగా పనిచేశాయి. తరతరాలుగా నదులు ప్రజల జీవన విధానం, సంస్కృతి మరియు పర్యావరణంతో ముడిపడి ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అటువంటి నదుల్లో దక్షిణ భారతదేశంలో ప్రవహించే ప్రధాన నది గోదావరి చరిత్రాత్మకంగా మరియు సాంస్క ృతికంగా విశిష్టత కలిగిన గోదావరి నది తీరప్రాంతాలు అనేక సంప్రదాయాలు, కథనాలకు కేంద్రంగా నిలిచాయి. భద్రాచలం ప్రాంతం కూడా గోదావరి నదితో విడదీయరాని అనుబంధాన్ని కలిగి ఉండి, కాలక్రమేణా ఒక ప్రముఖ సాంస్కృతిక మరియు ఆధ్యాత్మిక కేంద్రంగా అభివ ృద్ధి చెందింది.ముక్కోటి ఏకాదశి సందరరేగా నిర్వహించిన "ఏరు ది రివర్ ఫెస్టివల్" లో భాగంగా గత శనివారం నుండి గోదావరి నదికి నది హారతి కార్యక్రమాన్ని ప్రారంభించామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ నది హారతి కార్యక్రమాన్ని ఇకనుండి ప్రతి వారం భద్రాచలంలో నిర్వహించనున్నట్లు పౌరుల అభిప్రాయం మేరకు 03.01.2026 రోజున మరియు వచ్చే ప్రతి శనివారం నిర్వహించాలని పేర్కొన్నారు.భద్రాచలం ప్రాంతంలో ప్రవహించే గోదావరి నది ఔన్నత్యాన్ని ప్రజలకు మరింతగా తెలియ జేయడంతో పాటు, నది ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడం మరియు పర్యావరణ పరిరక్షణకు ప్రజలను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని, గోదావరి నది సంరక్షణ పట్ల అవగాహన పెంపొం దించుకో వాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## సుజాతనగర్ తహసీల్దార్ కార్యాలయంలో భూ రికార్డుల మానిప్యులేషన్

- ఆన్‌లైన్ పహానీలు మాయం,
- వారసత్వ పట్టాల్లో విరుద్ధ మార్పులు
- వారసత్వంగా ఉన్న భూమికి పట్టా ఇచ్చి న్యాయం చేయాలని సనగ లక్ష్మణ్ డిమాండ్





చర్చ, సుజాతనగర్ :సుజాతనగర్ తహసీల్దార్ కార్యాలయం పరిధిలో భూ రికార్డుల నిర్వహణపై తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. 2015లో ప్రభుత్వ అధికారిక ఆన్‌లైన్ భూ రికార్డుల పోర్టల్‌లో నమోదై ఉన్న కీలక పహానీలు, ప్రస్తుతం అజ్ఞాతంగా మాయమయ్యాయని భూ బాధితులు ఆరోపిస్తున్నారు. ఇది కేవలం పరిపాలనా లోపం కాదని, పద్ధతి ప్రకారంగా చేసిన మానిప్యులేషన్‌కు బలమైన సూచనలున్నాయని వారు అంటున్నారు.

**-ఆన్‌లైన్ రికార్డుల అక్రమ తొలగింపు**

2015లో స్పష్టంగా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న సర్వే నెం.1084 పహాని వివరాలు ప్రస్తుతం రెవెన్యూ రికార్డుల్లో కనిపించకపోవడం.ప్రభుత్వ సర్వర్లలో భద్రంగా ఉండాల్సిన డేటా ఇలా మాయం కావడం ఐటీ యాక్ట్ మరియు పబ్లిక్ రికార్డ్స్ యాక్ట్ ఉల్లంఘనగా భావించాల్సిన అంశమని న్యాయ నిపుణుల అభిప్రాయం.

**-ఖాతాదారు పేరు అక్రమంగా తొలగింపు**

శనగ స్వామి తండ్రి లక్ష్మయ్య పేరిట ఉన్న ఆన్‌లైన్ పహానీ ఎలాంటి నోటీసు, విచారణ లేకుండానే తొలగించినట్లు ఆరోపణ. ఇది నేచురల్ జస్టిస్ సూత్రాలకు (వినికిడి అవకాశం లేకుండా చర్య) విరుద్ధమని లీగల్ వర్గాలు చెబుతున్నాయి.

**-వారసత్వ పట్టాల్లో అడ్డగోలు మార్పులు**

చట్టబద్ధ వారసులను పక్కనపెట్టి, సంబంధం లేని వ్యక్తుల పేర్లను పట్టాలలో నమోదు చేసినట్లు ఆరోపణలు.
తెలంగాణ రికార్డ్స్ ఆఫ్ రైట్స్ యాక్ట్ ప్రకారం తప్పనిసరిగా అనుసరించాల్సిన ప్రక్రియను పూర్తిగా ఉల్లంఘించినట్లు స్పష్టం అవుతోంది.

**- రికార్డులు లేవంటూ తప్పించుకునే ప్రయత్నం**

సమాచార హక్కు చట్టం ( ఆర్.టి.ఐ) కింద అడిగిన ప్రశ్నలకు "రికార్డులు లేవు" అనే సమాధానం ఇవ్వడం.
ఇది ఆర్.టి.ఐ చట్టం సెక్షన్ 4 7 ఆత్మకు విరుద్ధమై, సమాచారాన్ని దాచిపెట్టే ఉద్దేశ్యంగా భావించాల్సిన అంశమని నిపుణుల వ్యాఖ్య.

**- రెవెన్యూ సిబ్బంది పాత్రపై అనుమానాలు**

పహానీలు మాయం కావడం, పట్టాలు మార్పు జరగడం యాద ృచ్ఛికం కాదని, లోపలి అధికారుల సహకారం లేకుండా ఇది సాధ్యం కాదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

**-తెలంగాణ భూ హక్కుల చట్టం ఉల్లంఘన**

పబ్లిక్ రికార్డ్స్ యాక్ట్, 1993
ఆర్.టి.ఐ చట్టం, 2005ఐపిసి సెక్షన్ 420, 468, 471 వర్తించే అవకాశం (మోసం, నకిలీ పత్రాలు, వాటి వినియోగం) ఉన్నతాధికారుల విచారణ తప్పనిసరి. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ స్థాయి విచారణ,డిజిటల్ ఫోరెన్సిక్ ఆడిట్
పాత ఆన్‌లైన్ బ్యాకప్‌ల పరిశీలనబాధితులకు తాత్కాలిక రక్షణ ఉత్తర్వులు వెంటనే అమలు చేయాలని భూ బాధితులు డిమాండ్ చేస్తున్నారు. తప్పిదాలు రుజువైతే సంబంధిత రెవెన్యూ అధికారులపై శాఖాపరమైన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు కోరుతున్నారు.

**-భూ బాధితుల ప్రశ్న న్యాయం ఎప్పుడు**

భూ రికార్డులపై నమ్మకం కోల్పోతే రైతుల జీవన భద్రతే ప్రశ్నార్థకమవుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి భూ బాధితులకు న్యాయం చేస్తుందా లేక రెవెన్యూ లీలలు కొనసాగుతాయా? అన్న ప్రశ్న ప్రజల్లో మిగిలింది. వారసత్వంగా వస్తున్న భూమికి పట్టా ఇప్పించాలని బాధితుడు శనగ వెంకట లక్ష్మణరావు డిమాండ్ చేశారు

## అయోమయంలో హుస్నాబాద్ ఓటర్లు



చర్చ:- హుస్నాబాద్:తప్పుల తడకగా హుస్నాబాద్ మునిసిపల్ ఓటరు లిస్టు సవరించాలని డిమాండ్ చేస్తూ మునిసిపల్ కమీషనర్ గారికి వినతి పత్రం అందజేసిన బీజేపీ హుస్నాబాద్ పట్టణ పార్టీ నాయకులు రానున్న మునిసిపల్ ఎన్నికల సందరరేగా మునిసిపల్ కమీషనర్ మల్లికార్జున గారు నిన్న ఓటరు లిస్టు కార్యాలయంలో ప్రదర్శించగా, ఈ రోజు బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, బీజేపీ నాయకులతో కలిసి పట్టణంలోని 20 వార్డులకు సంబంధించిన ఓటరు లిస్టును క్షుణ?ంగా పరిశీలించగా, దాంట్లో చనిపోయినా వారి ఓట్లు, వివాహం అయి, వెళ్లిపోయిన వారి ఓట్లు, డబుల్ బెడ్ రూంలో నివసిస్తున్న వారి ఓట్లు, యాదవిధిగా పాత వార్డులోనే ఉన్నాయి కొత్త కాలనీలో నివసిస్తున్న వారి ఓట్లు ఎక్కడ చేర్చారో, తెలియదు. 20 వార్డులలో ఒక్క వార్డులో ఎక్కువగా 1094, ఇంకో వార్డులో తక్కువగా 800 ఓట్లు ఉన్నాయిఈ రకంగా ఓటరు లిస్టు మొత్తం తప్పుల తడకగా ఉందని సవరణ చేయాలని డిమాండ్ చేస్తూ హుస్నాబాద్ మునిసిపల్ కమీషనర్ మల్లికార్జున గారికి వినతిపత్రం అందజేశారు వెంటనే తప్పుల తడకగా ఉన్న ఓటరు లిస్టును సవరణ చేయాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో కిసాన్ సంఘ్ నియోజకవర్గ ఇన్చార్జి కవ్వ వేణు గోపాల్ రెడ్డి, బీజేపీ హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శులు వడ్డెపల్లి లక్ష్మయ్య, అకోజు అరుణ్ కుమార్, కోశాధికారి బుర్ర రాజు, బీజేపీ సీనియర్ నాయకులు వెల్దండి సంతోష్,పోలోజు రవీందర్, వరియోగుల అనంతస్వామి, అశాడపు శ్రీనివాస్, నారోజు నరేష్,కాదాసు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం





చర్చ:- హుస్నాబాద్ :శుక్రవారం హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయంలో హుస్నాబాద్ నియోజకవర్గం హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాలో చేపడుతున్న పలు అభివ ృద్ధి కార్యక్రమాలపైన ఆయా మండల అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష సమావేశం ఆర్డీవో రామ్మూర్తి, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య లతో కలిసి సమీక్ష నిర్వహించారుఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూనియోజకవర్గం లో పంచాయతీ రాజ్ శాఖల లో చేపడుతున్న ఏంజిఎన్ఆర్ఈజీఎస్ సీసీ రోడ్, బి టి రోడ్, హెల్త్ సబ్ సెంటర్, అంగన్వాడి టాయిలెట్స్, ప్రైమరీ హెల్త్ సెంటర్ రిపైర్, కాంపౌండ్ వాల్ నిర్మాణం, కింద సీసీ రోడ్స్, జీపి బిల్డింగ్, అంగన్వాడి సెంటర్స్, వివిధ రహదారుల నిర్మాణంలో ఉన్నవి పూర్తి చెయ్యాలని అలాగే పనులు మొదలు కానివి ప్రారంభించాలని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కాంట్రాక్టర్ లు వేగంగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 15వ ఆర్థిక సంఘం కింద చేపట్టిన పి ఎచ్ సి ల మేజర్ మైనర్ రిపేర్లు వేగంగా పూర్తి చెయ్యాలి
అర్ అండ్ బి శాఖ అధికారులు చేస్తున్న రోడ్ నిర్మాణాలు పూర్తి చెయ్యాలి. హుస్నాబాద్ నుండి కొత్తపల్లి నాలుగు వరసల రోడ్ నిర్మాణంలో ఎలక్ట్రిసిటీ స్తంభాలు, చెట్లు నరకడం తొలగించడం పనులు పలు శాఖల సమన్వయంతో పూర్తి చేసి రోడ్ నిర్మాణ పనులు మొదలవ్వాలి ఆదేశించారుమున్సిపల్ లో జంక్షన్ డెవలప్మెంట్, ఎల్లమ్మచెరువు వెళ్ళేందుకు రోడ్ నిర్మాణం, అర్చులు, సుందరీకరణ పనులు ఇతరత్ర పనులు నిరి?త కాలం లో పూర్తి చేయాలని ఆదేశించారునేషనల్ హైవే సిద్దిపేట-ఎల్కతుర్తి 85% రోడ్ పనులు పూర్తి చేశామని పందిళ్ళ టోల్ ప్లాజా నిర్మాణం, బస్వాపూర్ ఫారెస్ట్ క్లియరెన్స్ చేసుకుని రోడ్ నిర్మాణం, రోడ్ వెంబడి గల పలు విగ్రహాల తొలగింపుకు ఆయా గ్రామాల సర్పంచ్, సెక్రటరీ లను కలిసి అందరి సమక్షంలో రోడ్లపై నుండి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలివిద్యుత్ శాఖ ఆయా గ్రామంలో నిర్మాణంలో ఉన్న విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణం పూర్తి చెయ్యాలని తెలిపారు
గౌరవెల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీలో చేపడుతున్న మిషన్ భగీరథ పనులు నిరి?త కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు
ఆయిల్ ఫామ్ సాగు గూర్చి మీకు ఇచ్చిన టార్గెట్ ను తప్పనిసరిగా పూర్తి చెయ్యాలని ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో రైతులతో సమావేశాలు నిర్వహించి ఆయిల్ ఫామ్ సాగు చేసేలా ప్రోత్సహించాలని తెలిపారు.

## ఉద్యమకారుల రిలే నిరాహార దీక్షలు

**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** తెలంగాణ ఉద్యమకారులు తమ సమస్యల సాధన కోసం రిలే నిరాహారా దీక్షలు చేపట్టనున్నట్లు కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్, కళాతపస్వి యెల్ల పోశెట్టి తెలిపారు. సిరిసిల్ల జిల్లా వేములవాడతె లంగాణ ఉద్యమ కళాకారుల ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలోఆయన మాట్లాడారు. ఈ సందరరేగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం పక్షాన ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపారు. ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు డా" చీమ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని అల్వాల్ లో జయశంకర్ సార్ ప్రాంగణం వద్ద జనవరి 4 నుండి ఉద్యమకారులు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యమ కళాకారులు, రచయితలు, కవులు, సాహితీవేత్తలు, వివిధ జిల్లాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కన్వీనర్లు, కో-కన్వీనర్లు బాధ్యతలు తీసుకొని దీక్ష శిబిరానికి హాజరై సంఘీభావాన్ని తెలుపాలని కోరారు. ఈ సమావేశంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కో-ఆర్డినేటర్ బొడ్డు రాములు, గడ్డం సుధాకర్, వెన్నమల్ల వెంకటేష్, జిల్లాల ఇన్చార్జులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల కబ్జాలపై విచారణ జరపాలి

- కరీంనగర్ కార్పొరేషన్ డివిజన్2 కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలగాని అనిల్
- కబ్జాలపై కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు ఫిర్యాదు



**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తీగలగుట్టపల్లి (డివిజన్ నెం.2) ప్రాంతంలో ప్రభుత్వ భూములు అక్రమంగా కబ్జాకు గురవుతున్నాయని కరీంనగర్ కార్పొరేషన్ డివిజన్ 2 కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలగాని అనిల్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. సర్వే నెం.120లో గతంలో ప్రభుత్వం రెవెన్యూ ఉద్యోగుల కోసం లేఅవుట్ రూపొందించి ఇండ్ల స్థలాలు కేటాయించిందని, ఇందులో పాఠశాల, టౌన్ హాల్, గుడి, మసీదు, చర్చి, పార్క్‌లకు ప్రత్యేకంగా భూములు కేటాయించినట్లు తెలిపారు. అయితే ప్రస్తుతం పాఠశాల, పార్క్‌కు కేటాయించిన భూములు ఆక్రమణకు గురై అపార్ట్‌మెంట్‌లు, నివాస గృహాలు నిర్మించినట్లు ఆయన లేఖలో పేర్కొన్నారు. అదే సర్వే నెంబర్ లో మిగిలిన ప్రభుత్వ భూములను గుర్తించి, అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. అక్రమంగా ఆక్రమించిన భూములను ప్రజా వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కోరారు. ఇందుకు సంబంధించి లేఅవుట్ ప్లాన్, ఫోటో ఆధారాలను కమిషనర్‌కు సమర్పించినట్లు తెలిపారు.ు

## నంద తండా అంబేద్కర్ నగర్లో కబ్జాయైన భూములపై అధికారుల పరిశీలన

- అక్రమ కబ్జాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :**చుంచుపల్లి మండలం, నంద తండా గ్రామపంచాయతీ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో అక్రమంగా కబ్జా చేయబడిన ప్రభుత్వ భూములను చుంచుపల్లి ఎంపీడీఓ, గ్రామపంచాయతీ సెక్ర టరీతో కలిసి సర్పంచ్ బలరాం క్షు ణంగా పరిశీలించారు. ఈ సందరరేగా అధికారులు భూముల సరిహద్దులు, పాత రికార్డులు, ప్రస్తుత పరిస్థితిని గమనించి స్థానిక ప్రజల నుంచి పూర్తి సమాచారం సేకరించారు.

ప్రభుత్వానికి చెందిన భూములు కబ్జాకు గురవుతున్నాయనే ఫిర్యాదుల నేపథ్యంలో ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.

**సర్పంచ్ బలరాం మాట్లాడుతూ**

"గ్రామానికి సంబంధించిన ప్రభుత్వ భూములను రక్షించడం మా బాధ్యత. ఎలాంటి అక్రమ కబ్జాలు జరగకుండా తక్షణమే అవసరమైన చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే కబ్జా చేసిన భూములపై చట్టపరమైన చర్యలకు సిద్ధంగా ఉన్నాం" అని స్పష్టం చేశారు.

**చుంచుపల్లి ఎంపీడీఓ మాట్లాడుతూ**

"భూ కబ్జాలపై నిర్లక్ష్యం వహించబోం. రికార్డుల ఆధారంగా పూర్తిస్థాయి విచారణ జరిపి, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు.

ఈ పరిశీలనతో గ్రామస్తుల్లో కొంత భరోసా వ్యక్తమైంది. ప్రభుత్వ భూములను పరిరక్షించి, గ్రామ అభివృద్ధికి వినియోగించాలని స్థానికులు అధికారులను కోరారు.

## సిరిసిల్ల మున్సిపాలిటీ ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల

**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల మునిసిపాలిటీ పరిధిలోని ఓటర్ల ముసాయిదా డ్రాఫ్ట్ జాబితాను మున్సిపల్ అధికారులు విడుదల చేశారు. పోలింగ్ స్టేషన్ల వారీగా సిద్ధం చేసిన ఈ జాబితాలను ప్రజల పరిశీలన కోసం మునిసిపల్ కార్యాలయ నోటీస్ బోర్డుపై ప్రదర్శించారు. మునిసిపాలిటీ పరిధిలో మొత్తం ఓటర్ల సంఖ్య 81,959 కాగా... పురుషులు 39,942 మంది, మహిళా ఓటర్లు 42,011 మంది ఉన్నారు.

ఇతరులు 06 మందిగా నమోదయ్యారు. పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్యే ఇక్కడ అధికంగా ఉండటం విశేషం. ప్రచురించిన ఈ జాబితాలలో ఓటర్లు తమ పేరు, చిరునామా మరియు ఇతర వివరాలను సరిచూసుకోవాలని అధికారులు సూచించారు. జాబితాలో ఏవైనా తప్పులు ఉన్నా, కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నా లేదా అనర్హుల పేర్ల తొలగింపు కోరాలన్నా తగిన ఆధారాలతో దరఖాస్తు చేసుకోవచ్చు.

నిర్దిష్ట గడువులోపు మునిసిపల్ కార్యాలయంలో అభ్యంతరాలు లేదా కొత్త దరఖాస్తులను సమర్పించాల్సి ఉంటుంది. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ ఓటు హక్కును భద్రపరుచుకోవాలని మునిసిపల్ అధికారులు కోరుతున్నారు.

## కమ్యూనిస్టు ఉద్యమానికి ఏబీ బర్ధన్ సేవలు చిరస్మరణీయం

- ప్రజల కోసం అంకితభావంతో పోరాడిన నేత ఏపీ బర్ధన్
- బర్ధన్ ఆశయాలను ముందుకు తీసుకెలదాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- సిపిఐ జిల్లా కార్యాలయంలో ఘనంగా బర్ధన్ వర్ధంతి



**చర్చ భద్రాద్రి కొత్తగూడెం :** కమ్యూనిస్టు ఉద్యమానికి, ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ఏ బి బర్ధన్ పదో వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత బర్ధన్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ సాబిర్ పాషా గారు మాట్లాడుతూ, ఏపీ బర్ధన్ తన జీవితమంతా కార్మికులు, రైతులు, పేద ప్రజల హక్కుల కోసం అంకితభావంతో పోరాడారని, పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి, ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించిన మహానేతగా బర్ధన్ చరిత్రలో నిలిచారని అన్నారు. పార్లమెంటరీ వ్యవస్థలోనూ, ఉద్యమ రంగంలోనూ కమ్యూనిస్టు విలువలను కాపాడుతూ ముందుకు నడిపించిన నేత అని పేర్కొన్నారు. మతోన్మాద, కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం నేటికీ ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. బర్ధన్ బాటలో నడుస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి కమ్యూనిస్టుపై ఉందని అన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఆయన ఆశయాలు మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని, పార్టీ శ్రేణులు ప్రజల మధ్యకు వెళ్లి ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా నాయకులు జి వీరాస్వామి, దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, భూక్యా శ్రీనివాస్, పట్టణ నాయకులు మాచర్ల శ్రీనివాస్, ధర్మరాజు, రాములు, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, మాతంగి లింగయ్య, మల్లయ్య, ధనలక్ష్మి, షాహీన్ తదితరులు పాల్గొన్నారు.

## కేఎల్ఆర్ కాలేజీ బస్సు ప్రమాద సంఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి ఇలాంటి ప్రమాద సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలి

- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి బాధితులకు న్యాయం చేయాలి
- సామాజిక సేవకులు కర్నే బాబురావు డిమాండ్





**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :**కేఎల్ఆర్ కాలేజీ బస్సు ప్రమాద సంఘటనపై సమగ్ర విచారణ జరిపించాలనీ ఇలాంటి ప్రమాద సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలనీ బాధితులకు న్యాయం చేయాలనీ మణుగూరు ఏరియా సామాజిక సేవకులు కర్నే బాబురావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం ఉదయం భద్రాద్రి కొత్తగూడెం మొండికుంట అటవీ ప్రాంతంలో కేఎల్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల బస్సు బోల్తా సంఘటన నేపథ్యంలో సమాచారం తెలుసుకున్న మణుగూరు ఏరియా సామాజిక సేవకులు కర్నే బాబురావు సంఘటన ప్రాంతాన్ని సందర్శించి అనంతరం భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న విద్యార్థిని విద్యార్థులను ఆయన పరామర్శించారు వారి నుంచి సమాచారాన్ని సేకరించారు ఈ సందరరేగా మాట్లాడారు తను తెలుసుకున్న ప్రాథమిక సమాచారం ప్రకారం డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి ప్రధాన కారణం అని ఆయన తెలిపారు ప్రమాద నేపద్యం ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు నుంచి పాల్వంచ వైపు వెళ్తున్న కేఎల్ఆర్ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాల బస్సు ఎర్రమతల్లి గుడి అటవీ ప్రాంతానికి చేరుకోగానే డ్రైవర్ నియంత్రణ కోల్పోయిన కారణంగా ఒక్కసారిగా బోల్తా పడింది. ఈ దురేటనలో పలువురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 60 మంది ఉన్నట్లుగా తెలుస్తోంది. విద్యార్థులను చూసి ప్రత్యక్ష సాక్షులు కన్నీటి పర్యంత మయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, ఆ దారిలో వెళ్తున్న ప్రయాణి కులు స్పందించి సహాయక చర్యలు చేప ట్టారు. గాయపడిన విద్యార్థులను అత్య వసర వాహనాల్లో భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తు తం అక్కడ వారికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్న ట్లుగా తెలుస్తోంది. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు అని తెలిపారు మరోవైపు బస్సు ఫిట్నెస్ తనిఖీలను చెక్ చేయాల్సిన రవాణా శాఖ అధికారులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఫలితంగా ఇలాంటి సంఘటన చోటుచేసుకున్నాయని ఆయన అన్నారు ఈ విషయమై ఇప్పటికే తను అనేకసార్లు ఉన్నత అధికారులకు ఫిర్యాదు కూడా చేశానని ఇప్పటికైనా సంబంధిత అధికారులు బస్సు ప్రమాదా లపై దృష్టి సారిం చాలని, సరైన డ్రైవింగ్ అలవాటు లేని డ్రైవర్లు ,ఫిట్నెస్ లేని బస్సులను సరైన ధ్రువ పత్రాలు లేని వాటిని సిజ్ చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు విద్యార్థుల ప్రమాదానికి కారణంపై సమగ్ర విచారణ జరిపించాలని ఇలాంటి ప్రమాద సంఘటనలు పునరా వతం కాకుండా చూడాలని బాబురావు డిమాండ్ చేస్తున్నారు.

## సిపిఐ వందేళ్ల ఉత్సవసభకు ఉప్పెనలా కదలిరావాలి

- 18న ఖమ్మంలో జరగనున్న సభ ప్రజాఉద్యమాలను మరింత ప్రేరణ
- ప్రతిగడప నుంచి సిపిఐ శతాబ్ది ఉత్సావాలను తరలి రావాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- ఖమ్మం బహిరంగసభ ప్రచార గోడప్రతులను విడుదల చేసిన నాయకులు




**చర్చ భద్రాద్రి కొత్తగూడెం :**సిపిఐ శతవసంతాల ముగింపు వేడుకలను పురస్కరించుకొని ఈ నెల 18న జరగనున్న భారీ బహిరంగ సభకు జిల్లా ప్రజలు ఉప్పెనలా కదలిరావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్'లో శుక్రవారం వేడుకలకు సంబంధించిన ప్రచార గోడ ప్రతులను ప్రదర్శించి విడుదల చేశారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ వందేళ్ల ఉత్సవ సభను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని, ఐదు లక్షల మందితో ప్రజా ప్రదర్శన, కళా ప్రదర్శనలు నిర్వహిస్తున్నామన్నారు. జాతీయ, అంతర్జాతీయ కమ్యూనిస్టు నాయకత్వం ఈ సభలో పాల్గొంటారని తెలిపారు. బహిరంగ సభ విజయవంతం అయ్యేందుకు ఈ నెల 3 నుంచి 7 వరకు జిల్లా వ్యాపితంగా ప్రచారజాతా చేపట్టబోతున్నట్లు తెలిపారు. సిపిఐ జాతీయ నాయకులు, పార్టీ కంట్రోల్ కమిషన్ కేంద్ర చైర్మన్ డాక్టర్ కె నారాయణ ప్రచారజాతాను చర్లలో ప్రారంభిస్తారని, 7న సుజాతనగర్లో జరిగే జత ముగింపు సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. సిపిఐ వందేళ్ల చరిత్ర ప్రజల పోరాటాలతో ముడిపడి ఉందని, కార్మికులు, రైతులు, పేదల హక్కుల కోసం సాగిన ఉద్యమాలే పార్టీకి అసలైన బలం అని పేర్కొన్నారు. దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా సిపిఐ ఉద్యమం మరింత బలపడేందుకు వందేళ్ల ఉత్సావాలు దోహదపడతాయన్నారు. జనవరి 18న ఖమ్మంలో జరగనున్న బహిరంగ సభ చారిత్రకంగా నిలవనుందని, సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. వందేళ్ల ఉత్సవాలు కేవలం వేడుకలు కాకుండా భవిష్యత్ పోరాటాలకు దిశానిర్దేశం కావాలని అన్నారు. ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త ఈ సభను జయప్రదం చేయాల్సిన బాధ్యత వహించాలని సూచించారు. సిపిఐ వందేళ్ల ఉత్సవాలు ప్రజా ఉద్యమాలకు నూతన ఉత్సాహం నింపుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జి వీరాస్వామి, దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, భూక్యా శ్రీనివాస్, పట్టణ నాయకులు మాచర్ల శ్రీనివాస్, ధర్మరాజు, రాములు, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, ధనలక్ష్మి, షాహీన్ మాతంగి లింగయ్య, మల్లయ్య, భూక్యా ధర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కృషితోనే గ్రామాభివృద్ధి

- భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు
- విప్పలమడక సర్పంచ్ హెమీమా చక్రపాణి



**చర్చ:,వైరా :** వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కృషితోనే విప్పలమడక గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ గ్రామ సర్పంచ్ మేడా హెమీమా చక్రపాణి అన్నారు. విప్పలమడక గ్రామంలోని 1వ వార్డులో రెండు సీసీ రోడ్ల నిర్మాణానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.8 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో సీసీ రోడ్లు నిర్మించేందుకు శుక్రవారం గ్రామ సర్పంచ్ మేడా హెమీమా చక్రపాణి శంకుస్థాపన చేశారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే కృషితో ఇప్పటికే ఎస్సీ కాలనీలో కోటి రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతుందని చెప్పారు. అంతేకాకుండా ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే స్పష్టమైన హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సహకారంతో భవిష్యత్తులో గ్రామాభివ ృద్ధికి మరిన్ని నిధులు మంజూరవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పారుపల్లి కృషా?రావు, తుమ్మల జాన్ పాపయ్య, మాజీ ఎంపీటీసీ ఆకుల ప్రసాద్, ఉప సర్పంచ్ బూర్గు లుర్దమ్మ, వార్డు సభ్యులు ముత్తమాల నాగజ్యోతి, పారుపల్లి నిఖిత, గరిడేపల్లి శ్రీనివాసరావు, కాశిమాల సామేలు, బూర్గు నందిని, నాయకులు కొల్లికొండ వీరభద్రరావు, వీరపనేని చెన్నకేశవరావు, దేవభక్తిని సాంబయ్య, వీరపనేని తిరుపతయ్య, దేవభక్తిని అర్జున్ రావు, బూర్గు రత్తయ్య, కొపెల అన్నపూర?రావు, బూర్గు యోహాన్, ముత్తమాల జోత్స్న, రుద్రాక్షల రాంబాబు, గరిడేపల్లి సత్యనారాయణ, మోతుపల్లి రామారావు, లింగాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# టెట్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి..

- అభ్యర్థులకు పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :జిల్లాలో నిర్వహించనున్న ఉపాధ్యాయ అర్హత పరీక్షలు (టెట్) అభ్యర్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న కీలక పరీక్షలుగా, పకడ్బందీగా, పారదర్శకంగా, ఎలాంటి లోపాలకు తావులేకుండా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ పరీక్షలు కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించబడతాయి కాబట్టి, అన్ని కేంద్రాల్లో కంప్యూటర్లు, సాంకేతిక సదుపాయాలు, ఇంటర్నెట్ కనెక్టివిటీ, పవర్ బ్యాకప్ మొదలైన ఏర్పాట్లు పూర్తిగా సిద్ధం చేయబడ్డాయి అని, సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ప్రతి కేంద్రంలో టెక్నికల్ సిబ్బందిను నియమించామని కలెక్టర్ తెలిపారు.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు గంటన్నర ముందుగానే పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకోవాలని, పరీక్ష సమయానికి పది నిమిషాలు ముందుగా గేట్లు మూసివేయబడతాయని అనంతరం ఎవరిని అనుమతించబోరని స్పష్టం చేశారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్‌తో పాటు ప్రభుత్వ గుర్తింపు కార్డు (ఫోటో ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడి మొదలైనవి) తీసుకురావాలి అని నిషితంగా పరిశీలించిన అనంతమే పరీక్షా కేంద్రాల్లోనికి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, కాలిక్యులేటర్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు పూర్తిగా నిషేధించబడ్డాయని, అభ్యర్థులు తమ వెంట తీసుకువచ్చే వ్యక్తిగత సామాగ్రికి తాము పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్ పరీక్ష విధానాన్ని ముందుగానే తెలుసుకోవాలి మరియు పరీక్ష ప్రారంభానికి ముందు సిబ్బంది ప్రశ్నాపత్రం విధానం, సమాధానాలు నమోదు చేసే పద్ధతిని వివరించనున్నారు. పరీక్ష సమయంలో అధికారుల సూచనలను పాటిస్తూ ప్రశాంతంగా పరీక్ష రాయాలని కలెక్టర్ కోరారు. పరీక్ష కేంద్రాల్లో ప్రవేశ సమయాలు ఉదయం సెషన్‌కి 7.30 గంటల నుండి 8.50 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్‌కి 12.30 నుండి 1.50 గంటల వరకు ఉంటాయి మరియు ఉదయం సెషన్ అభ్యర్థులను 11.30 గంటలకు, మధ్యాహ్నం సెషన్ అభ్యర్థులను 4.30 గంటలకు మాత్రమే పరీక్ష పూర్తయిన తర్వాత బయటకు పంపుతారు. అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందుగానే గుర్తించుకోవాలని, పరీక్ష పూర్తయ్యే వరకు ఎవరికీ బయటకు వెళ్ళడానికి అనుమతి ఉండదని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# డబుల్ రోడ్డు పూర్తికి హామీ

- అక్టోబర్ వరకల్లా గుండ్లపల్లి-పొత్తూరు డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తి
- పెండింగ్ బిల్లుల సత్వర చెల్లింపులు
- అసెంబ్లీలో రోడ్లు,భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెల్లడి
- ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రశ్నకు మంత్రి లిఖితపూర్వక సమాధానం





(Supplementary Note)

చర్చ, మానకొండూర్ : శుక్రవారం అసెంబ్లీలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అడిగిన అనుబంధ ప్రశ్నకు మంత్రి వెంకటరెడ్డి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. వచ్చే అక్టోబర్ మాసాంతం వరకల్లా గుండ్లపల్లి–పొత్తూర్ డబుల్ రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు.ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కోరిక మేరకు గుండ్లపల్లి–పొత్తూర్ డబుల్ రోడ్ నిర్మాణానికి 71 కోట్ల రూపాయలు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. కొండాపూర్, జంగాలపల్లి, చాకలివారిపల్లి, చొక్కారావుపల్లి, మాదాపూర్, గన్నేరువరం మీదుగా పొత్తూర్ వరకు 21 కిలోమీటర్ల పొడవున ఉన్న సింగిల్ రోడ్ ను డబుల్ లైన్ రోడ్డుగా మార్చి స్టేట్ హైవేతో అనుసంధిస్తున్నామన్నారు. గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించే విధంగా ఈ రహదారి నిర్మాణం చేపట్టామని మంత్రి వివరించారు. ఈ రహదారి రాజీవ్ రహదారి వద్ద ప్రారంభమై 8 గ్రామాల మీదుగా ఒక వైపు కరీంనగర్ జిల్లా కేంద్రానికి, మరో వైపు సిరిసిల్ల జిల్లా కేంద్రానికి అనుసంధానమై ఉందన్నారు. ఈ పనిని 24 నెలల్లో పూర్తి చేయాలని ఎంఎస్ రియల్ కన్ స్ట్రక్షన్స్ తో ఒప్పందం చేసుకున్నామని, సదరు కాంట్రాక్టర్ ఇప్పటి వరకు 3.5 కిలోమీటర్ల పొడవున పని పూర్తి చేశారని,అలాగే కిలో మీటర్ పొడవున కాంక్రీట్ రహదారి పనులు జరిగాయని, జరిగిన పనుల విలువ రూ 10.50 కోట్ల మేరకు ఉంటుందని, మిగితా పనులు వివిధ దశల్లో ఉన్నాయని మంత్రి చెప్పారు. డబుల్ రోడ్ నిర్మాణంలో జాప్యం గురించి తన ద ృష్టికి వచ్చిన వెంటనే అధికారులతో సమీక్షించి 2026 అక్టోబర్ నాటికి పూర్తి చేయమని ఆదేశించినట్టు చెప్పారు. కాం( టాక్టర్ కమాలుద్దీన్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారని, అతనికి చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు కూడా వెంటనే ఇప్పిస్తానని మంత్రి వెంకటరెడ్డి ఎమ్మెల్యే కవ్వంపల్లికి హామీ ఇచ్చారు.

# కొండగట్టు ఆలయ అభివృద్ధి కి నిదులివ్వండి

- కేసీఆర్ ఇచ్చిన జీవో ను అమలు చేయాలి
- శాసన మండలిలో స్పీకర్ ను కోరిన ఎమ్మెల్సీ రమణ



చర్చ, జగిత్యాల :కోరిన కోర్కెలు తీర్చే కొండగట్టు అంజన్న ఆలయం పై గత బి. ఆర్. ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్య మంత్రి కేసీఆర్ వంద కోట్లతో జి. వో విడుదల చేశారని కాని ప్రభుత్వం మారగానే ఈ ప్రభుత్వం నిధులివ్వక పోవడంతో పనులు ఆగిపోయాయన్ని వెంటనే నిధులు విడుదల చేయించేలా ప్రభుత్వానికి సూచించాలని బి. ఆర్. ఎస్ ఎమ్మెల్సీ, శాసన మండలి నాయకులు ఎల్. రమణ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను కోరారు. శుక్రవారం శాసన మండలిలో ఎల్. రమణ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణలోని అతిపెద్ద ప్రసిద్ధ దేవాలయం జగిత్యాల జిల్లా కేంద్రానికి అతి చేరువలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయన్నారు. గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ యాదగిరి గుట్ట, వేములవాడ రాజన్న దేవాలయాలకు అనుగుణంగా ఉండాలనే భావనతో కొండగట్టు అంజన్న పుణ్యక్షేత్రాన్ని అభివ ృద్ధి చేయాలనీ 100 కోట్లతో జీవో విడుదల చేశారాన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డెవలప్మెంట్ పనుల నిమ్మిత్తం జీవో ఇవ్వడం జరిగిందని కానీ ఇప్పటి వరకు గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను ప్రస్తుత ప్రభుత్వం పూర్తీ చేయకపోవడం చాల బాధాకరమన్నారు. 2023 ఫిబ్రవరి 7న రోజున ప్రస్తుత ప్రభుత్వం రాష్టంలోని అన్ని పనులను నిలిపివేశారని దానిలో భాగంగా కొండగట్టు పుణ్యక్షేత్రంలోని అంజన్న దేవాలయం పనులను కూడా నిలిపివేశారన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను వెనువెంటనే అమలు చేయాలని, గత ప్రభుత్వం హయాంలో కెసిఆర్ ప్రభుత్వ పరంగా ఉండే 600 ఎకరాల భూమిని కొండగట్టు దేవాలయ పరిధిలోనికి తీసుకువచ్చి దేవాలయానికి కలెక్టర్ ద్వారా ప్రోసిండింగ్ కాపీ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. నేటి వరకు అమలు చేయక పోవడం శోచనీయమని, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొండగట్టు ఆలయ అభివ ృద్ధిపై స్పష్టమైన కార్యాచరణ కనిపించడం లేదని లక్షలాది మంది భక్తుల విశ్వాసాలకు కేంద్ర బిందువైన ఈ ఆలయాన్ని అభివ ృద్ధి చేయడంలో నిర్లక్ష్యం తగదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను సమీక్షించాలని,ప్రస్తుత ప్రభుత్వం వెంటనే స్పష్టమైన అభివ ృద్ధి ప్రణాళిక ప్రకటించాలని అందుకు సరిపడా ప్రత్యేక నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని కోరారు.
రోడ్లు, పార్కింగ్, తాగునీరు, శౌచాలయాలు, క్యూ లైన్, భద్రత, శుభ్రత వంటి మౌలిక సదుపాయాలను తక్షణమే మెరుగుపరచాలిభక్తుల విశ్వాసాలకు భంగం కలగకుండా, సంప్రదాయాలను కాపాడుతూ, కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయాన్ని రాష్టంలోనే ఆదర్శ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దాలని స్పీకర్ ద్వారా ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ ఎల్. రమణ కోరారు.

# చట్నీలో బల్లి.. జడుసుకున్న జనం

- టిఫిన్ తిన్న 8 మందికి అస్వస్తత
- ఇందులో ఇద్దరు చిన్నారులు





చర్చ, జగిత్యాల :ఆకలి కేకలను చల్లార్చెందుకు ఓ హెూటల్ కు వెళ్లిన వినియోగదారులు కేకలు పెట్టె దుస్థితి ఎదురైంది. ప్రశాంతంగా టిఫిన్ తినేందుకు కూర్చున్న కస్టమర్లకు తెచ్చిపెట్టిన టిఫిన్ తోటి చట్నీలో బల్లి ప్రత్యేక్షమై వినియోగదారులను ఆందోళన లకు గురించేసింది. అప్పటికే టిఫిన్ చేసిన 8 మంది అస్వస్థత గురికావడం తో వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి కి వైద్యానికి తరలించారు. కాగా ఇందులో ఇద్దరు చిన్నారులు ఉండడం గమనార్హం. ఇదంతా జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తా లో గల శివసాయి టిఫిన్ సెంటర్ లో ఈ సంఘటన శుక్రవారం జరిగింది. ఇదిలా ఉంటే ఇదే హెూటల్ లో ఇలాంటి సంఘటన లు జరుగడం ఇది మూడవ సారని స్థానికులు అంటున్నారు. ప్రజారోగ్యం పై పట్టించుకోవాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికారుల విధి నిర్వహణ ఎలా ఉందో ఇట్టే ఈ వరుస సంఘటన తోనే తెలిసిపోతోంది. జిల్లా కలెక్టర్ ఎలా స్పందిస్తారో చూడాలి.

# యశ్వంతరావుపేటలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడి పర్యటన

- వార్డు మెంబర్లకు సత్కారం
- బాధితులకు ఆర్థిక సాయం



చర్చ, జగిత్యాల: బుగ్గారం మండలం యశ్వంతరావుపేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ్ సుధాకర్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు, పరామర్శలలో ఆయన పాల్గొన్నారు.
వార్డు మెంబర్లకు ఘన సత్కారం ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో యశ్వంతరావుపేట 1వ వార్డు మెంబర్ గ భారీ మెజారిటీతో విజయం సాధించిన మెడవేణి పుష్పలతను, మద్దునూర్ వార్డు మెంబర్ ఆకుల రాజును రామ్ సుధాకర్ రావు శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో వారు ముందుండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.విద్యార్థికి ఆర్థిక సాయంగ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రమాదవశాత్తు జారిపడి, రెండు చోట్ల చేయి విరిగి సర్జరీ చేయించుకున్న విద్యార్థి చేనవెని నిహాల్ ని సుధాకర్ రావు పరామర్శించారు. బాలుడి కుటుంబ పరిస్థితిని తెలుసుకొని, హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 5,000 రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేసి తన ఉదారతను చాటుకున్నారు.కుటుంబాలకు పరామర్శగ్రామంలో కొల అంజన్న తండ్రి ఇటీవల గుండెపోటుతో మరణించిన కోలా లచ్చన్న కుటుంబాన్ని రామ్ సుధాకర్ రావు పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అదేవిధంగా, బీజేపీ కార్యకర్త దీటి లక్ష్మణ్ తాత దిటిఎల్లయ్య మరణించడంతో వారి నివాసానికి వెళ్లి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మంచే రాజేష్, జాతీయ జనతా పార్టీ బుగ్గారం మండల అధ్యక్షులు మెడవేణి శ్రీధర్, మండల కార్యదర్శి ఆకుల రాజు, కోలా సంతోష్, మల్లేష్, జేకుల రవి, నరేష్ మరియు ఇతర బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల అవసరాలకు రుణాలు అందించాలి

- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్






చర్చ, కరీంనగర్ ప్రతినిధి:– రైతుల అవసరాలకు తగిన విధంగా బ్యాంకర్లు రుణాలు అందించాల్సిన అవసరం ఉందని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ (రెవెన్యూ) పేర్కొన్నారు. 2026 సంవత్సరానికి సంబంధించిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఖరారు చేయడంపై శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ ఆధ్వర్యంలో కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలకు సంబంధించిన జిల్లాస్థాయి సాంకేతిక కమిటీ (డిస్టిక్ లెవెల్ టెక్నికల్ కమిటీ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ కిరణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.రైతుల అవసరాలను ద ృష్టిలో ఉంచుకొని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ను బ్యాంకర్లు వివిధ శాఖల అధికారులు నిర?యించాలని లక్ష్మీ కిరణ్ సూచించారు. పంటల సాగులో పెరిగిన ఖర్చుల ద ృష్ట్యా గత సంవత్సరం కంటే సేల్ ఆఫ్ ఫైనాన్స్ ను కొంతవరకు పెంచాలని అభిప్రాయపడ్డారు వరి, పత్తి, మొక్కజొన్నతో పాటు గోధుమలు, కూరగాయలు చిరు, త ృణధాన్యాలు, జొన్న రాగులు పంటలకు అధిక రుణ పరిమితినీ కల్పించాలని సూచించారు. సమావేశంలో జిల్లా అధికారులు తమ అభిప్రాయాలను వెల్లడించగా, రైతులకు రుణాల మంజూరు, ఫైనాన్సింగ్ విధానం తదితర అంశాలపై సుదీరంగా చర్చించారు. ఆయా పంటలకు సంబంధించి పంటల సాగులో పెట్టుబడులు ఆదాయముతో పాటు వివిధ అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందులో 20 మంది రైతులు పాల్గొని సేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచే అంశంపై వారి అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సమావేశంలో డీసీసీబీ సీఈఓ సత్యనారాయణ రావు, కరీంనగర్ ఎల్డిఎం ఆంజనేయులు, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల నాబార్డ్ అధికారులు, వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య శాఖ అధికారులు, కేడిసిసిబి అధికారులు, బ్యాంకర్లు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టిసిఎన్జీవోస్ (కో–ఆపరేటివ్ డిపార్ట్మెంట్) జిల్లా సంఘం ఎన్నికలు ఏకగ్రీవం




చర్చ, కరీంనగర్ ప్రతినిధి:– కరీంనగర్ కో–ఆపరేటివ్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న కరీంనగర్ జిల్లా టిసిఎన్జీవోస్ (కో–ఆపరేటివ్ డిపార్ట్మెంట్) ఉద్యోగుల సంఘం ఎన్నికలు స్థానిక టీఎన్జీవోల సంఘం భవనంలో ఏకగ్రీవంగా నిర్వహించారు. ఉద్యోగుల మధ్య ఐక్యత, సమన్వయం పెంపొందించడం, ప్రభుత్వ విధానాల అమలులో మరింత బలోపేతంగా పనిచేయడమే సంఘం ప్రధాన ఉద్దేశమని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా టీఎన్జీవోల సంఘం కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి బాధ్యతలు నిర్వర్తించగా, ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ప్రజాస్వామ్యబద్ధంగా, ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా ప్రశాంతంగా పూర్తయ్యాయి.
సంఘంఅధ్యక్షులుగా సర్దార్ ప్రీత్ పాల్ సింగ్,కార్యదర్శిగా సల్వాజి తిరుమల్ రావు,సహాధ్యక్షులుగా రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ, కో–ఆపరేటివ్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల సమస్యలను టీఎన్జీవోల సంఘం ద్వారా ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లడం, ఉద్యోగ భద్రత, పదోన్నతులు, పని పరిస్థితుల మెరుగుదల కోసం నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు సర్దార్ హర్మిందర్ సింగ్, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు జలాలొద్దీన్ అక్బర్ హాజరై నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. టిసిఎన్జీవోస్ సంఘం ఉద్యోగుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, రాష్ట్ర స్థాయిలో టీఎన్జీవోల సంఘంతో కలిసి సమర్థవంతంగా పనిచేస్తోందని పేర్కొన్నారు.ఎన్నికలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. సేవకులే నిజమైన నాయకులని, నాయకుడి కోసం ఎదురు చూడాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. బాధ్యత తీసుకుని పనిచేస్తే మనమే నాయకులమవుతామని అన్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తూ అధికారులకు ఉద్యోగులకు మధ్య సమన్వయం పరుస్తూ ముందుకు నడవాలన్నారు.

# రైతు సంఘం పోరాటం తోనే గ్రామాల వారిగా యూరియా

- కలెక్టర్ నిరయంతో రైతు సంఘం హర్షం
- యూరియా సరఫరా కేంద్రాలను నేరుగా పర్యవేక్షణ చేసిన కలెక్టర్, సిపి క ృషి అభినందనీయం
- జిల్లా రైతు సంఘం కార్యదర్శి, బొంతు రాంబాబు.



చర్చ: వైరా :యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను ద ృష్టిలో పెట్టుకొని గ్రామాల వారీగా యూరియాను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేయడంతో ఖమ్మం జిల్లా కలెక్టర్ చొరవ తో ప్రభుత్వం గ్రామాల వారీగా యూరియా పంపిణీకి రంగం సిద్ధం చేసినట్లు రాంబాబు తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న చర్యలు హర్షించదగ్గ విషయమని జిల్లా రైతు సంఘం కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ప్రస్తుతం మొక్కజొన్న, తో పాటు రబీకి యూరియా ఎరువు అవసరం పడటంతో రైతులు మండల కేంద్రంలో సొసైటీల వద్ద, ప్రైవేట్ షాపుల దగ్గర బారులు తీరవలసిన పరిస్థితి ఉందని, రైతులు ఇబ్బందుల్లో ద ృష్టిలో ఉంచుకొని రైతు సంఘం తో పాటు అఖిలపక్ష రైతు సంఘం నాయకులు కలిసి సమస్యను జిల్లా కలెక్టర్ ద ృష్టికి తీసుకెళ్లడంతో పరిష్కారానికి చొరవ చూపడంతో జిల్లా రైతు సంఘం తరపున కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. ద
ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీసు కమిషనర్ సునీల్ దత్ మండల, గ్రామాల్లో స్వయం గా శుక్రవారం పర్యటించి రైతులకు యూరియా సరఫరా లో సమస్యలు పరిష్కారం చేయటం
అభినందనీయం అన్నారు.

## స్కూటీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు.. దంపతులు అక్కడికక్కడే మృతి




ముసారాంబాగ్ : ఆర్టీసీ బస్సు స్కూటీని ఢీకొట్టిన ఘటనలో దంపతులు అక్కడికక్కడే మృతిచెందారు. బస్సు ఢీకొట్టడంతో స్కూటీ బస్సువైపునకే పడిపోయింది. దాంతో బస్సుకు తగిలి ఇద్దరి తలలకు తీవ్ర గాయాలవడంతో ప్రాణాలు కోల్పోయారు. హైదరాబాద్ నగరంలోని ముసారాంబాగ్ ప్రాంతంలో గత రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టానికి తరలించారు.వివరాల్లోకి వెళ్తే.. తిరుపతిరావు, వెంకటమ్మ దంపతులు మలక్‌పేట్ ప్రాంతంలో ఉంటున్న తమ కూతురిని చూసేందుకు సూర్యాపేట నుంచి వచ్చారు. గురువారం రాత్రి స్కూటీపై బయటకు వెళ్లారు. ఈ క్రమంలో మూసారాంబాగ్ హైటెక్ గార్డెన్ సమీపంలో.. వారు ప్రయాణిస్తున్న స్కూటీని దిల్?సుఖ్?నగర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది.

## గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఆందోళన



హైదరాబాద్ : స్పీకర్ గడ్డం ప్రసాద్ ఏకపక్ష వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు. అసెంబ్లీ నుంచి గన్‌పార్క్ వద్దకు కాలినకడన వచ్చిన ఎమ్మెల్యేలు ఆందోళన చేపట్టారు. స్పీకర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇదేమీ రాజ్యం.. దొంగల రాజ్యం దోపిడీ రాజ్యం అంటూ నినాదాలు చేశారు. ఇది శాసనసభనా? గాంధీ భవనా అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అంతకుముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో మూసీ సుందరీకరణ అంశంపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కొందరు కడుపులో విషం తగ్గించుకుంటే మంచిదని వ్యాఖ్యానించారు. దీనిపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. సీఎం వ్యాఖ్యలపై చర్చించేందుకు సమయం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు. కానీ అందుకు స్పీకర్ నిరాకరించడంతో బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు.

## కొండగట్టు ఆలయ అభివృద్ధి పనులు వెంటనే పునరుద్ధరించండి: ఎల్.రమణ



కొండగట్టు :ఉత్తర తెలంగాణలో అతిపెద్ద దేవాలయం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్.రమణ అన్నారు. రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ.. యాదాద్రి ఆలయం మాదిరిగానే వేములవాడ, కొండగట్టు ఆలయాలను అభివృద్ధి చేయాలని కేసీఆర్ భావించారని తెలిపారు. అందుకే ఆలయ అభివృద్ధికి రూ.100 కోట్లు మంజూరు చేస్తూ జీవో కూడా ఇచ్చారని గుర్తుచేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కొండగట్టు ఆలయ పనులను నిలిపివేసిందని విమర్శించారు. ఈ జీవో నిలుపుదలపై సమీక్ష చేశారా లేదా అని ఆయన ప్రశ్నించారు. కొండగట్టు ఆలయ పరిధిలోకి 600 ఎకరాల భూమిని తెచ్చారని.. కానీ ప్రొసీడింగ్స్ అమలు చేయడం లేదని ఎల్.రమణ తెలిపారు. ఘాట్ రోడ్డు నిర్మాణం, పలు అభివృద్ధి పనుల కోసం రూ.500 కోట్లు ఇస్తామని కేసీఆర్ చెప్పారని అన్నారు. ఆ పనులను వెంటనే పునరుద్ధరించాలని కోరారు.

## సీఎం వ్యాఖలకు నిరసన.. అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వాకౌట్




హైదరాబాద్ :బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ వాకౌట్ చేశారు. రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మూసీ సుందరీకరణపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ప్రతిపక్ష, అధికార కాంగ్రెస్ పార్టీ మధ్య మాటల యుద్ధం జరిగింది.ముందుగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. మూసీ సుందరీకరణ పనుల పేరుతో పేదల ఇండ్లను కూల్చివేస్తే బీఆర్ఎస్ ఊరుకోదని హరీశ్‌రావు హెచ్చరించారు. అవసరమైతే బుల్డోజర్ల కింద పడుకుని కూల్చివేతలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. మూసీ సుందరీకరణకు అసలు బడ్జెట్ ఎంత? దానికి ఎక్కడి నుంచి డబ్బులు తీసుకొస్తున్నారని ప్రశ్నించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కొందరు కడుపులో విషం తగ్గించుకుంటే మంచిదని వ్యాఖ్యానించారు. దీనిపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది.
మూసీ ప్రక్షాళనను హరీశ్‌రావు వ్యతిరేకించలేదని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళన విషయంలో ఎలా ముందుకెళ్తారని అడిగారని వివరించారు. మా సభ్యులు ముఖ్యమంత్రిని కించపరిచినట్లు మాట్లాడలేదని స్పష్టం చేశారు. ప్రశ్నోత్తరాలకు ఇంత సమయం వద్దని.. స్వల్పకాలిక చర్చ చేపట్టాలని కోరామని తెలిపారు. దీనికే ముఖ్యమంత్రికి అంత అక్కసు ఎందుకని ప్రశ్నించారు. అయితే ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై మాట్లాడేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు స్పీకర్ తగినంత సమయం ఇవ్వలేదు. దీనికి నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు.

## మూసీ, ఈసా ఇప్పుడు నదులు కావు.. సీవరేజ్ ప్లాంట్లు: అక్బరుద్దీన్ ఒవైసీ




వికారాబాద్ :మూసీ ప్రక్షాళనతో నిరుపేదల బతుకులు చితికిపోవద్దని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ అన్నారు. అసలు మూసీ ప్రక్షాళన ఎక్కడి నుంచి ఎక్కడి వరకు చేస్తారని ప్రశ్నించారు. వికారాబాద్ నుంచి గండిపేట వరకు ప్లాన్స్ ఏంటో చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మూసీ ప్రక్షాళనపై జరిగిన చర్చలో అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ.. మూసీ ప్రక్షాళన వికారాబాద్ నుంచి చేస్తారా మధ్యలో నుంచి చేస్తారా అని ప్రశ్నించారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ క్యాచ్‌మెంట్ ఏరియా ఎంత ఉందని అడిగారు. ప్రపంచంలో కాలుష్యంలో మూసీ 8వ స్థానంలో ఉందని తెలిపారు.మూసీ ఈసా నదులు కావు.. అవి ఇప్పుడు సీవరేజ్ ప్లాంట్లు అని అక్బరుద్దీన్ విమర్శించారు. నగరంలోని మురుగు అంతా మూసీ నదిలోకే వెళ్తోందని తెలిపారు. గండిపేట జలాశయంలో కూడా మురుగు నీరు కలుస్తుందని అన్నారు. దశాబ్దాల కింద నిర్మించిన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లో పూడిక తీసి, వాటి సామర్థ్యం పెంచాలని కోరారు. నీటి నిల్వ సామర్థ్యం పెంచితే గోదావరి జలాలను తరలించవచ్చని తెలిపారు. చార్మినార్ వద్ద మూడేళ్ల

# టెన్త్ విద్యార్థులారా బి అటెంటివ్ జాగో



ఈ విద్యా సంవత్సరం (2025-26) లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను రాయబోవుచున్న విద్యార్థినీ విద్యార్థులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. అందరం నూతన సంవత్సరంలో ప్రవేశించాం. పాతవి గతించి ఇక కొత్తవి ప్రారంభం. ఈ విద్యా సంవత్సరంలో ఆయా పరీక్షలను ఎదుర్కొనే విద్యార్థులందరూ జనవరి నెల నుంచే సిద్ధం కావాలి. ఏ కోర్సుల ప్రాముఖ్యతలు వాటికి ఉన్నా, పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు మాత్రం ప్రత్యేకత ఉంటుంది. ఎలాగంటే, ప్రతి విద్యార్థి తన జీవితంలో మొదటిసారి రాసే పబ్లిక్ పరీక్షలు ఎస్ఎస్సి పరీక్షలే. దేన్నైనా, దేనిలోనైనా మొదటగా గమనించేది పదవ తరగతి పాస్ సర్టిఫికెట్ నే. అంతేకాకుండా, పదవ తరగతి అర్హతతో పలు ఉద్యోగాలకు సైతం అర్హత సాధించే అవకాశాలు ఉన్నాయి. అందుచే విద్యార్థి దశలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు కీలకమైనవిగా చెప్పవచ్చు. ఈ మేరకు నేటి నుంచే స్పష్టమైన ప్రణాళికతో, క్రమ పద్ధతి ప్రకారం పరీక్షలకు సిద్ధపడితే చక్కని ఫలితాలను సాధించవచ్చు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి పబ్లిక్ పరీక్షల తేదీలను ప్రకటించింది. ఈసారి ప్రత్యేక శైలిలో ఈ పరీక్షలను నిర్వహించనుంది. మొత్తం ఏడు సబ్జెక్టు పేపర్లతో మార్చి 14న ప్రారంభమయ్యే ఈ పరీక్షలు ఏప్రిల్ 13తో సాధారణ, ఏప్రిల్ 16 తో ఒకేషనల్ పరీక్షలతో పూర్తి కానున్నాయి. నిరీ?త తేదీలలో ఉదయం 9:30 గం౦ఎలకు పరీక్షలు ప్రారంభించనున్నారు. ఒక్కో సబ్జెక్టు పరీక్షకు మధ్య వ్యవధి ఇవ్వబడింది. ఒకసారి పరీక్ష టైం టేబుల్ నోటిఫికేషన్ ను పరిశీలించండి. పరీక్ష నిర్వహణ విధానాలు, సమయం, టైం టేబుల్, పార్ట్ “ఏ” మరియు పార్ట్ “బి” ల గూర్చి ఉపాధ్యాయుల ద్వారా పూర్తి విషయాలను గ్రహించండి. చదవడం, నేర్చుకోవడం అనేవి చాలా గొప్ప ప్రభావాన్ని చూపే అంశాలు. వాటిని కడవరకు కలిగి ఉండండి. తద్వారా ఉత్తమ భవిష్యత్తులను స్వంతం చేసుకోండి.ఇక ఇప్పటి నుండి మీ ఫైనల్ పరీక్షలకు సుమారుగ ఇంకా వందరోజుల వ్యవధి ఉంది. ఇప్పటి నుంచైనా ఇష్టపడుతూ కష్టపడి చదివితే బ్రహ్మాండమైన ఫలితాలను స్వంతం చేసుకోవచ్చు. గంభీరమైన ఫలితాలు కాదు గుణాత్మకమైన ఫలితాలు అవసరం. మొదట పరీక్ష నిర్వహణ విధానాల పట్ల, ప్రశ్న పత్ర శైలి పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి. దీన్నికై ప్రభుత్వం మాదిరి పరీక్షలను, ప్రీఫైనల్ పరీక్షలను నిర్వహించనున్నది. ఈ చివరి దశలో పదవ తరగతి విద్యార్థులంతా క్రమంగా రోజు పాఠశాలకు హాజరవుతూ సబ్జెక్టు విషయాలపై మరింత అవగాహన పెంచుకోవాలి. దీనికై 3”పి” ఫార్ములాను ఉపయోగించండి. అవే ప్లానింగ్, ప్రిపరేషన్, ప్రజెంటేషన్. 1) ప్లానింగ్ :- చదివే అంశాలను, సబ్జెక్టులను తేదీల వారీగా విభజిస్తూ, వాటి కేటాయింపు చేస్తూ చక్కగా ప్లానింగ్ చేసుకోవాలి. పట్టిక తయారు చేసుకుంటూ ఆయా సబ్జెక్టుల గాఢత, ముఖ్యతను అనుసరిస్తూ ప్రణాళికను పక్కగా సిద్ధం చేసుకోవాలి. దాన్ని తూచా ఆచరించాలి, పాటించాలి.
2) ప్రిపరేషన్:- చేసుకున్న ప్లానింగ్ ప్రకారం, సమయపాలన పాటిస్తూ, స్థిరమైన లక్ష్యాలను ఎప్పటికప్పుడు ఏర్పాటు చేసుకుంటూ శ్రద్ధగా ప్రిపేర్ కావాలి. ప్రిపరేషన్ లో రాజీ పడవద్దు. ఏకాగ్రత ముఖ్యం. 3) ప్రజెంటేషన్:- ప్లానింగ్ ప్రకారం ప్రిపేర్ అయిన విషయాలను చక్కగా ప్రజెంట్ చేసేలా కసరత్తు చేయాలి. ప్రిపేర్ కావడం ఒక ఎత్తు అయితే చక్కగా ప్రజెంట్ చేయడం మరో ఎత్తు అవుతుంది. ఎంత చదివాం, అంతా చదివాం అనేది ముఖ్యం కానే కాదు, చదివిన విషయాలను ఎలా ప్రజెంట్ చేశామన్నదే ముఖ్యం. అందుచే ఈ దిగువ పేర్కొన్న ముఖ్య విషయాలను శ్రద్ధగా గమనించి ఆచరించండి. ఆచరిస్తే బ్రహ్మాండమైన విజయాలు మీ స్వంతం అవుతాయి. అన్ని రకాల పరీక్షల సిద్ధపాటుకు ఈ 3”పి” ఫార్ములా బహుగా ఉపకరిస్తుంది. (1)ప్రస్తుత విధానంలో ప్రశ్నలను నేరుగా అడగరు. అందుచే సబ్జెక్టు విషయాలను పూర్తిగా అవగాహన చేసుకుంటూ, స్వయంగా అన్వయించుకుంటూ చక్కని విషయ విశ్లేషణ సామర్థ్యాలను పెంపొందించుకోవాలి. (మా కాలంలో మేము ఇదే రీతుల్లో చదవబట్టే చదువుల్లో రాణించాం.)(2) ప్రతి సబ్జెక్టు, పేపర్ సిలబస్ ,ప్రశ్నపత్రశైలి, ప్రశ్నలు అడగబోయే విధానాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి. (గతంలోని ప్రశ్నపత్రాలను నిశితంగా గమనించండి.) (3) సమయం ఉంది కావున ప్రతి సబ్జెక్టులోని అన్ని అంశాల పట్ల పూర్తి అవగాహన కలిగి వుండవలెను. సబ్జెక్టు మీద పట్టు కేవలం ఈ పరీక్షలకే కాదు, రాబోవు కాలంలో రాసే పోటీ పరీక్షలకు కూడా ప్రాథమికంగా ఉపయోగపడుతుంది.(4) మాదిరి ప్రశ్నా పత్రాలను, వెయిటేజీ, బ్లూ ప్రింట్లను గమనిస్తూ ప్రశ్నపత్ర శైలి పట్ల పూర్తి అవగాహన కలిగి వుండవలెను. (5) సాధారణంగా ఆంగ్లం, గణితం, భౌతిక శాస్త్రం ఇవంటే కాస్త ఇబ్బందిగా కొందరు ఫీలవుతుంటారు. అయితే ఆయా సబ్జెక్టు విషయాల ప్రాథమిక అంశాలను, మూలాలను విశ్లేషిస్తూ స్వయంగా అన్వయించుకుంటూ చదివితే సులభతరంగా ఉంటూ, కలకాలం గుర్తుండిపోతాయి. సులభమైపోతాయి. (6) ఇక సుమారు వంద రోజులే. పరీక్షల సీజన్ మొదలైంది కావున సెల్‌ఫోన్ల కు సినిమాలకు, టీవిలకు, దూరంగా ఉండాలి. చదువు పైనే మీ పూర్తి దృష్టి సారించాలి.
(7) ఉదయపు వేళలు చదివేందుకు అణువుగా, ప్రశాంతంగా ఉంటాయి. కావున రోజు పెందలకడనే లేచి, చేసుకున్న ప్లానింగ్ ప్రకారం సిద్ధం కావాలి. రోజు ఏం చదివింది, డైరీ రూపంలో రాయడం ఉపయుక్తం. ఏదేని సందేహాలు, సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే నోట్ చేసుకొని ఉపాధ్యాయుల ద్వారా వాటిని నివృత్తి చేసుకోవాలి. పెందలకడ లేచినవారు అందరూ దాదాపు ప్రయోజకులవుతారు. పెద్దలు చెప్పిన సత్యం ఇది.
(8) బృంద సిద్ధపాటు మంచిది, ఒక విషయాన్ని ఉప ఖండాలు /టాపిక్లు గా విభజించి, ఒక్కో విషయాన్ని ఒక్కొక్కరు చదువుతూ తదుపరి అందరూ బృందంగా ఏర్పడి సమీక్ష చేస్తే విషయాలు విశ్లేషణాత్మకంగా అవగతమవుతుంటాయి. ఇక వాటిని మరువరు. (9) పరీక్షల సీజన్లో ఆరోగ్య సంరక్షణ ముఖ్యం, చక్కని సమతుల్య ఆహారాన్ని సమయానుకూలంగా స్వీకరిస్తూ, నిద్రలేమి లేకుండా, మీ ఆరోగ్యాన్ని సంరక్షించుకునేలా సకల చర్యలు తీసుకోవాలి. నిర్లక్ష్యం కూడదు. (10) అన్ని సబ్జెక్టుల్లో ముఖ్యాంశాలను గుర్తించి వాటిని ప్రత్యేక నోట్సుల్లో నోట్ చేసుకుంటే అట్టి నోట్స్ అన్ని పరీక్షల్లో ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ప్రశ్నల పై, ప్రశ్న పత్రం పై అవగాహన పెంచుకుంటూ, మొదట సాంతంగా ప్రశ్నా పత్రాన్ని పూర్తిగా చదివి, అర్థం చేసుకున్న అనంతరం మొదట చక్కగా ప్రజెంట్ చేయగలం అనే ప్రశ్నలను గుర్తించి చక్కని దస్తూరితో అన్ని జవాబులను రాయాలి. (ఫస్ట్ ఇంప్రెషన్ ఇస్ ది బెస్ట్ కావున) ఇక అన్ని అవకాశాలు ఊరికే రావు, వచ్చిన అవకా శాలను వదులుకోకుండా వాటిని చక్కగా ఉపయోగించుకునే వారే తెలివైనోరు. క్రమశిక్షణ, పట్టుదల, ఏకాగ్రత, శ్రమించే తత్వంతో చదివితే విజయం మీ స్వంతం అవుతుంది. ఎవరి భవిష్యత్తులకు వారే జవాబుదారులనే సత్యాన్ని గ్రహిస్తూ నిజాయితీగ శ్రమించాలి. శ్రమయేవ జయతే! కదా! చదువు ద్వారా పొందిన జ్ఞానం ఎప్పటికీ వృధా కాదు. చదవటం ద్వారా మీ విజ్ఞాన పరిధుల్ని విస్తృతం చేసుకుంటూ అన్నింటా మంచి ఫలితాలు సాధించాలనే దృఢ సంకల్పంతో కృషి చేయాలి. సాధించాలనే మనోభావన మంచి ఫలితాలనిస్తుంది. సో, విద్యార్థులూ గమనించండి. పాటించండి. ఆల్ ది బెస్ట్



డాక్టర్ ఎం. ప్రభుదయాల్, కొత్తగూడెం
పూర్వ ప్రిన్సిపాల్, గిరిజన విద్యా కళాశాల, భద్రాచలం
మాజీ సెనేట్ మెంబర్, కాకతీయ యూనివర్సిటీ
జీవిత సభ్యుడు, ఐఏటిఈ.

# వస్త్రధారణ వ్యక్తి స్వేచ్ఛనే “ కాని,”కార్పోరేట్ కల్చర్ కావద్దు”

“ఆకు కట్టిన”, కోక కట్టిన”, దోచిన కాడికి దాచటందుకే “!అంటారు. వస్త్రధారణ సామాజిక సాంస్కృతికి అద్దం పడుతుంది. శ్రమ ద్వారా సాంకేతికతతోపాటుగా వస్త్రధారణ కూడా పరిణామం చెందింది.దాదాపు 1,70,000 సంవత్సరాల క్రితం శరీర రక్షణకు జంతువుల చర్మాన్ని ధరించారనే అంచనా ఉంది.దీనికి ముందుగడ్డి,ఆకులను కూడా ధరించారు.ఈజిప్ట్ లోని కైరోకుదక్షిణంగా ఉన్న తారాన్ అనే ప్రదేశంలోని సమాధిలో నారతో నేసిన వస్త్రం లభించింది.ఇది క్రీస్తు పూర్వం 3,482 నుండి 3,102 మధ్య కాలంలో తయారు చేసి ఉండవచ్చునని పురావస్తు శాస్త్రవేత్త “సర్ ఫ్లిండర్స్ పెట్రీ “1913 లో ప్రకటించాడు. క్రీస్తు పూర్వం 4వ, శతాబ్దంలో “మెరోయ్ లో పత్తి సాగు,స్పిన్నింగ్ చేయడం మొదలైనట్లుగా తెలుస్తుంది. ఈ విషయానికి ఆక్సుమైట్ రాజు ఎజానా తన శాసనంలో మెరోయ్ లో తన ప్రాంతాన్నిస్వాధీనం చేసుకున్న సమయంలో పత్తి పంటలనుధ్వంసం చేసినట్లు పేర్కొన్నాడు.భారత్ లో కూడా క్రీస్తుపూర్వం 5-4 శతాబ్దంలో పత్తితో సింధు నాగరికులు పత్తిని వడికి గుడ్డలను నేచినట్లుగా తెలుస్తుంది. ఈ విషయాన్ని భారత్ పై దండెత్తిన అలెగ్జాండర్ సమకాలీకుడైన మెగస్తనీస్ సెల్యుకస్కు భారత్ లో ఉన్ని పెరుగుతుందని తన ఇండికా గ్రంథంలో రాశాడు.ఇంకా హరప్పా కాలంలోనే క్రీస్తుపూర్వం 2800 నుండి 1800 మధ్యన సింధు నాగరికతలో స్త్రీలు చీరలను ధరించినట్లుగా అంచనాలు ఉన్నవి.అనేక దశల పరిణామ క్రమంలో కోతి నుండి మానవుడుగా పరిణతి చెందాడు.
డయోపిథెకస్, ఆస్ట్రలోపిథెకస్, హెూమోహాబిలిస్,
హెూమోఎరక్టస్ వంటి వివిధ దశలలో మనుషులుగా ఎదిగారు.దుస్తులను,వస్త్రాలంకరణల విధానాలు,
శైలి,రీతి,బట్టలను ఎంచుకునే తీరు,ప్రత్యేక సందరాలు సంస్కృతికి అనుగుణంగా మారుతూ వచ్చాయి.మనుషులు కూడా తమ జీవితకాలంలోశిశువుగా,బాల్యంగా,యవ్వనంగా, కౌమారంగా,
వయోజనంగా, వృద్ధాప్యంగా జీవించుచున్నారు.
సామాన్యంగా ప్రపంచంలో మనుషుల వయస్సు, సంస్కృతి,సామాజికం,సాంప్రదాయం,వాతావరణం,
ఆర్థిక స్థితి,భౌతికత,శాస్త్రీయత,విద్య,అవిద్యతలకు అనుగుణంగా వస్త్రాలంకరణలను ధరిస్తున్నారు.అలాగే జీవన విధానం,నమ్మకాలు,విలువలు,ఆచారాలు,కళలు,భాష,ఆహారపు అలవాట్లలో భాగంగా వస్త్రాధారణ సాగుతుంది.డ్రెస్ కోడ్,
ప్రామాణిక,ఏకరూప వస్త్రాలంకరణ విధానం కూడా ఉంది.పాశ్చాత్య సంస్కృతిలో వస్త్రాలంకరణలో లింగ బేధం అంతగా ఉండదు. కాని మెజారిటీ దేశాలలో షర్టులు, కుర్తా,పైజామా, షేర్వాని, దోతి, లుంగి,చురీదార్, ప్యాంట్,ఆఫ్ షర్టు,స్కర్టులు, చీర,బ్లౌస్,సల్వార్ కమీజ్,కుర్తీ, హిజాబ్ మొదలగునవి ధరించుచున్నారు.7 నుండి 9వ,శతాబ్దంలలో యూరోపియన్ రాయల్టీ,ప్రభువులు ఇతర వ్యక్తులనుండి తమ ప్రత్యేకతను ప్రదర్శించుకోవడానికి డ్రెస్‌కోడ్ ను పెట్టారు.1969 లో యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా సుప్రీం కోర్టు స్కూల్ డ్రెస్ కోడ్ లా పెట్టింది.బ్రిటీష్ వలస పాలనలో చేనేత ,స్వదేశీ వస్త్రాలను, ధరించాలనే సంకల్పంతో 1905 ఆగస్టు 7న భారత్ లో “స్వదేశీ ఉద్యమం ప్రారంభమైంది.ఇప్పుడు దాదాపు ప్రపంచ మంతటా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో,కోర్టులలో,విద్యాలయాల్లో డ్రెస్ కోడ్ అమల వు తున్నది. కాని సాంఘిక,సామాజిక, సాంస్కృతిక,సాంప్రదాయ,జీవితాల వస్త్రాలంకరణలో మాత్రం వ్యక్తిగత స్వేఛ ఉంది.అయినప్పటికీ వస్త్రాలంకరణలలో లింగ బేధం లేకుండా బిన్నాభిప్రాయాలు ఉన్నవి.చినిగిన రంధ్రాలున్న ప్యాంట్ ను ధరించిన యువకులను చూసి దిక్కుమాలిన ప్యాషన్ అని మానసికంగా బాధపడుతున్న వారు ఉన్నారు.ప్యాంట్, షర్ట్,సల్వార్ కమీజ్ వస్త్రాలంకరణపై పెద్దగా స్పందనలు వ్యక్తం కావు. కాని చీర,బ్లౌస్ లపై అనేకమైన ఉదంతాలు తెరమీదకు వచ్చి చర్చలు జరుగుచున్నవి.మనుషులు సరియైన భావాలను శ్రమనుండి అలవర్చుకున్నారు.నాలుగు కాళ్ల జంతువు నుండి మనిషిగా పరిణామం చెందడం,అవయవాలు,
మెదడు, మేధస్సు ఆలోచనల కొనసాగింపుతో
కృత్రిమ/సాంకేతిక శ్రమను ఆవిష్కరించుకున్నారు.
అలాగే సంపదను, ఉత్పత్తి,ఉత్పాదకతలను పోగు చేసుకున్నారు. కాని తోటి మనుషులకు కనీస విద్య,వైద్యం, ఉపాధి,వసతితో జీవించడానికి కావలసిన సంపద వికేంద్రీకరణకు ససేమిరా అంటున్నారు.దానికి కులం,మతం,ప్రాంతం,దేశం,
సాంప్రదాయాలు, సాంస్కృతి,లింగం,యోగ్యత ఖర్మ,స్వర్గం,నరకం లాంటి అస్త్రాలతో రాజకీయం
చేస్తున్నారు.అందులో భాగంగానే సినిమా ప్రమోషన్ వేదికపై సినీ హీరో స్త్రీని ఉద్దేశించి ప్రసంగించాడు. చీరలోనే అందంగా ఉంటారని, కాని శరీర అవయవాలు కనిపించే రీతిలో వస్త్రధారణ చేసుకుంటున్నారని వ్యక్తం చేశాడు.దానికి మీడియా విపరీతమైన ప్రాముఖ్యతను ఇవ్వడం వలన తెలుగు
నేలపై చర్చకు దారి తీసింది.దీనికి ముందు అనేక సినిమాలలో స్త్రీల మనోభావాలను దెబ్బతీసే విధంగా
అశ్లీల దృశ్యాలు,పాటలు,మాటలు వచ్చినప్పటికీ ప్రభుత్వ సౌజన్యంతో సాగుతున్న సెన్సార్ బోర్డుగాని,
స్త్రీల ఉన్నతికి తోడ్పడుతున్నామని చెప్పుకుంటున్న
సంస్థలు గాని అభ్యంతరం చెప్ప లేదు.మహిళల
వస్త్రధారణతో వ్యక్తిత్వాన్ని అంచనా వేయడం రాజ్యాంగ సూర్తికి విరుద్ధం. తెలంగాణ మహిళా కమీషన్ చట్టం 1998 సెక్షన్ 16(1)(బి) ప్రకారం విచారించే అవకాశం ఉంది.అలాగే సహజ న్యాయ విధానం ప్రకారం వ్యక్తిత్వవికాసాలను గౌరవించాలి.
“నేషనల్ క్రైమ్ బ్యూరో డేటాను పార్లమెంటులో కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ సమర్పించిన వివరాల ప్రకారం 18 ఏండ్ల వయస్సు పైబడిన మహిళలు 10,61,648 మంది,18 ఏండ్ల లోపు బాలికలు 2,51,430 మంది కనిపించకుండా పోయారు.అలాగే 2021 నివేదిక ప్రకారం 31,677 అత్యాచార కేసులు,2020 లో28,046 కేసులు,2019 లో 32,033 కేసులు నమోదు అయ్యాయని చెప్పిన లెక్కల తీవ్రతపై సమాజం ఎందుకు సమీక్షించడం లేదో అందరూఆలోచించాలి. అభివృద్ధిలో సగభాగం స్త్రీలు పాలు పంచుకుంటున్నారు. కాబట్టి సమాజం, సాంస్కృతి,
ఆచారాలు, సాంప్రదాయాలు,ప్రజాస్వామ్యం,చట్టాలు
స్త్రీలపై జరుగుచున్న వివక్షతలపై కూడా స్పందించాలి. స్త్రీల అభ్యున్నతికి,సామాజిక హెూదాకు
కావలసిన పరిష్కార ఆవిష్కరణల సమీక్షలలో
భాగస్వామ్యం కావాలి.లింగ బేధం లేకుండా శ్రమ ప్రవృత్తి,శ్రమైక జీవన విధానంతో కూడిన వస్త్రధారణను అందరూ ఆచరించి గౌరవించాలి.
అప్పుడే సమాజ వికాసం, అభివృద్ధి సాధ్యపడుతుంది.



మేరుగు రాజయ్య

## జేఎన్‌టీయూ హాస్టల్‌లో విద్యార్థి ఆత్మహత్య



**అమరావతి :** ఏపీలో మరో మరో విద్యార్థి ఆత్మహత్యచేసుకున్నాడు,. విజయనగరం జిల్లాలోని జేఎన్‌టీయూ గురజాడ వర్సిటీ విద్యార్థి ఆత్మహత్య కలకలం రేపుతుంది. రాత్రి వరకు అందరు విద్యార్థులతో కలిసి మెలసి ఉల్లాసంగా మెలిగిన ఉదయ్ వెంకట తేజ వర్సిటీ వసతిగ ృహంలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వర్సిటీలో ఈఈఈ రెండో సంవత్సరం చదువుతున్న వెంకట తేజ ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. వర్సిటీ అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు హాస్టల్‌కు చేరుకుని మ ృతదేహాన్ని పరిశీలించారు. హాస్టల్ వార్డెన్, సహచర విద్యార్థులతో పోలీసులు వివరాలు సేకరించారు. మ ృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేసి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వివరించారు.

## టీటీడీ ట్రస్టులకు రూ.20 లక్షల విరాళం



**తిరుమల :** టీటీడీ ఆధ్వర్యంలోని ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్ కు రూ.10 లక్షలు, బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని స్కీంకు రూ.10 లక్షలు చొప్పున విరాళం శుక్రవారం అందింది.హైదరాబాద్ కు చెందిన రైడాన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో వంగల హర్షవర్ధన్ రూ.10లక్షలు వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్ కు, గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ జాయింట్ డైరెక్టర్ నేలబొట్ల శుభ సౌజన్య రూ. 10 లక్షలు బాలాజీ
ఆరోగ్యం వరప్రసాదిని స్కీం కు డీడీలను అందజేశారు.ఈ మేరకు రూ. 20 లక్షల డీడీలను టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్. నాయుడుకు శుక్రవారం ఆ సంస్థల ప్రతినిధుల తరుపున తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ అందజేశారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిపై అచంచలమైన భక్తితో టీటీడీ ట్రస్టులకు భక్తులు విరాళాలు అందించడం పట్ల ఛైర్మన్ బీ ఆర్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రేమ వివాహం.. యువకుడిని స్తంభానికి కట్టేసి కొట్టిన యువతి బంధువులు



**ఏలూరు :** ప్రేమించి పెళ్లి చేసుకున్న యువకుడిని అతడి భార్య కుటుంబసభ్యులు స్తంభానికి కట్టేసి కొట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లాలోని ముసునూరులో ఈ దారుణ ఘటన జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. జిల్లాకు చెందిన సాయిచంద్ సాయి దుర్గ గత ఎనిమిదేండ్లుగా ప్రేమించుకుంటున్నారు. ఇటీవల సాయిదుర్గ తన ప్రేమ విషయాన్ని కుటుంబసభ్యులకు తెలియజేసింది.అయితే విషయం తెలుసుకున్న యువతి కుటుంబసభ్యులు ఆగ్రహం వ్యక్తంచేశారు. పెళ్లికి ససేమిరా అని చెప్పారు. దాంతో సాయిచంద్, సాయిదుర్గ రెండు రోజుల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. దాంతో మరింత ఆగ్రహానికి లోనైనా సాయిదుర్గ కుటుంబసభ్యులు సాయిచంద్‌పై దాడికి పాల్పడ్డారు. కాగా బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు సాయిదుర్గ కుటుంబసభ్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కోనసీమ జిల్లా కలెక్టర్‌కు తప్పిన పెను ప్రమాదం



**ఆత్రేయపురం :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్‌కు పెను ప్రమాదం తప్పింది. సంక్రాంతి సంబురాల్లో భాగంగా పడవ పోటీల నిర్వహణ సన్నాహకాలను పరిశీలించేందుకు వెళ్లిన కలెక్టర్ మహేశ్‌కుమార్.. అదుపు తప్పి నీటిలో పడిపోయారు. అక్కడే ఉన్న ఈతగాళ్లు ఆయన్ను రక్షించి, వేరే పడవలోకి ఎక్కించారు.సంక్రాంతి సంబురాల్లో భాగంగా ఆత్రేయపురం మండలం పులిదిండిలో పడవ పోటీలు నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నారు. వీటికి సంబంధించి ట్రయల్ రన్ పోటీలను శుక్రవారం ఉదయం నిర్వహించారు. ఈ ట్రయల్ రన్‌ను పర్యవేక్షించేందుకు జిల్లా కలెక్టర్ మహేశ్‌కుమార్ వెళ్లారు. ఈ క్రమంలోనే అదుపుతప్పిన ఆయన కాల్వలో పడిపోయారు. అక్కడ ఉన్న ఈతగాళ్లు వెంటనే అప్రమత్తమై కాల్వలో దూకి ఆయన్ను రక్షించారు. అనంతరం వేరే పడవలోకి ఎక్కించారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## 250 వీధికుక్కలకు విషమిచ్చి చంపిన పంచాయతీ కార్యదర్శి.. పోలీసులకు జంతు ప్రేమికుల ఫిర్యాదు



**ఎన్టీఆర్ జిల్లా:** ఎన్టీఆర్ జిల్లాలో దారుణం జరిగింది. జి.కొండూరు మండలం వెలగలేరు గ్రామంలోని 250 వీధికుక్కలకు పంచాయతీ కార్యదర్శి విషమిచ్చి హతమార్చాడు. డిసెంబర్ 27వ తేదీన జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వెలగలూరు మండలంతో వీధికుక్కల బెడద ఎక్కువగా ఉండేది. అయితే రెండు మూడు రోజులుగా వీధికుక్కలు అస్సలు కనిపించడం లేదు. దీంతో స్థానికులకు అనుమానం వచ్చింది. కుక్కలు కనిపించడం లేదని తెలిసిన జంతు సంరక్షణ ప్రతినిధులు.. ఆరా తీయగా.. అసలు విషయం తెలిసింది. దాదాపు 250 వీధికుక్కలను గ్రామ పంచాయతీ సిబ్బంది విషపూరితమైన ఇంజెక్షన్లు ఇచ్చి చంపేశారని.. అనంతరం ఎవరికీ తెలియకుండా వాటిని గ్రామ శివారులో గుంతలు తీసి పాతిపెట్టినట్లుగా తెలుసుకున్నారు.ఈ దారుణానికి సంబంధించిన ఆధారాలను సేకరించిన రత్న జంతుసేవా సంస్థ ప్రతినిధులు వెంటనే వెలగలేరు గ్రామ పంచాయతీ కార్యదర్శిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఈ నిర?యం తీసుకున్నారని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు మేరకు పంచాయతీ కార్యదర్శి, సంబంధిత సిబ్బందిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేపట్టారు.

## బొలెరోను ఢీకొన్న ఐచర్ వ్యాన్.. ఇద్దరు మృతి.. మరో ఇద్దరి పరిస్థితి విషమం




**సత్యసాయి జిల్లా :** సత్యసాయి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందారు. మడకశిర మండలం ఆగ్రంపల్లి సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున బోలెరో వాహనాన్ని ఐచర్ వ్యాన్ ఢీకొట్టింది.

## తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల వివాదం.. కేంద్రం కీలక నిరయం



**అమరావతి :** తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల వివాదం ఇంకా కొనసాగుతూనే ఉంది. విభజన తర్వాత అన్ని సమస్యలకు పరిష్కారం చూపిన కేంద్రం.. నీటి వివాదంలో మాత్రం ఆచితూచి అడు గులు వేస్తుంది. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో ఏర్పడిన తెలంగాణకు నీటి పంపకాల విషయంలో తేడా వస్తే వాటి పర్యవసానాలు ఎలా ఉంటాయో కేంద్రానికి బాగా తెలుసు. ఈ క్రమంలోనే జల వివాదాల పరిష్కారానికి జల్‌శక్తి శాఖ శుక్రవారం కీలక ఉత్తర్వులు జారీ చేసింది
నదీ జలాల వివాదాల పరిష్కారానికి కేంద్రం కీలక నిరయం తీసుకుంది. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల వివాదాషాల పరిష్కారానికి కేంద్ర జల సంఘం ఛైర్మన్ నేత ృత్వంలో కమిటీ ఏర్పాటు చేసింది. కమిటీలో సభ్యులుగా క ృష్ణా-గోదావరి బోర్డుల ఛైర్మన్లు, ఎన్‌డబ్ల్యూడీఏ చీఫ్ ఇంజనీర్, సీడబ్ల్యూసీ చీఫ్ ఇంజనీర్ సభ్యులుగా ఉన్నారు. రెండు రాష్ట్రాల జల వనరుల శాఖ ఉన్నతాధికారులకు కూడా ఇందులో స్థానం కల్పించారు. కమిటీలో ఏపీ నుంచి నలుగురిని, తెలంగాణ నుంచి నలుగురిని సభ్యులుగా చేర్చారు. ఏర్పాటైన కమిటీని నోటిఫై చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది జల్‌శక్తి శాఖ గత11 ఏళ్లుగా..గత 11 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాలున్నాయి . సహకార సమాఖ్య విధానంతో ఈ సమస్య పరిష్కారానికి అనేక సూచనలు చేసింది. దీనీపై అనేక సార్లు అధికారులను క ృష్ణా, గోదావరి బోర్డులు సమావేశం నిర్వహించాయి. రెండు రాష్ట్రాల నుంచి వారి వారి వాదనలు విన్నాయి . అంతే కాకుండా 2025 జూలై 16న ఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఏపీ, తెలంగాణ రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలతో కీలక భేటీ కూడా నిర్వహించారు.ఇటీవల తీవ్ర వివాదస్పదమైన పోలవరం,బనకచర్ల ప్రాజెక్టుతో పాటు వరదల సమయంలో మిగులు జలాలపై కూడా భేటీలో చర్చ జరిగింది. టెక్నికల్ సమస్యలు పరిష్కారమైతేనే నీటి కేటాయింపులపై తుది నిర?యానికి వచ్చి రెండు రాష్ట్రాలకు న్యాయం చేయడానికి వీలుంటుంది. అందులో భాగంగానే 2025 జూలై 16న జరిగిన భేటీలో ముందు సాంకేతిక నిపుణులను నియమించి ఆచరణ సాధ్యమైన సూచనలు చేయాలని కోరారు. ఈ నేపథ్యంలోనే.. ఏపీ, తెలంగాణ మధ్య ఇతర వివాదాల పరిష్కారానికి ఈ కమిటీ క ృషి చేయనుంది.డిసెంబర్ 2025లో నామినేషన్..2025 జూలై 16న జరిగిన అపెక్స్ కౌన్సిల్ భేటీలో ఇరు రాష్ట్రాలు తమ ప్రతినిధులను నామినేట్ చేయాలని కోరగా, ముందుగా తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రక్రియను పూర్తి చేసింది. డిసెంబర్ 2025లో తన నామినేషన్లను పూర్తి చేసి అధికారుల జాబితాను కేంద్రానికి పంపింది. దీంతో కేంద్ర ప్రభుత్వం తాజాగా ఈ కమిటీని అధికారికంగా నోటిఫై చేసింది.మరో వైపు 2026 జూలై వరకు క ృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-2 గడువును కూడా కేంద్రం పొడిగించింది. అపెక్స్ కౌన్సిల్ నిరయాల మేరకు నూతనంగా ఏర్పాటైన ఈ కమిటి ఇప్పటి వరకు జరిగిన విచారణను పరశీలించి.. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్ 84 ప్రకారం క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను అధ్యయనం చేసి జల వివాదాల పరిష్కారానికి తుది నివేదికను కేంద్రానికి అందించనుంది. ఫలితంగా వివాదాలకు తెరపడి.. రెండు రాష్ట్రాల్లో తాగునీరు, సాగు నీరు అందబోతుంది.

## వల్లభనేని వంశీకి బిగ్ రిలీఫ్-హైకోర్టు కీలక ఆదేశాలు



**విజయవాడ:** వైసీపీ నేత వల్లభనేని వంశీకి బిగ్ రిలీఫ్. మాచవరం పోలీసు స్టేషన్ లో నమోదైన కేసులో కొంత కాలంగా వంశీ అజ్ఞాతంలోకి వెళ్లారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వంశీ పైన ఉన్న కేసుల్లో అరెస్ట్ అయ్యారు. సుదీర్ఘ కాలం జైలులో ఉన్నారు. తరువాత బెయిల్ పైన బయటకు వచ్చారు. కాగా, కిందటి నెలలో మాచవరం పోలీసు స్టేషన్ లో వంశీ పైన మరో కేసు నమోదైంది. కాగా.. ఇప్పుడు హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. వల్లభనేని వంశీకి హైకోర్టులో రిలీఫ్ దక్కింది. వంశీని ప్రధాన నిందితుడిగా పేర్కొంటూ డిసెంబరు 17న విజయవాడ మాచవరం స్టేషన్‌లో హత్యాయత్నం కేసు నమోదైంది. వంశీతొ పాటు మరి కొందరి పేర్లను పోలీసులు నిందితులుగా నమోదు చేశారు. గత ఏడాది జూన్ 7న సునీల్‌పై దాడి చేయాలని వంశీ తన అనుచరులను రెచ్చగొట్టారని ఆరోపణలు ఉన్నాయి. ఈ కారణంగానే ఆయన అనుచరులు సునీల్‌పై దాడి చేశారని కేసు నమోదైంది. ఈ కేసులో ఇటీవల వల్లభనేని వంశీ ఇంటికి వెళ్లిన పోలీసులు సమన్లు ఇచ్చేందుకు ఇవ్వాలనుకున్నారు. ఆ సమయంలో ఆయన ఇంట్లో లేరు. వంశీ అనుచరులు కూడా అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు ప్రచారం సాగింది. కాగా, అటె ముందస్తు బెయిల్ కోసం వల్లభనేని వంశీ హైకోర్టును ఆశ్రయించారు.పిటీషన్ లో పోలీసులు తనను అరెస్టు చేయకుండా ఆదేశాలివ్వాలంటూ వంశీ న్యాయస్థానాన్ని కోరారు. ఈ పిటిషన్‌ను లంచ్ మోషన్‌గా విచారణ చేయాలని అభ్యర్థించారు. అయితే, పిటిషన్‌ను అత్యవసరంగా విచారణ చేసేందుకు నిరాకరించిన హైకోర్టు.. మాచవరం పోలీస్ స్టేషన్‌లో నమోదై న కేసు వివరాలను తమ ముందు ఉంచాలని పోలీసులను ఆదేశించింది. కాగా, హైకోర్టులో విచారణలో భాగంగా కీలక ఆదేశాలు జారీ అయ్యాయి. వంశీని అరెస్ట్ చేయవద్దని హైకోర్టు మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ వెకేషన్ బెంచ్ విచారణ చేస్తుంది అని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ కేసులో వంశీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. వంశీ ఫోన్ కూడా స్విచాఫ్ చేసినట్లు తెలుస్తోంది. కాగా.. ఇప్పుడు హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో వంశీకి రిలీఫ్ దక్కనుంది.

## గుంటూరు విజయవాడ నగరాలకు భారీ శుభవార్త చెప్పిన రాజధాని అమరావతి



**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాజధాని అమరావతిపై ఫోకస్ చేస్తుంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మూడు రాజధానుల నిరయంతో ఏపీ రాజధాని ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేశారు. రాజధాని అమరావతిని అభివృద్ధి చేయలేదు. దీంతో రాజధాని అమరావతిపై నీలినీడలు కమ్ముకున్నాయి. అక్కడ అంతకు ముందు జోరుగా జరిగిన నిర్మాణాలు నిలిచిపోయాయి. రియల్ ఎస్టేట్ మార్కెట్ ఒక్కసారిగా కుప్పకూలింది.విజయవాడ-గుంటూరులలో మళ్ళీ రియల్ బూమ్‌ఎంతోమంది కాంట్రాక్టర్లు, రియల్టర్లు తీవ్ర నష్టాలలో మునిగిపోయారు. ఇక తాజాగా కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుండి ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అభివ ృద్ధి పనులు ఊపందుకోవడంతో మళ్ళీ విజయవాడ, గుంటూరు ప్రాంతాలలో రియల్ వ్యాపారం కొత్త ఊపిరి పోసుకుంటుంది. విజయవాడ-గుంటూరు జాతీయ రహదారి ఇప్పుడు రియల్ ఎస్టేట్ కేంద్రంగా రూపుదిద్దుకుంటోంది. 2014 తర్వాత గతంలో టీడీపీ పాలించిన సమయంలో కనిపించిన ఉత్సాహం మళ్లీ ప్రస్తుతం స్పష్టంగా కనిపిస్తోంది.వారం రోజుల్లో 20కిపైగా కొత్త అపార్ట్‌మెంట్ ప్రాజెక్టులకు భూమిపూజగత వారం రోజుల్లోనే ఈ కారిడార్‌లో దాదాపు 20కిపైగా కొత్త అపార్ట్‌మెంట్ ప్రాజెక్టులకు భూమిపూజ జరగడం మళ్ళీ ఈ ప్రాంతం అభివ ృద్ధి చెందుతుంది అన్న భావనకు ఊపిరి పోస్తుంది.రాజధాని నిర్మాణ పనుల పునరుద్ధరణ, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేకద ృష్టి సారించడంతో మళ్ళీ రాజధాని అమరావతి ప్రాంతంపై ప్రజల ద ృష్టి మళ ృతుంది. సొంతింటి కలను నిజం చేసుకోవాలనుకునే మధ్యతరగతి ప్రజలు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఈ ప్రాంతంవైపు మొగ్గు చూపుతున్నారు.పెరిగిన నిర్మాణాల జోరుముఖ్యంగా కాజ, మంగళగిరి, పెదకాకాని పరిసరాల్లో ఆధునిక నిర్మాణాల జోరు అధికమైంది. ఇక్కడ కేవలం సాధారణ అపార్ట్‌మెంట్లే కాకుండా, అత్యాధునిక సౌకర్యాలతో కూడిన గేటెడ్ కమ్యూనిటీ ఫ్లాట్లకు కూడా డిమాండ్ విపరీతంగా పెరిగింది. హైవేకు ఇరువైపులా సర్వీస్ రోడ్ల విస్తరణతో పాటు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల వేగం పెరిగింది.ఏడాది కాలంగా స్తబ్దుగా ఉన్న మార్కెట్ ఒక్కసారిగా పుంజుకుని, కొనుగోలుదారుల సందడితో కళకళలాడుతోంది. నివాస ప్రాంతాలకే కాకుండా కమర్షియల్ స్పేస్‌కు కూడా ఇక్కడ భారీగా గిరాకీ ఏర్పడింది. మల్టీప్లెక్స్‌లు, కార్పొరేట్ హాస్పిటల్స్, ప్రధాన బ్రాండెడ్ షోరూమ్‌లు ఈ హైవే వెంట పెట్టేందుకు ఆసక్తి చూపు తున్నాయి. భూముల ధరలు అధికంగా ఉన్నప్పటికీ, భవిష్యత్తులో ఈ ప్రాంతం ఒక భారీ పెడుతున్నారు.

## డోన్ట్ మిస్.. గుడ్ ఛాన్స్: ఏపీలోని అన్ని స్కూళ్లల్లో 5 నుంచి




**అమరావతి :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర కూటమి ప్రభుత్వం.. తల్లిదండ్రులకు గుడ్ న్యూస్ చెప్పింది. వారి పిల్లల ఆధార్ కార్డు అప్ డేట్ కోసం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో మరో విడత ప్రత్యేక శిబిరాలను నిర్వహించబోతోంది.ఈ ఆధార్ క్యాంపులు ఈ నెల 5వ తేదీన ఆరంభం కానున్నాయి. 9వ తేదీ వరకు కొనసాగనున్నాయి. నవంబర్, డిసెంబర్ లల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆధార్ క్యాంపులు జరిగాయి. అయినప్పటికీ- ఆధార్ కార్డు వివరాలను అప్ డేట్ చేసుకోని పిల్లల సంఖ్య లక్షల్లో ఉంటోంది. మొత్తం 16.51 లక్షల మంది విద్యార్థులు ఉండగా.. ఇప్పటివరకు 5.94 లక్షలు పూర్తయ్యాయి. ఇంకా 10.57 లక్షలు పెండింగ్ లో ఉన్నాయి. వారి ఆధార్ కార్డులు అప్‌డేట్ కాలేదు.దీంతో మరో విడత తమ పిల్లల ఆధార్ కార్డు అప్ డేట్ చేసుకోవడానికి తల్లిదండ్రులకు అవకాశం కల్పించింది ప్రభుత్వం. వారందరూ కూడా తమ ఆధార్ కార్డును అప్ డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. లేకపోతే కార్డు ఇన్ యాక్టివ్ అవుతుంది. 5 నుంచి 17 సంవత్సరాల లోపు పిల్లలు తమ బయోమెట్రిక్, ఇతర వివరాలను ఈ క్యాంపుల ద్వారా అప్‌డేట్ చేసుకోవచ్చు. 15 నుంచి 17 ఏళ్ల జూనియర్ కాలేజ్ విద్యార్థులు తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్‌డేట్ చేయించుకోవాలి. బయోమెట్రిక్ అప్ డేట్ లేకపోతే నీట్, జేఈఈ వంటి పరీక్షలకు అనుమతి లభించకపోవచ్చు.
విద్యార్థులు తమ సమీప పాఠశాల / జూనియర్ కాలేజీలో జరిగే ఆధార్ స్పెషల్ క్యాంప్‌కు హాజరుకావాలి. పాఠశాలలు, కాలేజీ సిబ్బంది ఈ విషయంపై విద్యార్థులను అవగాహన కల్పించాలి. వారికి అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయాలి. ఈ క్యాంపుల సమయంలో నియమిత సిబ్బందిని ఇతర పనులకు నియమించకూడదు.

చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక
శనివారం,
జనవరి 03, 2026



# 50 కుక్కలను ఇంట్లో పెట్టి తాళం వేసి.. 20 రోజులుగా నరక యాతన



**తిరునెల్వేలి జిల్లా:**యజమాని జైల్లో... ఇంటి తలుపులు మూసుకుపోయాయి... లోపల మాత్రం మూగ జీవాలు ఆకలితో విలవిల్లాడాయి. మనుషుల తప్పిదాలకు జంతువులు ఎలా బలైపోతున్నాయో కళ్లకు కట్టినట్టుగా చూపిస్తోంది ఈ ఘటన. ఒక భూ వివాదం కేసు.. ఒక అరెస్ట్.. ఆ తర్వాత ఎవరూ పట్టించుకోక పోవడంతో ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 50కి పైగా శునకాలు 20 రోజులు విలవిలాడిపోయాయి. ఆకలికి అలమటించి పోయి చివరకు నాలుగు కుక్కలు మ ృతి చెందాయి. ఈ విషాద ఘటన ఎక్కడ జరిగింది. అసలు ఏ జరిగిందో చూడండితమిళనాడు రాష్ట్రంలోని తిరునెల్వేలి జిల్లా రామాయపట్టి ప్రాంతంలో చోటుచేసుకున్న ఓ సంఘటన జంతు సంక్షేమంపై తీవ్ర ఆందోళనను కలిగిస్తోంది. ఈ ప్రాంతానికి చెందిన అళగేశన్ తన నివాసంలో 50కి పైగా శునకాలను పెంచుకుంటూ వస్తున్నాడు. అయితే, భూ వివాదానికి సంబంధించిన కేసులో 20 రోజుల క్రితం దచ్చనల్లూర్ పోలీసులు అతడిని అరెస్ట్ చేయడంతో, అతని ఇంట్లో ఉన్న శునకాలు యజమాని లేకుండా ఒంటరిగా మిగిలిపోయాయి.అళగేశన్ అరెస్ట్ అయిన వెంటనే, మొదట్లో ఇరుగుపొరుగువారు రెండు రోజుల పాటు శునకాలకు ఆహారం, నీరు అందించినట్లు తెలుస్తోంది. అయితే, ఆ తర్వాత ఎవ్వరూ బాధ్యత తీసుకోకపోవడంతో శునకాలు తీవ్రమైన ఆహార లేమికి గురయ్యాయి. ఇంటి తలుపులు మూసి ఉండటంతో బయటకు వెళ్లే అవకాశం లేకుండా, లోపలే నరకయాతన చూశాయి. తిండి లేదు, నీళ్లు లేక శునకాలు క్రమంగా బలహీనపడ్డాయి.

కొన్ని రోజులుగా ఇంటి నుంచి దుర్వాసన వస్తుండటాన్ని గమనించిన స్థానికులు అనుమానంతో జంతు సంక్షేమ కార్యకర్తలకు సమాచారం అందించారు. వారు పోలీసులకు తెలియజేసి ఇంటిని తెరిచి పరిశీలించగా, నాలుగు శునకాలు ఆకలితో మ ృతి చెందినట్లు గుర్తించారు. మరికొన్ని శునకాలు అత్యంత బలహీన స్థితిలో ఉండగా, కొన్ని శునకాలు జీవించేందుకు తోటి శునకాల మ ృతదేహాలపై ఆధారపడాల్సి వచ్చినట్లు అధికారులు తెలిపారు.ఇంట్లో పెంచుతున్న శునకాలలో జర్మన్ షెపర్డ్, లాబ్రడార్, రోట్వైలర్, గోల్డెన్ రిట్రీవర్ వంటి ఖరీదైన జాతులు కూడా ఉన్నట్లు సమాచారం. సరైన ఆహారం, నీరు, వైద్య సంరక్షణ లేకపోవడంతో శునకాల ఆరోగ్య పరిస్థితి తీవ్రంగా దెబ్బతిన్నట్లు వైద్యులు పేర్కొన్నారు.

సమాచారం అందిన వెంటనే పలు జంతు సంక్షేమ సంస్థలు ఘటనాస్థలానికి చేరుకున్నాయి. మిగిలిన శునకాలకు తక్షణమే ఆహారం, నీరు అందించి, ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వాటిని ఊటీలోని షెల్టర్లు, సంరక్షణ కేంద్రాలకు తరలించే ప్రక్రియను ప్రారంభించారు.ఈ ఘటనపై మానూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయగా, యజమాని అళగేశన్‌తో పాటు శునకాల సంరక్షణ బాధ్యత తీసుకున్న వ్యక్తుల పాత్రపై కూడా విచారణ చేపట్టారు. యజమాని అరెస్ట్ అయిన తర్వాత శునకాల సంరక్షణకు సరైన ఏర్పాట్లు చేయకపోవడం తీవ్రమైన నిర్లక్ష్యంగా పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై స్థానికులు, జంతు హక్కుల కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు


# చనిపోతూ ప్రొఫెసర్ బండారం బయటపెట్టింది



**హిమాచల్ ప్రదేశ్ :**హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో ఓ విషాదకర ఘటన చోటుచేసుకుంది. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థిని.. ప్రొఫెసర్, తోటి విద్యార్థుల వేధింపులు భరించలేక ప్రాణాలు కోల్పోయింది. చనిపోయే ముందు ఆమె తన ఆవేదనను సెల్ఫీ వీడియోలో రికార్డు చేయడం ఇప్పుడు దేశవ్యాప్తంగా సంచలనం స ృష్టించింది.వీడియోలో ఏముందంటేఆ విద్యార్థిని తన చివరి వీడియోలో కాలేజీ ప్రొఫెసర్ అశోక్ కుమార్ తన పట్ల ఎంత అసభ్యంగా ప్రవర్తించేవాడో వివరించింది. క్లాస్ రూమ్‌లోనూ, క్యాంపస్‌లోనూ ప్రొఫెసర్ తనను అనుచితంగా తాకేవాడని, మానసిక వేధింపులకు గురిచేసేవాడని ఆరోపించింది. ఈ విషయాన్ని బయట చెబితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని తనను బెదిరించినట్లు ఆమె ఆ వీడియోలో పేర్కొంది. బాధితురాలి తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. సెప్టెంబర్ 18న హర్షిత, ఆక ృతి, కోమలిక అనే ముగ్గురు విద్యార్థినులు తన కూతురిని దారుణంగా ర్యాగింగ్ చేసి కొట్టారు. దీనికి తోడు ప్రొఫెసర్ వేధింపులు కూడా తోడవడంతో ఆమె తీవ్ర ఒత్తిడికి లోనైంది. ఈ క్రమంలో ఆమె ఆరోగ్యం క్షీణించింది. వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన అనంతరం, డిసెంబర్ 26న లూథియానాలోని ఒక ఆస్పత్రిలో ఆమె తుది శ్వాస విడిచింది. మొదట ర్యాగింగ్ కోణంలోనే దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు.. వీడియో బయటకు రావడంతో ప్రొఫెసర్ అశోక్ కుమార్‌పై కూడా కేసు నమోదు చేశారు.

నిందితులపై భారతీయ న్యాయ సంహిత హిమాచల్ ప్రదేశ్ విద్యా సంస్థల (ర్యాగింగ్ నిషేధ) చట్టం కింద కేసులు నమోదయ్యాయి. కాగా ఈ ఘటనతో తమకు సంబంధం లేదని కాలేజీ యాజమాన్యం తప్పించుకునే ప్రయత్నం చేస్తోంది.

# ఫడ్నవీస్‌ను విమర్శించినట్లు ఆరోపణలు.. బీజేపీ పూణే అభ్యర్థిని తొలగింపు



**ముంబై:** మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌ను ఒక మహిళ గతంలో విమర్శించిన వీడియో క్లిప్ వైరల్ అయ్యింది. దీంతో ఆ పార్టీ కార్యకర్తల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో పూణే పౌర ఎన్నికల్లో ఆ మహిళ అభ్యర్థిత్వాన్ని బీజేపీ ఉపసంహరించుకున్నది. పూణే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్పీఐ), బీజేపీ కలిసి పోటీ చేస్తున్నాయి. వార్డ్ నంబర్ 2 అభ్యర్థిగా ఆర్పీఐకు చెందిన పూజా మోర్ జాదవ్‌కు ఏబీ ఫారాన్ని బీజేపీ ఇచ్చింది. దీంతో ఆమె నామినేషన్ దాఖలు చేశారు.కాగా, మరాఠా కోటా ఆందోళన సందర్భంగా సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌ను పూజా జాదవ్ విమర్శించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఆమెకు బీజేపీ ఫారం ఇవ్వడంపై ఆ పార్టీ కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో ఆమె నామినేషన్‌ను బీజేపీ ఉపసంహరించుకున్నది. కేంద్ర మంత్రి, పూణే బీజేపీ ఎంపీ మురళీధర్ మోహోల్ దీనిని ధ ృవీకరించారు.

మరోవైపు సోషల్ మీడియా ట్రోల్స్ వల్ల తాను నష్టపోయినట్లు పూజా జాదవ్ వాపోయింది. 'వారు నా గురించి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేశారు. బీజేపీ సిద్ధాంతాన్ని నేను నమ్మనని చిత్రీకరించడానికి ప్రయత్నించారు.

ఫడ్నవీస్ గురించి వ్యాఖలు చేసింది వేరే అమ్మాయి. సోషల్ మీడియాలో ట్రోల్స్‌ను నాకు ఆపాదించారు. అందుకే నామినేషన్ ఉపసంహరించుకున్నా' అని ఆమె అన్నారు.

# వివాహిత మహిళతో మాట్లాడినందుకు.. యువకుడిని కొట్టి చంపారు




**జైపూర్:** వివాహిత మహిళతో ఒక యువకుడు ఫోన్‌లో మాట్లాడాడు. ఇది తెలుసుకున్న ఆమె సోదరులు అతడిపై ఆగ్రహించారు. న్యూఇయర్ పార్టీ పేరుతో ఆ యువకుడిని తీసుకెళ్లారు. అతడ్ని కొట్టి చంపారు. రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. హనుమాన్‌గఢ్‌కు చెందిన 22 ఏళ్ల పలారామ్ ఒక వివాహిత మహిళతో ఫోన్‌లో మాట్లాడుతున్నాడు. ఈ విషయం ఆమె సోదరులకు తెలిసింది. దీంతో సోదరితో ఆ యువకుడు మాట్లాడటంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు.కాగా, డిసెంబర్ 31న రాత్రి వేళ న్యూఇయర్ పార్టీ పేరుతో ఆ మహిళ ముగ్గురు సోదరులు, వారి స్నేహితులు కలిసి పలారామ్‌ను బయటకు తీసుకెళ్లారు. అతడితో మద్యం తాగించారు. మత్తులో ఉన్న ఆ యువకుడిని పైపులతో దారుణంగా కొట్టారు.మరోవైపు పలారామ్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఆసుపత్రికి తరలించేందుకు ఆ వ్యక్తులు ప్రయత్నించారు. అయితే మార్గమధ్యలో అతడు మరణించాడు. ఈ నేపథ్యంలో హైవే సమీపంలో పార్క్ చేసిన కారులో పలారామ్ మ ృతదేహాన్ని వదిలేసి పారిపోయారు.కాగా, గురువారం ఉదయం కారులో మ ృతదేహాన్ని గమనించిన కొందరు వ్యక్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో వారు అక్కడకు చేరుకుని పరిశీలించారు. మ ృతుడ్ని పలారామ్‌గా గుర్తించారు. మ ృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సీసీటీవీ ఫుటేజ్, ఇతర ఆధారాలతో నిందితులను పోలీసులు గుర్తించారు. మహిళ ముగ్గురు సోదరులను అరెస్ట్ చేసి ప్రశ్నిస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# మొబైల్ ఫోన్‌తో వ్యక్తిని స్కాన్ చేసిన పోలీస్..
## బంగ్లాదేశీయుడో కాదో గుర్తిస్తుందని వెల్లడి



**లక్నో:** పోలీసులు ఒక ప్రాంతానికి వెళ్లారు. పౌరసత్వ ధ ృవీకరణ డ్రైవ్ సందర్భంగా ఒక వ్యక్తిని మొబైల్ ఫోన్‌తో స్కాన్ చేశారు. అతడు బంగ్లాదేశీయుడో కాదో అన్నది ఆ పరికరం గుర్తిస్తుందని పోలీస్ అధికారి అన్నారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో పోలీసుల తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. దేశ రాజధాని ఢిల్లీ శివారు ప్రాంతమైన ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. డిసెంబర్ 23న కొందరు పోలీసులు, భద్రతా సిబ్బంది కలిసి నిర్బంధ వాహనంలో ఒక ప్రాంతానికి వెళ్లారు. అక్కడ పౌరసత్వ ధ ృవీకరణ డ్రైవ్ చేపట్టారు. ఆ ప్రాంతంలో నివసిస్తున్న కుటుంబాలకు చెందిన వ్యక్తుల ఆధార వివరాలు, ఇతర ప్రతాలు పరిశీలించారు.

కాగా, ఈ సందర్భంగా ఒక పోలీస్ అధికారి ఒక వ్యక్తిని మొబైల్ ఫోన్‌తో స్కాన్ చేశారు. అతడి వీపు వెనుక మొబైల్ ఫోన్ ఉంచారు. ఆ వ్యక్తి బంగ్లాదేశీయుడో కాదో అన్నది మొబైల్ ఫోన్‌లోని పరికరం గుర్తిస్తుందని అన్నారు. వారి పత్రాలు పరిశీలించిన తర్వాత పోలీసులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. మరోవైపు ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో పోలీసులు నిర్వహించిన పౌరసత్వ ధ ృవీకరణ డ్రైవ్ విధానంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఒక వ్యక్తి జాతీయతను ధ ృవీకరించే పరికరం, సాంకేతికత నిజంగా ఉన్నదా అన్న ప్రశ్నలు వ్యక్తమయ్యాయి.కాగా, ఆ పోలీసుల తీరు అవమానకరం, అశాస్త్రీయం అని కొందరు మండిపడ్డారు. ఒక వ్యక్తి బంగ్లాదేశీయుడో కాదో అన్నది మొబైల్ ఫోన్ వంటి ఆ పరికరం గుర్తిస్తుందన్న పోలీస్ అధికారి వ్యాఖ్యలపై అధికారిక వివరణ ఇవ్వాలని మరికొందరు డిమాండ్ చేశారు.

# తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదం.. పరిష్కారానికి కేంద్రం కమిటీ



**గోదావరి :**కృష్ణా, గోదావరి నదుల నీటి పంపకాలపై తెలుగు రాష్ట్రాల మధ్య సుధీరకాలంగా వివాదం కొనసాగుతున్నది. ఈ వివాదం పరిష్కారం కోసం మరో ప్రయత్నంగా కేంద్ర జలసంఘం ఒక కమిటీని నియమించింది. కేంద్ర జలసంఘం ఛైర్మన్ నేత ృత్వంలోని ఈ కమిటీని వేసింది.ఈ కమిటీని నోటిఫై చేస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ ఇవాళ ఉత్తర్వులు జారీచేసింది. ఈ కమిటీలో రెండు రాష్ట్రాల జలవనరులశాఖ ఉన్నతాధికారులు, కృష్ణా, గోదావరి నదీ బోర్డుల ఛైర్మన్లు, ఎన్‌డబ్ల్యూడీఏ చీఫ్ ఇంజినీర్, సీడబ్ల్యూసీ చీఫ్ ఇంజినీర్ సభ్యులుగా ఉన్నారు.

# ఆర్మీ క్యాంప్‌లో భారీ అగ్నిప్రమాదం.. అధికారులు అలర్ట్



**ఉత్తరాఖండ్ :**ఉత్తరాఖండ్ ప్రమాదం చోటుచేసుకుంది. చమోలి జిల్లాలోని జోషిమఠ్ భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఔలి రోడ్డులో గల ఆర్మీ క్యాంప్ మంటలు చెలరేగాయి. క్యాంప్ లోపల ఓ దుకాణంలో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. దీంతో ఆ ప్రాంతంలో దట్టంగా పొగ వ్యాపించింది. ప్రమాద సమయంలో ఆర్మీ క్యాంప్‌లో దాదాపు 100 మంది జవాన్లు ఉన్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టింది. మంటలను అదుపుచేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. అధికారులు స్పాట్‌లో ఉన్నారు. ఘటనపై దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రద్దీ రహదారిపై భారీగా విరిగిపడ్డ కొండచరియలు..



**జమ్ము కశ్మీర్ :**జమ్ము కశ్మీర్ ప్రమాదం చోటు చేసుకుంది. ఉత్తర కశ్మీర్‌లోని బారాముల్లా జిల్లాలో భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. శ్రీనగర్–బారాముల్లా జాతీయ రహదారిపై ఈ ఘటన చోటు చేసుకుంది. అప్రమత్తమైన వాహనదారులు వెంటనే ప్రాణాలు కాపాడుకునేందుకు అక్కడి నుంచి పరుగులు తీశారు.అద ృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. ఎవరికీ గాయాలూ కాలేదు. ప్రస్తుతం అక్కడ రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని, ఆ కారణంగానే కొండచరియలు విరిగిపడినట్లు స్థానిక మీడియా పేర్కొంటోంది. ఈ ఘటనతో ఆ మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇందుకు సంబంధించిన ద ృష్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. మరోవైపు ప్రస్తుతం కొండపై నుంచి బండరాళ్లు కిందకు పడుతూనే ఉన్నాయని అధికారులు తెలిపారు. ముందు జాగ్రత్త చర్యగా హైవేపై వాహనాల రాకపోకలను నిలిపివేసినట్లు చెప్పారు. ఫలితంగా బారాముల్లా–ఉరి మధ్య రాకపోకలు స్తంభించినట్లు వివరించారు.

# ఐదు నెలల బాలుడి ప్రాణం తీసిన 'పాలు'



**మధ్యప్రదేశ్, జనవరి 2:** ఇండోర్‌లోని భగీరత్‌పురలో ఘోర విషాదం చోటు చేసుకుంది. పాలల్లో కలిసిని కలుషిత మైన నీరు అవ్యాన్ సాహు అనే ఐదు నెలల చిన్నారిఉసురు తీసింది. బాధితుడి తండ్రి సునీల్ సాహు ఒక ప్రైవేట్ కొరియర్ కంపెనీలో పని చేస్తున్నాడు. వీరికి పదేళ్ల క్రితం కింజల్ అనే పాప పుట్టింది. చాలా ఏళ్ల ఎదురు చూపుల తరువాత గత ఏడాది జూలై 8న అవ్యాన్ అనే బాబు జన్మించాడు. పదేళ్ల నిరీక్షణ తర్వాత బాబు పుట్టడంతో ఆ ఇంట్లో పండగ వాతావరణం కనిపించింది. చక్కటి ఆరోగ్యంగా ముద్దుల మూటగడుతున్న చిన్నారిని చూసి అమ్మమ్మ ఎంతో మురిసిపోయింది. అయితే అవ్యాన్ పుట్టిన తరువాత కొన్ని ఆరోగ్య కారణాల రీత్యా తల్లికి పాలు పడలేదు. డాక్టర్ల సలహా మేరకు ప్యాకెట్ పాలు పట్టిస్తున్నారు. రోజూ లాగానే రెండు రోజుల క్రితం బిడ్డకు తమకు సప్లయ్ అయ్యే కుళాయి వాటర్ పట్టి.. పాలు కలిపి తాగించారు. ఆ తర్వాత అవ్యాన్‌కు జ్వరం, డయేరియాలు వచ్చాయి.దీంతో వెంటనే వైద్యుల వద్దకు తీసుకెళ్లగా.. వారు మెడిసిన్ ఇచ్చారు. అయితే తర్వాత ఆదివారం అతడి ఆరోగ్య పరిస్థితి మరింత విషమించింది. సోమవారం ఉదయం ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గం మధ్యలో అవ్యాన్ మృతి చెందాడు. కుళాయి నీరు వడకట్టి, పటికను జోడించడం లాంటి కనీస జాగ్రత్తలు తీసుకున్నా.. కూడా ఘోరం చోటుచేసుకుంది. అవ్యాన్ సాహు మ ృతితో ఆ కుటుంబంలో ఒక్కసారి తీరని విషాదం అలుముకుంది. బిడ్డను కోల్పోయిన తల్లి గుండెలు పగిలేలా విలపిస్తోంది. నీరు కలుషితమైందని తమకెవరూ చెప్పలేదంటూ బాలుడి తండ్రీ సునీల్ కన్నీరు పెట్టుకున్నాడు.ఆ నీరు తాగితే ప్రమాదం అని తెలుసు.. అయినా ప్యాకెట్ పాలలో నీళ్లు కలపి..బాబుకు పట్టించాలని వైద్యులు సలహా ఇచ్చారని సునీల్ తెలిపాడు. అందుకే తాము తాగే నీరు పాలలో కలిపి.. తమ బిడ్డ ప్రాణాలు తీసుకున్నామంటూ సునీల్ కన్నీటి పర్యంతమయ్యాడు. తాము నమ్మిన నీరే బిడ్డ ప్రాణం తీసిందని వాపోతున్నాడు. తాము పేదోళ్లమని, తాము ఎవర్నీ నిందించలేమంటూ బాలుడి అమ్మమ్మ రోదించింది. ఇది మా తలరాత దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన నగరంగా వరుసగా ఏడేళ్లు గుర్తింపు పొందిన ఇండోర్ పట్టణంలోని భగీరత్‌పుర ప్రాంతంలో నర్మదా నది నుంచి వచ్చే పైప్‌లైన్‌లో డ్రైనేజీ నీరు కలిసి తాగునీరు కలుషితమైంది. దీంతో చాలామంది చనిపోయారు. కలుషిత నీరు తాగి డయేరియాతో ఈ మరణాలు సంభవించినట్లు అక్కడి అధికారులు పేర్కొన్నారు. పైప్‌లైన్ లీకేజీ కారణంగా ఆ ప్రాంతంలోని తాగునీరు కలుషితమైనట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. గత పది రోజులుగా పలువురు బాధితులు వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతన్నారు. మరోవైపు ఈవిషయంపై దర్యాప్తు నిమిత్తం మధ్యప్రదేశ్ సర్కార్ ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

# విప్లవాత్మక నిర్ణయాలకు ఇదే సమయం !

క్యాలెండర్లు మారుతూ ఉంటాయి. అయితే ప్రజల జీవితాలు ఏ మేరకు మారాయి..ఎంతమేరకు మనం చేసిన పాలన ప్రజల ఇతోధిక అభివృద్ధికి దోహదపడిందో అన్నది పాలకులు ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఏటేటా ప్రజల జీవనం చిద్రం అవుతున్నా, సరైన నిర్ణయాలు తీసుకోక పోవడం వల్ల దేశం నానాటికీ దిగజారి పోతోంది. అన్ని రంగాలు కుదేలవుతున్నాయి. ప్రధానంగా విద్య,వైద్యరంగాల్లో పెనుమార్పులు ఏవీ కానరావడం లేదు. ఇదంతా కేవలం పాలకులు లోపభూయిష్ట నిర్ణయాల కారణంగానే చూడాలి. ప్రభుత్వాలు వస్తున్న ఆదయాలను అభివృద్ధి వైపు కాకుండా ఓటు బ్యాంక్‌కు ఉయోగపడే పథకాలకు మళ్లించడం వల్ల అప్పుల్లో కూరుకుపోతున్నాం. దేశం యావత్తూ ఇదే పరిస్థితి ఉంది. సంక్షేమం పేరుతో చేస్తున్న విన్యాసాల కారణంగా పురోగమనం తగ్గింది. కనీసం రోడ్లు వేయలేని దురవస్థలు చూస్తున్నాం.తెలుగు రాష్ట్రాల్లోనూ పరిస్థితులు ఆందోళనకరంగానే ఉన్నాయి. పరిశ్రమల ఏర్పాటుకానీ, ఉపాధి కల్పన కానీ ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగాలేవు. దీంతో ప్రజల జీవన ప్రమాణాలు ఏమాత్రం పెరగడం లేదు. మరోవైపు పరిశ్రమల పేరు చెప్పి, కార్పొరేట్లకు భూ సంతర్పణ కొనసాగుతోంది. గిట్టుబాటు ధరలు లేక రైతాంగం ఆందోళన చెందుతోంది. ప్రభుత్వ వైద్య రంగాన్ని కార్పొరేట్లకు అప్పచెప్పడానికి పాలకులు పరుగులు తీస్తున్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరించే కుట్రలు ఆగలేదు. 2025లో జరిగిన తీరును చూస్తూ 2026లో ఏదో అద్భుతం జరుగుతుందని అనుకోవడానికి లేదు. నూతన సంవత్సరం 2026లోకి అడుగుపెట్టాం. గత కాలపు అనుభవాలు పాఠాలుగా మార్చుకోవడానికి, గుణపాఠాలు నేర్చుకుని ముందుకు అడుగు వేయడానికి ఇది సరైన సమయం! 2025వ సంవత్సరం మన ముందుంచిన కఠోర వాస్తవాలు నూతన సంవత్సరానికి స్పష్టమైన హెచ్చరికగా నిలుస్తున్నాయి. అసమానతలు ప్రమాదకర స్థాయికి చేరడం, నిరుద్యోగం తీవ్రమవ్వడం, కార్పొరేట్ దురాశలతో ప్రజల జీవనాధారాలు కుదేలవడం, పాలకుల రాజకీయాలు కార్పొరేట్ల లాభాల ఆశలతో జత కలవడం ఇవన్నీ గత ఏడాది సాధారణ ప్రజల జీవితాన్ని నేరుగా ప్రభావితం చేసిన అంశాలు. దేశ సంపదలో నలభై శాతం కేవలం ఒక్క శాతం మంది వద్ద కేంద్రీకృత మవ్వడం, మరోవైపు కోట్లాది మంది కూడు,గూడు,గుడ్డ,విద్య-వైద్యం వంటి మౌలిక అవసరాలు కూడా తీరని దుస్థితి నెలకొంది. ఈ సమస్యలను పరిష్కరించాల్సిన పాలకులు దానికి భిన్నంగా తమ పాలన సాగిస్తున్నారు. విద్య, ఉపాధి రంగాలు అత్యంత దయనీయ స్థితికి చేరాయి. ఇప్పటివరకు అంతో, ఇంతో విశ్వాసం పొందిన న్యాయ వ్యవస్థ గత కాలపు ఖ్యాతి మసకబారుతుండటం ఆందోళనకర పరిణామం. నూతన విద్యావిధానం పేరుతో మూతబడిన బడులు మళ్లీ తెరుచుకోవాలని, చరిత్ర, విజ్ఞానశాస్త్రాలను పెంపొందించాలని, విద్యారంగం శాస్త్రీయ భావనలతో కొత్త పుంతలు తొక్కాలని, వేయి ఆలోచనలు వికసించి భావి తరాల ప్రగతికి బాటలు వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజల జీవనోపాధికి గ్యారంటీ ఇచ్చే ఉద్యోగ, ఉపాధి రంగాలు కొత్త సంవత్సరంలోనైనా పూర్తిస్థాయిలో విరాజిల్లాలన్నది ప్రజల ఆకాంక్ష! గణాంకాల మాయాజాలం కాకుండా, తమ గౌరవాన్ని కాపాడే నిజమైన అభివృద్ధి జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఆర్థిక సంస్కరణలతో ఇప్పటికే అరకొరగా మారిన కార్మిక హక్కులను లేబర్‌కోడ్‌లతో పూర్తిగా దిగమింగడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఎపి రాజధాని అమరావతి నగర నిర్మాణం ఇంకా భూమి చుట్టే తిరుగోతంది. రెండేళ్లు కావస్తున్నా ఉన్న భూమితో సరిపెట్టుకోకుండా రియల్ వ్యాపారం వైపు చంద్రబాబు పరుగులు



తీస్తున్నారు. వెనుకబడిన ప్రాంతాలకు నిధులు, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం వంటివి జవాబులేని ప్రశ్నలుగానే మిగిలాయి. ఈ వైఫల్యాలను ప్రశ్నించి, ప్రజలకు న్యాయం కోసం గళమిప్పే శక్తుల గొంతు నొక్కడానికి ప్రభుత్వం బరితెగించడం చూస్తున్నాం. ఇకపోతే దేశంలో దళితులు, ఆదివాసులు, మహిళలు ఎదుర్కొంటున్న దాడులకు ముగింపు పలికి, సమానత్వం నిజంగా అమలుకావాలన్నది ప్రజల ఆకాంక్ష. జల్, జంగల్, జమీన్‌పై కార్పొరేట్ ఆక్రమణలు ఆగాలి. అటవీ భూముల రక్షణ, గిరిజనుల హక్కుల పరిరక్షణ జరగాలి. పట్టణాల్లో కాలుష్యం, కొండల విధ్వంసం, ప్రక తి వనరుల దోపిడీ వంటివి కేవలం పర్యావరణ సమస్యలు కావు. ఇవి జీవన, సామాజిక న్యాయ సమస్యలు. సామాన్యులను పట్టం కట్టే పర్యావరణ న్యాయంవైపు దేశం మళ్లాల్సింది. దేశ ఎన్నికల ప్రక్రియ నూతన ఏడాదిలోనైనా నిజమైన, నిష్పక్షపాతపు ప్రజాస్వామ్యంగా మార్చాలి. దొంగ ఓట్లను, చోరబాటుదారుల ఓట్లను తొలగించాల్సిందే. అలాగే ఉచిత పథకాలను తగ్గించి, అభివృద్ధికి నిధులు వెచ్చించాలి. అదేపనిగా లెక్కుకు మించి పెన్షన్లు, తెల్ల రేషన్ కార్డులను తొలగిం చాలి. కొత్త సంవత్సరం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ఆశావహ మలుపు తీసుకునేలా కార్యాక్రమాలను విస్తరించాలి. కేవలం పేదలకు మాత్రమే నేరుగా పథకాలు అందించాలి. దుబారా పథకాలను తగ్గించాలి. అప్పుడే దేశం బాబుపడగలదు.

# పుతిన్ నివాసంపై డ్రోన్ దాడులు



## అమెరికాకు ఆధారాలు సమర్పించిన రష్యా

## ట్రంప్ చర్యలకు విఘాతంగా మారిన పరిస్థితులు

**మాస్కో,జనవరి2:** యుద్ధం ముగించేందుకు ప్రయత్నాలు జరుగుతుండగా.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇల్లే లక్ష్యంగా డ్రోన్ దాడులు జరగడం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఇది ఉద్రిక్తతలను మరింత పెంచేదిగా మారింది. ఉక్రెయిన్ దళాలు ఈ దాడికి పాల్పడ్డాయంటూ రష్యా ఆరోపించిన సంగతి తెలిసిందే. వీటిని పలు దేశాలు ఖండిస్తున్న నేపథ్యంలో.. దాడి నిజమేనని నిరూపించుకునే పనిలో పడింది రష్యా. ఇందులోభాగంగా దాడికి సంబంధించి లభ్యమైన కొన్ని ఆధారాలను అమెరికాకు అందజేసింది. ఈ మేరకు ఆ దేశ రక్షణ మంత్రిత్వశాఖ ఓ వీడియో విడుదల చేసింది. రష్యా సైనిక నిఘా సంస్థ అధిపతి అడ్మిరల్ ఇగోర్ కోస్ట్యుకోవ్ మాస్కోలోని యూఎస్ మిలిటరీ అటాచ్ అధికారులతో భేటీ అయ్యారు. ఈసందర్భంగా కోస్ట్యుకోవ్ మాట్లాడుతూ.. దాడికి ఉపయోగించిన మానవరహిత విమానం శకలాలను తాము కనుగొన్నట్లు తెలిపారు. తమ దళాలు కూల్చివేసిన అనేక డ్రోన్లలోని నేవిగేషన్ వ్యవస్థలు చెక్కుచెదరకుండా ఉన్నాయన్నారు. వీటిని తమ ప్రత్యేక నిపుణులతో పరిక్షించగా.. డ్రోన్ల దాడి లక్ష్యం నోవ్‌గొరొడ్ ప్రాంతం లోని పుతిన్ నివాసమేనని నిర్ధరణ అయ్యిందన్నారు. ఈ సందర్భంగా ఆ వివరాలన్నింటినీ కోస్ట్యుకోవ్ అమెరికాకు అప్పగించారు. ఇక, ఉక్రెయిన్ ఈ దాడి చేసిందంటూ రష్యా చేస్తున్న ఆరోపణలను ఆ దేశం ఖండించింది. నాటో దేశాలు కూడా మాస్కోకు మద్దతివ్వలేదు. మరోవైపు కీవ్ దాడికి యత్నించినట్లు ఎలాంటి ఆధారాలు లేవని యూఎస్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ కూడా వెల్లడించినట్లు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలో దాడి ఆధారాలను రష్యా అమెరికాకు ఇవ్వడం గమనార్హం. ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం ముగించడానికి చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఈ దాడితో అమెరికాకు కూడా మింగుడుపడడం లేదు. ఇది ట్రంప్ తీసుకున్న చర్యలకు విఘాతంగా మారనుంది.

# ఇవిఎంలపై దుమారం వేళ కర్నాటకలో ఊహించని షాక్



## ఇవిఎంల పనితీరుపై జనం సంతృప్తి వ్యక్తం

## రాహుల్ తరచూ విమర్శలపై బిజెపి ఫైర్

**బెంగళూరు,జనవరి2:** ఇవిఎంలపై దుమారం రేపుతున్న కాంగ్రెస్‌కు అశనిపాతం లాంటి అనుభవంఎదురయ్యింది. అది కూడా తమ పార్టీ అధికారంలో ఉన్న కర్నాటక నుంచే రావడం విశేషం. ఎన్నికల ప్రక్రియలో విశ్వసనీయత, ఈవీఎంల పనితీరుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తరచూ విమర్శలు వ్యక్తం చేస్తోన్న వేళ.. కర్ణాటకలో చేపట్టిన ఓ ప్రభుత్వ సర్వే ఫలితాలు చర్చనీయాంశంగా మారాయి. ఆ సర్వేలో రాష్ట్రంలోని మెజార్టీ ప్రజలు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ లను విశ్వసిస్తున్నట్లు తేలింది. దీంతో రాహుల్ గాంధీపై భాజపా విమర్శలు గుప్పించింది. ఇవిఎంలను తప్పు పట్టడం ద్వారా రాహుల్ రాజకీయం బయటపడిందని విమర్శలకు పదను పెట్టింది. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికలపై కర్ణాటక ప్రభుత్వ ఏజెన్సీ కేఎంఈఏ కర్ణాటక మానిటరింగ్ అండ్ ఎవల్యూషన్ అథారిటీ గతేడాది ఆగస్టులో సర్వే నిర్వహించింది. ఆ రిపోర్ట్‌ను తాజాగా విడుదల చేసింది. దీని ప్రకారం..ఈవీఎంలు విశ్వసించదగినవేనని 83.61శాతం మంది వెల్లడించినట్లు తేలింది. ఇక, ఈ యంత్రాలు కచ్చితమైన ఫలితాలను ఇస్తాయని 69.39 శాతం మంది అంగీకరించినట్లు నివేదిక తెలిపింది. దేశవ్యాప్తంగా ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా జరిగాయని 91.31 శాతం విశ్వసించినట్లు సర్వే పేర్కొంది. ఈ సర్వేలో 102 అసెంబ్లీ నియోజవర్గాలకు చెందిన దాదాపు 5,100 మంది పాల్గొన్నారు. బెంగళూరు, బెళగావి, కలబురగి, మైసూరు డివిజన్లలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలను సర్వే చేసి ఈ నివేదిక రూపొందించారు. ఈ సర్వే ఫలితాలపై కర్ణాటక ప్రతిపక్ష నేత, భాజపా నాయకుడు ఆర్.అశోక్ స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, ఈవీఎంలు నమ్మదగినవి కావని గత కొన్నేళ్లుగా రాహుల్ గాంధీ ఒకే పాట పాడుతున్నారు. మన సంస్థలను ఆయన విశ్వసించడం లేదు. కానీ, ఆయన మాట తప్పని కర్ణాటక రుజువు చేసింది. ఎన్నికలను, ఈవీఎంలను, మన ప్రజాస్వామ్య పక్రియను ప్రజలు నమ్ముతున్నారు. ఈ సర్వే కాంగ్రెస్‌కు చెంపపెట్టు. ప్రజాభిప్రాయం ఎలా ఉందో తెలిసినా.. సిద్ధరామయ్య ప్రభుత్వం మాత్రం స్థానిక ఎన్నికలను బ్యాలెట్ విధానంలో నిర్వహిస్తామని ప్రకటించడం హాస్యాస్పదం అన్నారు.

# శబరిమల బంగారం చోరీ వ్యవహారం

## దొరికింది తక్కువే అన్న అనుమానంలో సిట్

## మరింత లోతుగా దర్యాప్తునకు రంగం సిద్ధం



**తిరువనంతపురం,జనవరి2:** శబరిమల ఆలయ పునరుద్ధరణ పనుల్లో చోరీకి గురైన బంగారంలో ఇప్పటివరకు దొరికినదానికంటే ఇంకా ఎక్కువే పోయి ఉంటుందని ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ అనుమానిస్తోంది. ఇప్పటి వరకువె రికవరీ జరిగిన సొత్తు విలును అంచనా వేస్తున్నారు. ఇంకా ఎక్కడెక్కడ ఉందా అని ఆరా తీస్తున్నారు. ముగ్గురు నిందితుల్ని తమ కస్టడీకి అప్పగించాల్సిందిగా కోరుతూ కొల్లం విజిలెన్స్ కోర్టుకు సమర్పించిన దరఖాస్తులో సిట్ ఈ అనుమానం వ్యక్తం చేసింది. 2019లో బంగారం పూత పూసిన రాగి రేకులను ఎలక్ట్రో ప్లేటింగ్ కోసం స్మార్ట్ క్రియేషన్స్ సంస్థకు అప్పగించారని సిట్ తన పిటిషన్‌లో పేర్కొంది. ఆ ప్లేట్ల మొత్తం బరువు 42.100 కేజీలు కాగా ఎలక్ట్రోప్లేట్రింగ్ పక్రియ పూర్ఖైన తర్వాత మిగిలిన బంగారాన్ని నిందితులు మింగేశారని అభియోగం. ద్వారపాలక విగ్రహాల నుంచి, వాటికి సమీపంలోని రెండు స్తంభాల నుంచి బంగారం పూసిన రేకుల్ని తొలగించారని, గర్భగుడి ద్వారం నుంచి ఇలాంటి ఏడు రేకులు తొలగించి వాటికి బంగారు పూత తిరిగి పూశారని సిట్ కోర్టుకు తెలిపింది. గర్భగుడి నుంచి తొలగించిన ప్లేట్లలో రెండింటిపై విష్ణుమూర్తి దశావతారాలు చెక్కి ఉన్నాయని వివరించింది. ఎలక్ట్రోప్లేట్రింగ్ అనంతరం ఉన్నికృష్ణన్ పొట్టి తనకు 474.90 గ్రాముల బంగారం ఇచ్చాడని గోవర్ధన్ అనే మరో నిందితుడు తెలియజేసి ఆమేరకు సిట్‌కు బంగారం అప్పగించాడు. ద్వారపాలక విగ్రహాలపై ఉన్న బంగారు పూసిన రాగి ప్లేట్లపై వాస్తవానికి ఇంకా ఎక్కువ పరిమాణంలో బంగారం ఉందని సిట్ వెల్లడించింది. ఈ కేసులో బంగారాన్ని దొంగిలించిన వ్యక్తి, కొన్న వ్యక్తి కూడా కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీని ఎలా కలవగలిగారని ముఖ్యమంతి పినరయి విజయన్ ప్రశ్నించారు. ఈ కేసు దర్యాప్తు కేరళ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతోందని, కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నట్లు తన కార్యాలయ జోక్యమేమీ లేదని స్పష్టంచేశారు. సిట్ దర్యాప్తుపై ఇంతవరకు ఎలాంటి ఫిర్యాదులు లేవన్నారు.

# మెగా టోర్నీ నుంచి షహీన్ షా అఫ్రిది అవుట్

దాదాపు నెల రోజుల్లో ఫిబ్రవరి 7న 2026 టీ20 వరల్డ్ కప్ స్టార్ట్ అవుతుంది. అన్ని దేశాలు వెల్ బ్యాలెన్స్‌డ్ టీమ్‌ని బరిలో దించేందుకు అన్ని కాంబినేషన్స్ టెస్ట్ చేస్తున్నాయి. ఈ సమయంలో పాకిస్తాన్‌కి పెద్ద కష్టమే వచ్చి పడింది. ఫాస్ట్ బౌలర్ షహీన్ షా అఫ్రిది మోకాలికి మళ్లీ గాయమైంది. అతను 2026 %ు%20 ప్రపంచ కప్‌లో ఆడటం కష్టంగా మారింది. ఆస్ట్రేలియాలో జరుగుతున్న బిగ్ బాష్ లీగ్ నుంచి షహీన్ షా అఫ్రిది పాకిస్తాన్‌కి తిరిగి వచ్చేశాడు.బ్రిస్బేన్ హీట్ తరఫున ఆడుతున్న అఫ్రిదికి, డిసెంబర్ 27న అడిలైడ్ స్ట్రైకర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గాయం అయింది. ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు గాయపడ్డాడు. 25 ఏళ్ల షహీన్ మోకాలిలో మృదులాస్థి దెబ్బతిన్నట్లు బ్రిస్బేన్ హీట్ మేనేజ్‌మెంట్ తర్వాత కన్‌ఫర్మ్ చేసింది. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు , క్రికెట్ ఆస్ట్రేలియా, బ్రిస్బేన్ హీట్ మధ్య సంప్రదింపుల తర్వాత, ట్రీట్‌మెంట్, రీహ్యాబిలేషన్ కోసం షహీన్ పాకిస్తాన్‌కు తిరిగి రావాలని నిరయించారు. ఒక ప్రకటనలో, బ్రిస్బేన్ హీట్ మేనేజ్‌మెంట్, ఫ్యాన్స్ సపోర్ట్‌కి షహీన్ కృతజ్ఞతలు తెలిపాడు. అనుకోకుండా గాయపడ్డానని, రీహ్యాబిలేషన్ కోసం పాకిస్తాన్ క్రికెట్ బోర్డు తిరిగి పిలిచిందని తెలిపాడు. వీలైనంత త్వరగా తిరిగి గేమ్‌లోకి రావాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నాడు.షహీన్ మోకాలు సమస్యలను ఎదుర్కోవడం ఇదే మొదటిసారి కాదు. ఆస్ట్రేలియాలో ఇంగ్లాండ్‌తో జరిగిన 2022 %ు%20 ప్రపంచ కప్ ఫైనల్ సమయంలో కూడా ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు మోకాలికి గాయమైంది. ఆ గాయానికి సర్జరీ చేయాల్సి వచ్చింది. అతను కోలుకోవడానికి చాలా సమయం తీసుకున్నాడు. బౌలింగ్ స్పీడ్ కూడా తగ్గింది, పూర్తి ఫిట్‌నెస్‌ను తిరిగి పొందడానికి అతనికి చాలా సమయం పట్టింది. తన బెస్ట్ ఫామ్‌కు తిరిగి రావడానికి కష్టపడి పనిచేసిన షహీన్‌కు మళ్లీ ఎదురుదెబ్బ తగిలింది.షహీన్ లాహోర్‌లోని హై-పెరాఫ్మేన్స్ సెంటర్‌లో అస్సెస్‌మెంట్, రీహ్యాబిలేషన్‌లో ఉంటాడు. పాకిస్తాన్ ఫిబ్రవరి 7న తమ ప్రపంచ కప్ మొదటి మ్యాచ్ ఆడుతుంది. అంటే ఈ ఫాస్ట్ బౌలర్ కోలుకోవడానికి దాదాపు ఒక నెల సమయం ఉంది. వరల్డ్ కప్‌లో పాకిస్తాన్ గట్టి పోటీ ఇవ్వాలంటే షహీన్ కీలకం. పవర్ ప్లేలో కీలక వికెట్లు పడగొట్టగలడు, డెత్ ఓవర్స్‌లో రన్స్ కంట్రోల్ చేయగలడు. అయితే ఈ టోర్నమెంట్ ఆడుతాడా లేదా అనే దానిపై స్పష్టత లేదు.



# అర్జున్ అచ్చం తండ్రిలాగే చేస్తాడు



## యోగ్‌రాజ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు!

టీమిండియా లెజెండరీ బ్యాటర్ సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ గురించి భారత మాజీ క్రికెటర్, యువరాజ్ సింగ్ తండ్రి యోగ్‌రాజ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అర్జున్ టెండూల్కర్‌లో అదుతేమైన బ్యాటింగ్ నైపుణ్యం ఉందని, అతను బౌలింగ్‌పై కంటే బ్యాటింగ్‌పైనే ఎక్కువ దృష్టి పెట్టాలని యోగ్‌రాజ్ సూచించారు. అర్జున్ బ్యాటింగ్ శైలిని స్వయంగా సచిన్ టెండూల్కర్‌తో పోల్చడం ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన యోగ్‌రాజ్ సింగ్, అర్జున్ టెండూల్కర్ కేవలం బౌలర్ మాత్రమే కాదని, అతను ఒక క్వాలిటీ బ్యాటర్ అని కొనియాడారు. "అర్జున్ టెండూల్కర్ అచ్చం తన తండ్రి సచిన్ లాగే బ్యాటింగ్ చేస్తాడు. అతనిలో నాణ్యమైన బ్యాటింగ్ నైపుణ్యాలు ఉన్నాయి. ప్రజలు అతన్ని కేవలం బౌలర్‌గా చూడటం ఆశ్చర్యంగా ఉంది. నిజానికి అతను బ్యాటింగ్‌పై శ్రద్ధ పెడితే ప్రపంచ స్థాయి బ్యాటర్ అయ్యే అన్ని అర్హతలు ఉన్నాయి" అని యోగ్‌రాజ్ వ్యాఖ్యానించారు.అర్జున్ టెండూల్కర్ సామర్థ్యంపై తనకు పూర్తి నమ్మకం ఉందని యోగ్‌రాజ్ సింగ్ అన్నారు. "అర్జున్‌ను గనుక నా దగ్గరకు పంపిస్తే, కేవలం ఆరు నెలల్లోనే అతనిని ప్రపంచంలోని అత్యుత్తమ బ్యాటర్లలో ఒకరిగా తీర్చిదిద్దుతాను. అతని బ్యాటింగ్ పవర్ ఏంటో చాలా మందికి తెలియదు. అతను నాతో కేవలం 12 రోజులు ఉన్నప్పుడు నేను శిక్షణ ఇచ్చాను, ఆ తర్వాతే అతను రంజీ అరంగేట్రంలోనే సెంచరీ బాదాడు. ఆ సెంచరీ అతని బ్యాటింగ్ సత్తాకు నిదర్శనం" అని యోగ్‌రాజ్ గుర్తు చేశారు.అర్జున్ ప్రస్తుతం బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా గుర్తింపు పొందేందుకు ప్రయత్నిస్తున్నాడు. దీనిపై యోగ్‌రాజ్ అసహనం వ్యక్తం చేశారు. "అతను బౌలింగ్ చేస్తూ తన విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నాడు. సచిన్ మరియు యువరాజ్ కలిసి అర్జున్‌ను నా దగ్గరకు పంపినప్పుడు, నేను అతని బ్యాటింగ్ చూసి ఆశ్చర్యపోయాను. ఇంత మంచి బ్యాటర్‌ను ఎందుకు బౌలింగ్‌లో వాడుతున్నారు అనిపించింది. అతను బ్యాటింగ్ ఆల్‌రౌండర్‌గా మారితే టీమ్ ఇండియాకు కూడా పెద్ద ఆస్తి అవుతాడు" అని పేర్కొన్నారు. ప్రస్తుతం అర్జున్ టెండూల్కర్ దేశవాళీ క్రికెట్‌లో గోవా తరఫున ఆడుతూ నిలకడగా రాణించే ప్రయత్నం చేస్తున్నాడు. ఐపీఎల్ 2026 సీజన్ నాటికి తన బ్యాటింగ్ మెరుగుపరుచుకుని, తండ్రి వారసత్వాన్ని ఘనంగా చాటాలని అభిమానులు కోరుకుంటున్నారు. యోగ్‌రాజ్ సింగ్ వంటి కఠినమైన కోచ్ నుండి వచ్చిన ఈ ప్రశంసలు అర్జున్ ఆత్మవిశ్వాసాన్ని పెంచే అవకాశం ఉంది. క్రికెట్ గాడ్ కొడుకుగా ఒత్తిడిని ఎదుర్కొంటున్న అర్జున్, యోగ్‌రాజ్ సింగ్ చెప్పినట్లుగా బ్యాటింగ్‌లో రాణించి మరో 'టెండూల్కర్' శకాన్ని పునరావృతం చేస్తారో లేదో వేచి చూడాలి.

# 5 రికార్డులను తన పేరిట లిఖించుకోనున్న కోహ్లీ



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని కొత్త ఏడాది(2026) 5 రికార్డులు ఊరిస్తున్నాయి. అంతర్జాతీయ టీ20లతో పాటు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విరాట్.. కేవలం వన్డే ఫార్మాట్‌తో పాటు ఐపీఎల్ మాత్రమే ఆడుతున్న సంగతి తెలిసిందే. తనకు అచ్చొచ్చిన వన్డే ఫార్మాట్‌లో పాత కోహ్లీలా చెలరిగిన అతను.. సౌతాఫ్రికాపై రెండు శతకాలు, ఒక అజేయ హాఫ్ సెంచరీతో గతేడాదిని ఘనంగా ముగించాడు. అదే జోరును కొత్త ఏడాదిలోనూ కొనసాగిస్తే.. 5 రికార్డులను తన పేరిట లిఖించుకోనున్నాడు.ఈ ఏడాది మార్చి చివరి వారంలో ప్రారంభమయ్యే ఐపీఎల్ 2026 సీజన్‌లో విరాట్ కోహ్లీ 9 వేల పరుగుల మైలురాయి అందుకోనున్నాడు. ప్రస్తుతం అతను 259 ఇన్నింగ్స్‌ల్లో 8661 పరుగులతో ఉన్నాడు. మరో 339 పరుగులు చేస్తే ఈ రికార్డ్ కోహ్లీ వశం కానుంది. ఈ ఘనత సాధించిన తొలి బ్యాటర్‌గా కోహ్లీ చరిత్రకెక్కనున్నాడు. అంతేకాకుండా ఒక్క ఫ్రాంచైజీ తరఫునే ఈ ఫీట్ సాధించిన ఆటగాడిగా నిలవనున్నాడు. గత మూడు సీజన్లలో 600 ప్లస్ రన్స్ చేసిన కోహ్లీ.. ఈ రికార్డ్ నమోదు చేయడం పెద్ద కష్టమేం కాదు. కోహ్లీ తర్వాత రోహిత్ శర్మ 267 ఇన్నింగ్స్‌ల్లో 7046 పరుగులతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.ఐపీఎల్‌లో 300 సిక్సర్ల మార్కును చేరుకోవడానికి కోహ్లీ కేవలం 9 సిక్సర్ల దూరంలో ఉన్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో 9 సిక్సర్లు బాదితే.. కోహ్లీ పేరిట ఈ రికార్డ్ నమోదు కానుంది. ఐపీఎల్ చరిత్రలోనే ఈ ఘనత సాధించిన మూడో బ్యాటర్‌గా కోహ్లీ నిలవనున్నాడు. ఈ జాబితాలో క్రిస్ గేల్(357), రోహిత్ శర్మ(302) విరాట్ కోహ్లీ కంటే ముందున్నాడు.అంతర్జాతీయ వన్డేల్లో 15 వేల పరుగుల మైలురాయికి విరాట్ కోహ్లీ 443 పరుగుల దూరంలో ఉన్నాడు. ఇప్పటి వరకు కోహ్లీ 296 ఇన్నింగ్స్‌ల్లో 14557 పరుగులు చేశాడు. మరో 443 పరుగులు చేస్తే వన్డేల్లో అత్యంత వేగంగా 15 వేల పరుగుల మైలు రాయి అందుకున్న ఆటగాడిగా కోహ్లీ నిలుస్తాడు. ఓవరాల్‌గా రెండో ఆటగాడిగా చరిత్రకెక్కుతాడు. సచిన్ టెండూల్కర్ 452 ఇన్నింగ్స్‌ల్లో 18426 పరుగులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. శ్రీలంక దిగ్గజ క్రికెటర్ సంగక్కర రికార్డ్‌ను బద్దలు కొట్టేందుకు కోహ్లీ 42 పరుగుల దూరంలో నిలిచాడు. మరో 42 పరుగులు చేస్తే అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా కోహ్లీ నిలుస్తాడు. సంగక్కర మూడు ఫార్మాట్లలో కలిసి 28,016 పరుగులు చేయగా.. 623 ఇన్నింగ్స్‌ల్లో కోహ్లీ 27,975 రన్స్ చేశాడు. న్యూజిలాండ్‌తో జరిగే అప్‌కమింగ్ వన్డే సిరీస్‌లో ఈ రికార్డ్ బద్దలయ్యే అవకాశం ఉంది. అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన ఆటగాడిగా కూడా కోహ్లీ చరిత్రకెక్కనున్నాడు.అంతర్జాతీయ క్రికెట్‌లో 150 హాఫ్ సెంచరీలు నమోదు చేసిన బ్యాటర్‌గా కూడా కోహ్లీ రికార్డ్ అందుకోనున్నాడు. ప్రస్తుతం కోహ్లీ 145 అర్ధ శతకాలతో ఉన్నాడు. మరో 5 హాఫ్ సెంచరీలు బాదితే ఈ ఘనత సాధించిన రెండో ప్లేయర్‌గా నిలవనున్నాడు. ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్ 164 అగ్రస్థానంలో ఉన్నాడు. సెంచరీలను కలిపి లెక్కిస్తే కోహ్లీ 229 సార్లు 50ం రన్స్ చేయగా.. సచిన్ టెండూల్కర్ 264 సార్లు 50 ప్లస్ రన్స్ సాధించాడు.



# దూకుడును పక్కనబెట్టి అసలు సిసలు టెస్ట్ క్రికెట్ ఆడాలి

## ఆస్ట్రేలియా బ్యాటర్లకు రాబిన్ ఊతప్ప కీలక సలహా

ఇంగ్లండ్‌తో యాషెస్ సిరీస్‌లో భాగంగా ఆఖరి టెస్ట్‌కు ముందు ఆస్ట్రేలియా బ్యాటర్లకు టీమిండియా మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప కీలక సలహా ఇచ్చాడు. దూకుడును పక్కనబెట్టి అసలు సిసలు టెస్ట్ క్రికెట్ ఆడాలని సూచించాడు. భారత టెస్ట్ స్పెషలిస్ట్ బ్యాటర్లు అయిన చతేశ్వర్ పుజారా, అజింక్యా రహానేలా బ్యాటింగ్‌ను అనుకరించాలని సలహా ఇచ్చాడు. ఈ ఐదు టెస్ట్‌ల యాషెస్ సిరీస్‌ను ఆస్ట్రేలియా ఇప్పటికే 3-1తో కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. మెల్‌బోర్న్ వేదికగా జరిగిన నాలుగో టెస్ట్‌లో ఆసీస్ గెలిచే మ్యాచ్‌లో ఓటమిపాలైంది. బౌలింగ్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌పై దూకుడుగా ఆడబోయి రెండు ఇన్నింగ్స్‌ల్లో 152, 132 పరుగులకు ఆలౌటై మూల్యం చెల్లించుకుంది. ఈ సిరీస్‌లో చివరి మ్యాచ్ సిడ్నీ వేదికగా జనవరి 4 నుంచి ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన ఊతప్ప.. అజింక్యా రహానే, పుజారాలా ఓపికగా.. జిడ్డుగా బ్యాటింగ్ చేయాలని సూచించాడు. ఆస్ట్రేలియా గడ్డపై 2018-19, 2020-21 బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలను భారత్ గెలవడంలో ఈ ఇద్దరే కీలక పాత్ర పోషించారని గుర్తు చేశాడు.'ఇది ఒక ద్వంద స్థితి. మెల్‌బోర్న్ పిచ్ ఆడటానికి అసాధ్యమైన వికెట్ కాదు. గతంలో కూడా ఇక్కడ ఫాస్ట్ బౌలర్లకు సహకరించే పిచ్‌లను తయారు చేశారు. ప్రస్తుతం క్రికెట్ ఆడుతున్న విధానం వల్లే ఇలా జరుగుతుందని నేను భావిస్తున్నా. ఈ పిచ్‌లు క్రీడా సూర్తికి విరుద్ధంగా ఉన్నాయని నాకు అనిపిస్తుంది. కానీ మీ దగ్గర సరైన టెక్నిక్, సరైన ఆలోచనా విధనం, పోరాడే పట్టుదల ఉంటే.. ఈ తరహా వికెట్లపై కూడా రాణించగలరు. అయితే ఈ వికెట్‌పై భారీ స్కోర్లు చేయలేరు. 300 ప్లస్ పరుగులు రాబట్టడం అసాధ్యం. కానీ ఈ పిచ్‌పై 250 పరుగులు చేయవచ్చు. అలా జరగాలంటే కాస్త ఓపికగా ఆడాలి. క్రీజులో ఎక్కువసేపు నిలబడాలి. పుజారా, అంజింక్యా రహానే ఆడినట్లుగా జిడ్డుగా బ్యాటింగ్ చేయాలి. అప్పుడు కచ్చితంగా పరుగులు చేయగలరు. ప్రస్తుతం మనం టెస్ట్ క్రికెట్ ఆడుతున్న తీరు పూర్తిగా మారిపోయింది కాబట్టి సందేహంతోనే ఈ విషయాలను చెబుతున్నా. యాషెస్ సిరీస్‌లో టెస్ట్ మ్యాచ్‌లు రెండు రోజుల్లోనే ముగిసిపోవడం నాకు నచ్చడం లేదు. వినోదం కోసం టెస్ట్ క్రికెట్‌ను నాశనం చేస్తున్నామా అనే బాధ కలుగుతోంది. మెల్‌బోర్న్ టెస్ట్‌లో జో రూట్ కూడా తడబడ్డాడు. రెండో ఇన్నింగ్స్‌లో దూకుడుగా ఆడాలా లేక తన సహజ శైలిలో ఆడాలా అనే క్లారిటీ అతనికి లేదు. అది చాలా దురదృష్టకరం. వారి పరిస్థితిని చూస్తుంటే నాకు బాధగా ఉంది.'అని బజ్‌బాల్ శైలిని రాబిన్ ఊతప్ప తప్పుబట్టాడు.

# కొత్త జెర్సీలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ స్వాగ్

ముంబై ఇండియన్స్ అంటేనే ఒక బ్రాండ్. ఐపీఎల్‌లో ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ఈ జట్టు, ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో కూడా అదే దూకుడును ప్రదర్శిస్తోంది. వచ్చే వారం (జనవరి 9) నుంచి ప్రారంభం కానున్న డబ్ల్యూపీఎల్ 2026 కోసం ముంబై ఇండియన్స్ తమ సరికొత్త జెర్సీని విడుదల చేసింది. ఈసారి జెర్సీలో ముంబై నగర వేగాన్ని, సముద్రపు అలల శక్తిని ప్రతిబింబించేలా ప్రత్యేక డిజైన్‌ను రూపొందించారు. హర్మన్‌ప్రీత్ కౌర్ సేన ఈ కొత్త డ్రెస్‌లో మైదానంలోకి అడుగుపెట్టేందుకు ఉవ్విళ్లూరుతోంది. ముంబై ఇండియన్స్ తాజాగా విడుదల చేసిన జెర్సీలో ఐకానిక్ బ్లూ అండ్ గోల్డ్ రంగులతో పాటు కోరల్ రంగును కూడా జోడించారు. ఈ డిజైన్‌కు వికెట్ పల్స్ అని పేరు పెట్టారు. ముంబై లోకల్ ట్రైన్ల వేగం, అరేబియా సముద్రపు అలల కదలికల నుంచి ఈ డిజైన్‌ను రూపొందించినట్లు జట్టు యాజమాన్యం తెలిపింది. ఈ జెర్సీ కేవలం ఒక యూనిఫామ్ మాత్రమే కాదని, ముంబై ప్రజల సంకల్పానికి, ముంబై ఇండియన్స్ పోరాట పటిమకు ప్రతీక అని వారు పేర్కొన్నారు. ఈ సీజన్ కోసం జరిగిన మెగా వేలంలో ముంబై ఇండియన్స్ తమ కోర్ టీమ్‌ను నిలబెట్టుకుంది. జట్టులో అత్యంత ఖరీదైన క్రీడాకారిణిగా ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ నాట్ సీవర్-బ్రంట్ (రూ.3.50 కోట్లు) నిలవగా, న్యూజిలాండ్ స్టార్ అమేలియా కెర్ (రూ.3 కోట్లు) రెండో స్థానంలో ఉంది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌ను రూ.2.50 కోట్లకు రిటైన్ చేసుకున్నారు. వీరితో పాటు సౌతాఫ్రికా స్పీడ్ గన్ షబ్నిమ్ ఇస్మాయిల్, సైకా ఇషాక్ వంటి కీలక ఆటగాళ్లతో ముంబై టీమ్ చాలా బలంగా కనిపిస్తోంది. డబ్ల్యూపీఎల్ చరిత్రలో ముంబై ఇండియన్స్ అత్యంత విజయవంతమైన జట్టు. 2023లో జరిగిన మొదటి ఎడిషన్‌లోనే ఛాంపియన్‌గా నిలిచిన ముంబై, గత ఏడాది (2025) జరిగిన మూడో ఎడిషన్‌లో కూడా ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించి రెండోసారి టైటిల్‌ను గెలుచుకుంది. ఇప్పటివరకు జరిగిన మూడు సీజన్లలో రెండుసార్లు కప్పు కొట్టిన ఏకైక జట్టు ముంబై మాత్రమే. ఇప్పుడు 2026 సీజన్‌లో కూడా టైటిల్ గెలిచి హ్యాట్రిక్ సాధించాలని టీమ్ ప్లాన్ చేస్తోంది. డబ్ల్యూపీఎల్ నాలుగో సీజన్ జనవరి 9న నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో ప్రారంభమవుతుంది. తొలి మ్యాచ్‌లోనే డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడనుంది. ఈ టోర్నమెంట్ మొత్తం రెండు వేదికల్లో (నవీ ముంబై, వడోదర) జరగనుంది. ఫిబ్రవరి 5న వడోదర వేదికగా గ్రాండ్ ఫినాలే నిర్వహించనున్నారు. హర్మన్‌ప్రీత్ నాయకత్వంలోని ఈ జట్టు తన హోమ్ గ్రౌండ్‌లో సిరీస్‌ను ఘనంగా ప్రారంభించాలని భావిస్తోంది.




## టైగర్ ష్రాఫ్‌తో జతకట్టనున్న కృతిశెట్టి



అందాల తార కృతి శెట్టి.. బాలీవుడ్‌లోకి అడుగుపెట్టనుందా? అంటే అవుననే అంటున్నాయి సినీ వర్గాలు. హిందీ యాక్షన్ హీరో టైగర్ ష్రాఫ్‌తో దర్శకుడు మిలాప్ జవేరి ఓ చిత్రం కోసం చేతులు కలిపినట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా ఇందులో కథానాయికగా కృతి శెట్టిని ఎంపిక చేసిందట చిత్రబృందం. 'ప్రముఖ నిర్మాణ సంస్థ టీ-సిరీస్ దీన్ని భారీ బ్డడెట్‌తో రూపొందించాలని నిర్ణయించుకుంది. జనవరిలో ముంబయిలో చిత్రీకరణ ప్రారంభం కానున్న ఈ సినిమాలో టైగర్ సరసన నటించడానికి కృతి ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. ఇదే ఆమెకు తొలి హిందీ చిత్రం కావడం విశేషం. యాక్షన్ థ్రిల్లర్‌గా తీర్చిదిద్దుతున్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ద్వితీయార్ధంలో విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. త్వరలో దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలున్నాయ'ని కృతి సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆమె నటించిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ', 'వా వాతియార్' విడుదలకు సిద్ధంగా ఉన్నాయి.






## మనశంకరవరప్రసాద్ ట్రైలర్ 4న విడుదల

మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'మన శంకరవరప్రసాద్ గారు' ట్రైలర్ అప్‌డేట్ వచ్చేసింది. ఈ సినిమా ట్రైలర్‌ను జనవరి 4న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. సంక్రాంతికి వస్తున్నాం వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మెగాస్టార్ చిరంజీవి, నయనతార ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. విక్టరీ వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇప్పటికే సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

## సంయుక్త మీనన్ ..ది బ్లాక్ గోల్డ్

ది బ్లాక్ గోల్డ్' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించనుంది సంయుక్తా మేనన్. ఇది ఆమె చేస్తున్న తొలి నాయికా ప్రాధాన్య చిత్రం. యోగేశ్ కేఎంసీ తెరకెక్కిస్తున్నారు. రాజేశ్ దండా నిర్మిస్తున్నారు. మురళీ శర్మ, రావు రమేశ్, నాజర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా ఈ వేసవిలో తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ విషయాన్ని కొత్త ఏడాది సందర్భంగా గురువారం ప్రకటించారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. 'ఊహించని మలుపులతో సాగే సరికొత్త కథతో.. అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలతో ఈ సినిమా అందర్నీ అలరించేలా ఉండనుంది. సంయుక్త దీంట్లో శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే 75శాతం చిత్రీకరణ పూర్తయింది. మరో 15రోజుల చిత్రీకరణెళి మిగిలి ఉంది. నిర్మాణానంతర పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం' అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి సంగీతం: సామ్ సీఎస్, ఛాయాగ్రహణం: ఎ వసంత్.






## ప్యారడైజ్ నుంచి జడల్ జమానా లుక్ విడుదల

'దసరా' విజయం తర్వాత కథానాయకుడు నాని.. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కలయికలో రూపొందుతున్న బహుభాషా చిత్రం 'ది ప్యారడైజ్'. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. మోహన్‌బాబు ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా నుంచి కొత్త ఏడాది సందర్భంగా ఓ కొత్త లుక్‌ను విడుదల చేశారు. 'జడల్ జమానా' అంటూ వచ్చిన ఆ ప్రచార చిత్రంలో నాని యాక్షన్ లుక్‌లో ఆకట్టుకునేలా కనిపించారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ సినిమా మార్చి 26న థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.

## శంబాల దూకుడు తగ్గలేదు..!



ఆది సాయి కుమార్ హీరోగా యుగంధర్ ముని డైరెక్షన్ లో తెరకెక్కిన సినిమా శంబాల. ఈ సినిమాపై మొదటి నుంచి ఆడియన్స్ లో ఇంట్రెస్ట్ ఏర్పడింది. సినిమా టీజర్, ట్రైలర్ ఇంప్రెస్ చేయడంతో పాటు డిసెంబర్ 25 క్రిస్మస్ కి రిలీజైన ఈ సినిమా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ తెచ్చుకుంది. కొన్నాళ్లుగా ఆది సాయి కుమార్ సినిమాలు ఆడియన్స్ ని అలరించలేకపోతున్నాయి. ఈ క్రమంలో శంబాల సినిమా ఆడియన్స్ ని ఎంగేజ్ చేయడమే కాదు మంచి కలెక్షన్స్ తో దూసుకెళ్తుంది. బుక్ మై షోలో శంబాల సినిమాకు.. ఐతే శంబాల సినిమా రిలీజై వారం అవుతుంది. కొత్తగా న్యూ ఇయర్ కి కొత్త సినిమాలు రిలీజ్ అయ్యాయి. అందులో సైక్ సిద్ధార్థ్, వనవీర ఉన్నాయి. ఐతే ఈ రెండు సినిమాలకు అంత గొప్ప టాక్ రాలేదు. అంతేకాదు వారం ముందు రిలీజైన శంబాలకి న్యూ ఇయర్ రోజు మంచి ఫుట్ ఫాల్స్ పడ్డాయి. బుక్ మై షోలో శంబాల సినిమాకు న్యూ ఇయర్ రోజు 45 వేల టికెట్స్ బుకింగ్ అయ్యాయి. ఆ తర్వాత రోషన్ మేక ఛాంపియన్ సినిమా 18 వేల టికెట్స్ బుకింగ్ తో సెకండ్ ప్లేస్ లో ఉంది. ఐతే ఎప్పుడో డిసెంబర్ రెండో వారం రిలీజైన అఖండ 2 సినిమాకు ఇంకా బుక్ మైక్ షో బుకింగ్స్ బాగున్నాయి. అఖండ 2 సినిమాకు న్యూ ఇయర్ రోజు 16 వేల దాకా టికెట్స్ బుక్ అయ్యాయి. అఖండ 2 సినిమా డిసెంబర్ 12న రిలీజైంది. సినిమా రిలీజై 18 రోజులు అవుతున్నా 3 వారాల తర్వాత కూడా సినిమాకు మంచి బుకింగ్స్ జరుగుతున్నాయి. కంటెంట్ ఉన్న సినిమాలకు ఆడియన్స్.. న్యూ ఇయర్ బాక్సాఫీస్ రేసులో వారం ముందు రిలీజైన శంబాల దూకుడు చూపిస్తుంది. ఈ సినిమా సక్సెస్ తో ఆది సాయి కుమార్ సూపర్ హ్యాపీగా ఉన్నాడు. శంబాల సినిమా విషయంలో ఆది మొదటి నుంచి చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాడు. ఆ నమ్మకమే నిజం చేస్తూ ప్రేక్షకుల నుంచి ఈ సినిమా మంచి టాక్ తెచ్చుకుంది. ఆది హిట్ తో సాయి కుమార్ కూడా మంచి జోష్ లో ఉన్నారు. కంటెంట్ ఉన్న సినిమాలకు ఆడియన్స్ ఎప్పుడు తమ ఆమోదాన్ని తెలుపుతారు.



## మనం చీరలు కడతాం...

### లండన్‌లో షార్ట్స్ వేస్తారు: దుస్తులపై నటి రోహిణి

'మన దేశంలో చీరలు కట్టుకోవడం, లండన్‌లో షార్ట్స్, స్కర్ట్స్ వేసుకోవడం ఆయా ప్రాంతాల అలవాట్లని ప్రముఖ సినీ నటి రోహిణి అన్నారు. ఓ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, పిల్లలు తప్పుదారి పట్టకుండా మంచి మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులపై ఉందని చెప్పారు. పిల్లలు డ్రగ్స్, ఇతర చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చూసుకోవాలని హితవు పలికారు.ప్రస్తుతం సమాజంలో యువత డ్రగ్స్ బారిన పడుతున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. వాటి నియంత్రణకు పోలీసులు, అధికారులు కృషి చేస్తున్నప్పటికీ, ప్రజలు కూడా తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని అన్నారు. పిల్లలను మంచి దారిలో నడిపించాలని సూచించారు. స్నేహితుల కోసం లేదా ఇతర కారణాల వల్ల చెడు అలవాట్లు చేసుకోవద్దని తల్లిదండ్రులు పిల్లలకు చెప్పాలన్నారు. పిల్లల్లో మార్పులు కనిపిస్తే, వారితో మాట్లాడి అన్ని విషయాలు వివరించాలని సూచించారు.ఇక్కడ చీరలు కట్టుకోవడం మన అలవాటు అని, విదేశాల్లో స్కర్ట్స్ వేసుకుంటారని, ఎవరి అలవాట్లు వారికి ఉంటాయని రోహిణి తెలిపారు. మన అలవాట్లను మనం పిల్లలకు నేర్పించాలని, ఇదే విషయాన్ని తన కుమారుడికి చెబుతుంటానని ఆమె వెల్లడించారు. చెడు అలవాట్ల వల్ల కలిగే నష్టాలను పిల్లలకు తెలియజేయాలని సూచించారు. క్లిష్ట సమయంలో మనం ఇచ్చే సలహాలు వారికి ఉపయోగపడతాయని అన్నారు.పిల్లలు విన్నా వినకపోయినా, మనం చెప్పాల్సింది చెప్పాలని సూచించారు. రాబోయే తరాలు బాగుంటేనే భవిష్యత్తు బాగుంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రులు కూతుళ్లకు, కుమారులకు ఏం చేయాలో, ఏం చేయకూడదో చెప్పాలన్నారు.

## విశ్వక్ సేన్ కొత్త మూవీ లెగసీ




టాలీవుడ్ యంగ్ అండ్ డైనమిక్ హీరో, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మరో విలక్షణమైన కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'లెగసీ'. ప్యూర్ పొలిటికల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. పాలిటిక్స్ ఈజ్ పర్సనల్ అనే పవర్‌ఫుల్ ట్యాగ్‌లైన్‌తో వచ్చిన ఈ టీజర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. టీజర్ ప్రారంభం నుండి ముగింపు వరకు చాలా ఇంటెన్స్‌గా సాగింది. ముఖ్యంగా విశ్వక్ సేన్ చెప్పిన డైలాగులు పొలిటికల్ హీట్‌ను పెంచుతున్నాయి: రాజకీయమంటే పులిమీద సవారీ లాంటిదంటారు.. ఆ పులి మీద నాయకుడు ఒక్కడే కూర్చోవాలా? ఆ కుటుంబం మొత్తం కూర్చోవాలా?దిస్ ఈజ్ యాన్ ఇంటర్నల్ వార్ ఫర్ రియల్ లెగసీ ఈ డైలాగ్స్ చూస్తుంటే, అధికారం కోసం ఒకే కుటుంబంలో జరిగే అంతర్గత పోరు, వారసత్వ రాజకీయాల చుట్టూ ఈ కథ తిరుగుతుందని స్పష్టమవుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా విశ్వక్ సేన్ ఈ సినిమాలో ఒక సీరియస్ పొలిటీషియన్ పాత్రలో కనిపిస్తుండటం విశేషం.